RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 223, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 21 - నవంబర్ - 2025 , వెల రూ.5/-

## ఐ-బొమ్మ రవిని కస్టడీకి తీసుకున్న పోలీసులు.. బషీర్‌బాగ్ సైబర్ క్రైమ్ పీఎస్‌లో విచారణ



రవి నుంచి మరిన్ని ఆధారాలు రాబట్టేందుకు కస్టడీ కోరిన పోలీసులు

ఇమంది రవిని ఐదు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించిన కోర్టు

## మావోయిస్టు అగ్రనేతలపై హైకోర్టులో పిటిషన్.. పోలీసుల అదుపులో ఉన్నారా?



మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిపై హైకోర్టులో పిటిషన్

నవంబర్ 18నే వారిని పోలీసులు నిర్బంధించారని ఆరోపణ

ఏవోబీలో ఇద్దరు నేతల కోసం కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్



## మరో బాంబ్ పేల్చిన అమరావతి వాతావరణ కేంద్రం.. రాష్ట్రానికి తుఫాన్ ముప్పు..!

అమరావతి : 22 నవంబర్ 2025న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి నవంబర్ 24 నాటికి దక్షిణ బంగాళాఖాతం మధ్య భాగాలలో వాయుగుండంగా బలపడనుంది. ఆపై పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ, తదుపరి 48 గంటల్లో నైరుతి బంగాళా ఖాతంలో తుఫానుగా మారి.. ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే మిగతా.. 2లో

## కర్ణాటకలో సీఎం మార్పు లేనట్లేనా.. హింట్ ఇచ్చిన సిద్ధరామయ్య



- ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఇప్పటికే పలుమార్లు వెల్లడి
- ఇటీవల సీఎం మార్పుపై ఊహాగానాలు
- 17వ బడ్జెట్ ప్రవేశపెడతానంటూ సిద్ధరామయ్య వ్యాఖ్య

## భారత వాయుసేన స్వరూపాన్నే మార్చే ప్రతిపాదన.. పుతిన్ పర్యటనకు ముందు రష్యా కీలక అడుగు



భారత్‌కు రష్యా నుంచి కీలక సైనిక ఆఫర్

సుఖోయ్-57 స్టెల్త్ ఫైటర్ జెట్ టెక్నాలజీ బదిలీకి సంసిద్ధత

పుతిన్ భారత పర్యటనకు ముందే కీలక పరిణామం

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వచ్చే నెల భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో, భారత వాయుసేన భవిష్యత్తును మార్చేసే ఒక కీలక సైనిక ప్రతిపాదనను మాస్కో తెరపైకి తెచ్చింది. ఐదో తరం సుఖోయ్-57 స్టెల్త్ ఫైటర్ జెట్‌కు సంబంధించిన పూర్తి టెక్నాలజీని బదిలీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. మిగతా.. 2లో

# ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్...

## హాజరైన మోదీ, చంద్రబాబు

పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం

నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం

సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు



జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మిగతా.. 2లో



## మల్లన్న భక్తులకు బంపర్ ఆఫర్ ప్రకటించిన పాలకమండలి.. ఇకపై ఉచితంగా..!

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసు కున్నారు. ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు అధ్యక్షతన జరిగిన పాలక మండలి రెండో సమావేశంలో మొత్తం 14 అంశా లపై సుదీర్ఘ చర్చ జరపగా 11 అంశా లకు ఆమోదం తెలిపారు. ఆలయ ధర్మకర్తల మండలి సమావేశం రెండు అంశాలు వాయిదా వేయగా, మిగతా.. 2లో

## తెలుగులో మాట్లాడండి: కలెక్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన



- త్వరలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం
- కలెక్టర్లు, మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్
- ఇంగ్లీషులో మాట్లాడే ప్రయత్నం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్
- స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నందున తెలుగులో మాట్లాడాలని సూచన

# హైదరాబాద్‌లో ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్ట్.. సీఎం రేవంత్ రెడ్డితో అనలాగ్ ఏఐ సీఈవో భేటీ

## తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను ముఖ్యమంత్రి వివరించారు

- గురువారం సీఎం రేవంత్ రెడ్డిని అనలాగ్ ఏఐ సీఈఓ అలెక్స్ కిప్‌మన్ భేటీ
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కార మార్గాలపై సమావేశంలో చర్చ
- ట్రాఫిక్, ప్రజా భద్రత, అత్యవసర సేవలను ఏఐ ఆధారిత అంచనాలతో ఒకేచోట సమన్వయం చేస్తారు
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ముఖ్యమంత్రి అలెక్స్ కిప్‌మన్‌ని ఆహ్వానించారు.



: హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత నివాసయోగ్య నగరంగా తీర్చిదిద్దడానికి తెలంగాణ ప్రభుత్వం వీలైనంత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డిని అనలాగ్ ఏఐ సీఈఓ అలెక్స్ కిప్‌మన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మిగతా.. 2లో

## ఒకేసారి 130 మందికి ప్రమోషన్లు.. రేవంత్ సర్కార్ కీలక ఉత్తర్వులు



పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగులకు పదోన్నతులు

ఏడేళ్ల తర్వాత కార్యదర్శులకు సూపరింటెండెంట్లుగా ప్రమోషన్

ఒకేసారి 130 మంది సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి

ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల హర్షం

ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని వినతి

తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ఫైల్‌కు మోక్షం కల్పిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో సుమారు 140 మందికి పైగా ఉద్యోగులకు ప్రయోజనం చేకూరింది. వివరాల్లోకి వెళితే.. రాష్ట్రంలోని గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు సూపరిం టెండెంట్లుగా పదోన్నతి కల్పించారు.

## రేవంత్ రెడ్డి ఇప్పుడేం చేస్తారో చూడాలి



: ప్రాసిక్యూషన్‌కు కేటీఆర్‌ను అనుమతించడంపై బండి సంజయ్

బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారన్న బండి సంజయ్

గవర్నర్ ప్రాసిక్యూషన్‌ను అనుమతి ఇవ్వవద్దనే సీఎం కోరుకున్నారని వ్యాఖ్య

అవినీతిపరుల ఆస్తులను జప్తు చేస్తానని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని వెల్లడి

ఫార్ములా ఈ-కారు రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ అనుమతిచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ మిగతా.. 2లో

## విద్యార్థుల చేతిలోనే భవిష్యత్తు, కష్టపడితేనే విజయం మీ సొంతం: నారా భువనేశ్వరి




విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్న నారా భువనేశ్వరి

2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి

కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన భువనేశ్వరి

విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణం

క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. 2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు.

# ఏపీకి మరో తుపాను ముప్పు ?

## ధాన్యం కొనుగోళ్లపై కీలక ఆదేశాలు..! వాట్సాప్ లో..!

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేస్తోంది.

ధాన్యం అమ్మిన 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు వెల్లడి

51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లను లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడి

మెసేజ్ లో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారన్నది నమోదు చేయాల్సి ఉంటుంది





అయితే ఈ ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా ప్రభుత్వం ఇవాళ ఆదేశాలు ఇచ్చింది. ఓవైపు రైతులకు ధాన్యం కొనుగోళ్ల డబ్బులు జమ చేస్తూనే, మరోవైపు వేగంగా ఈ కొనుగోళ్లు పూర్తి చేసేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

ఏపీలో ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లను తాజాగా ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేస్తోంది. అయితే ఈ ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా ప్రభుత్వం ఇవాళ ఆదేశాలు ఇచ్చింది. ఓవైపు రైతులకు ధాన్యం కొనుగోళ్ల మిగతా.. 2లో

## ఆరేళ్ల తర్వాత కోర్టు మెట్లెక్కిన జగన్.. విచారణకు వ్యక్తిగతంగా హాజరు



- అక్రమాస్తుల కేసులో నాంపల్లి సీబీఐ కోర్టుకు వచ్చిన జగన్
- వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న జగన్ వినతిని తిరస్కరించిన కోర్టు
- సాధారణ ఎమ్మెల్యేగా కోర్టుకు హాజరైన మాజీ సీఎం

వైసీపీ అధినేత జగన్ సుమారు ఆరేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సీబీఐ కోర్టు మెట్లెక్కారు. అక్రమాస్తుల కేసుకు సంబంధించి హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ ప్రత్యేక కోర్టు ఎదుట మిగతా.. 2లో

## ఐ-బొమ్మ రవిని కస్టడీకి తీసుకున్న పోలీసులు..

# బషీర్‌బాగ్ సైబర్ క్రైమ్ పీఎస్‌లో విచారణ

ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవిని పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. అతడిని బషీర్‌బాగ్‌లోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పైరసీ కేసుకు సంబంధించి వివిధ కోణాల్లో అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఇమంది రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఈ కేసులో అతని నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సైబర్ క్రైమ్ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఇరువైపుల వాదనలు విన్న న్యాయమూర్తి ఐదు రోజుల కస్టడీకి అనుమతి ఇచ్చారు. భారతీయ భాషల్లోని 21 వేల సినిమాలను పైరసీ చేసిన రవిని నగర సైబర్ క్రైమ్ పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. కరేబియన్ దీవులు కేంద్రంగా చేసుకుని ఆరేళ్లుగా 66 మిర్రర్ వెబ్‌సైట్‌లలో పైరసీ సినిమాలు అప్‌లోడ్ చేసినట్లు గుర్తించారు. అంతేకాకుండా, 50 లక్షల మంది డేటా సేకరించి సైబర్ నేరస్థులు, గేమింగ్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులకు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## మావోయిస్టు అగ్రనేతలపై హైకోర్టులో పిటిషన్..

# పోలీసుల అదుపులో ఉన్నారా?

మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు అగ్రనేతలు దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడం కలకలం రేపుతోంది. తెలంగాణకు చెందిన గంగాధర్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు. నవంబర్ 18నే భద్రతా బలగాలు వారిని నిర్బంధంలోకి తీసుకున్నాయని, వారిని కోర్టులో ప్రవేశపెట్టేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై రేపు హైకోర్టు ధర్మాసనం విచారణ జరపనుంది.ప్రస్తుతం ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ) ప్రాంతంలో వీరిద్దరి కోసమే భద్రతా బలగాలు ముమ్మరంగా కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న తరుణంలో ఈ పిటిషన్ దాఖలు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా, ఆయన భార్య, అంగరక్షకులను భద్రతా బలగాలు మట్టుబెట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్రం 'ఆపరేషన్ కగార్'ను వేగవంతం చేసింది.ఈ నెల 28 నుంచి 30 వరకు జరగనున్న అఖిల భారత డీజీపీల సమావేశం నాటికి మావోయిస్టుల ప్రాబల్యాన్ని పూర్తిగా తగ్గించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, మావోయిస్టు అగ్రనేతలను లొంగిపోయేలా చేసేందుకు తెలంగాణ ఎస్ఐబీ ప్రత్యేక వ్యూహాలతో ముందుకెళ్తోంది. కాగా, హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై రేపటి విచారణ తర్వాత ఈ వ్యవహారంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## భారత వాయుసేన స్వరూపాన్నే మార్చే ప్రతిపాదన..

# పుతిన్ పర్యటనకు ముందు రష్యా కీలక అడుగు

మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు ఏ దేశం కూడా ఇంతటి ఉన్నత స్థాయి రక్షణ సాంకేతికతను భారత్‌కు అందించడానికి ముందుకు రాలేదు. రష్యా ప్రభుత్వ రంగ రక్షణ సంస్థ రోస్‌టెక్ సీఈఓ సెర్గీ చెమెజోవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. దుబాయ్ ఎయిర్ షో 2025 సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలుత రష్యాలో తయారైన సుఖోయ్-57 ఫైటర్లను భారత్‌కు సరఫరా చేసి, ఆ తర్వాత దశలవారీగా వాటి ఉత్పత్తిని పూర్తిగా భారత్‌కు తరలిస్తామని తెలిపారు. అంతేకాకుండా, సింగిల్ ఇంజిన్ స్టెల్త్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ అయిన సుఖోయ్-75 చెక్‌మేట్‌ను కూడా భారత్‌కు ఆఫర్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇంజిన్లు, సెన్సార్లు, ఏఈఎస్ఏ రాడార్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ, స్టెల్త్ మెటీరియల్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేస్తామని రష్యా స్పష్టం చేసింది. భారత్‌పై ఆంక్షలు ఉన్నప్పుడు కూడా ఆయుధాలు సరఫరా చేసి అండగా నిలిచామని, ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా బలమైన భాగస్వామ్యం ఉందని చెమెజోవ్ గుర్తుచేశారు. పాశ్చాత్య దేశాలు నిరాకరిస్తున్న కీలక టెక్నాలజీని రష్యా ఆఫర్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. డిసెంబర్‌లో జరగనున్న 23వ భారత్-రష్యా వార్షిక సదస్సు కోసం పుతిన్ భారత్‌కు రానున్నారు. ఈ పర్యటనలో రక్షణ రంగానికి సంబంధించి కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించిన సన్నాహక చర్చలు ప్రారంభమయ్యాయి.

## కర్ణాటకలో సీఎం మార్పు లేనట్టేనా.. హింట్ ఇచ్చిన సిద్ధరామయ్య

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో సీఎం మార్పు జరగనుందని ఇటీవల ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన తర్వాత సీఎం సీటుపై పీటముడి నెలకొన్న విషయం తెలిసిందే. సీనియర్ నేతగా సీఎం కుర్చీలో తానే కూర్చుంటానని సిద్ధరామయ్య.. పార్టీని విజయతీరాలకు చేర్చిన నేతగా సీఎం పదవి తనకే కట్టబెట్టాలని డీకే శివకుమార్ పట్టుబట్టారు. ఈ పంచాయతీ కాంగ్రెస్ అధిష్ఠానం వద్దకు చేరడంతో మధ్యేమార్గంగా చెరో రెండున్నర సంవత్సరాలు సీఎం పదవిని పంచుకోవాలంటూ ఇరువురు నేతల మధ్య రాజీ కుదిర్చినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం.. రెండున్నర సంవత్సరాలు పూర్తవడంతో సీఎం సీటులో నుంచి సిద్ధరామయ్య దిగిపోతారని, డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, ఈ ప్రచారాన్ని సిద్ధరామయ్య ఖండించారు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన పదేపదే చెబుతూ వచ్చారు. తాజాగా రాష్ట్ర బడ్జెట్ కు సంబంధించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన ప్రకటనతో ఇప్పట్లో సీఎం మార్పు ఉండదని స్పష్టమవుతోంది. అసెంబ్లీలో 16వ బడ్జెట్ ప్రవేశపెట్టానని, త్వరలో 17వ బడ్జెట్ ను కూడా తానే ప్రవేశపెడతానని సీఎం సిద్ధరామయ్య తాజాగా ప్రకటించారు. ఈ ప్రకటనతో సీఎం పదవి నుంచి దిగిపోయే ప్రసక్తేలేదని సిద్ధరామయ్య పరోక్షంగా వెల్లడించారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కనీసం వచ్చే ఏడాది మార్చి వరకైనా సీఎం పదవిలో తానే కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టం చేశారని చెబుతున్నారు.

## మరో బాంబ్ పేల్చిన అమరావతి

# వాతావరణ కేంద్రం.. రాష్ట్రానికి తుఫాన్ ముప్పు..!

మొదటి పేజి తరువాయి

అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో నవంబర్ 26 నుంచి 29 మధ్య కాలంలో తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, రాయలసీమలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. 26వ తేదీన ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు%ౌ% 27, 28 తేదీల్లో ఒకటి లేదా రెండు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు.. 29న ఒకటి లేదా రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 30వ తేదీన కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో అప్రమత్తంగా ఉండాలని.. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఇక గురువారం (20-11-2025) ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. శుక్రవారం కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## మల్లన్న భక్తులకు బంపర్ ఆఫర్

# ప్రకటించిన పాలకమండలి.. ఇకపై ఉచితంగా..!

మొదటి పేజి తరువాయి




ఒక్క అంశాన్ని తిరస్కరించినట్లు ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు తెలిపారు. ప్రత్యేక దర్శన టికెట్లు కొనుగోలు చేసిన భక్తులకు ఉచిత లడ్డూలతో పాటు ఆలయ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయాలని పాలక మండలి నిర్ణయించింది. అలాగే స్థానికంగా నివసిస్తున్న చెంచు గిరిజనులకు నెలలో ఒక్కరోజు స్వామివారి స్పర్శ దర్శనం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక శ్రీగిరిలో జనవరి 12 నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలని తీర్మానించారు. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం కొలను భారతి దేవాలయాన్ని దత్తత ఆలయంగా స్వీకరించాలని నిర్ణయించారు. ఇకపై శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలోనే దీప దూప నైవేద్యాలు నిర్వహించేందుకు పాలక మండలి ఆమోదం తెలిపింది. డిసెంబరు 1వ తేదీ నుంచి స్వామి వారి 500 రూపాయల స్పర్శ దర్శన టికెట్‌పై రెండు 100గ్రాముల లడ్డూలు, రూ. 300 సర్వదర్శన టికెట్‌కు ఒక లడ్డూను ఉచితంగా ఇచ్చేందుకు ఆలయ బోర్డు ఆమోదించింది. ఇక శ్రీశైలం క్షేత్రంలో భక్తులకు కలుగుతున్న అసౌకర్యాల గురించి ఫిర్యాదులు, సలహాలను తెలిపే బాక్సులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భక్తుల సౌకర్యార్థం క్షేత్ర పరిధిలో ప్రధాన కూడలిలలో హెల్ప్ లైన్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. భక్తులకు మరింత సౌకర్యార్థంగా ఉండేందుకు ఆలయ పరిసరాల్లో డిజిటల్ సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్ణయాలకు పాలక మండలి ఆమోదం తెలిపింది. వీటితోపాటు సర్వదర్శనం క్యూ లైన్లలో భక్తులు అధిక సమయం దర్శనానికి వేచి ఉండకుండా త్వరగా దర్శనాలు చేసుకునే విధంగా ఆయా ఏర్పాట్లను చేయడం జరుగుతుంది. ముఖ్యంగా సాధారణ భక్తుల సౌకర్యాల కల్పన పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని బోర్డు నిర్ణయించినట్లు ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు తెలిపారు.

# విద్యార్థుల చేతిలోనే భవిష్యత్తు, కష్టపడితేనే విజయం మీ సొంతం: నారా భువనేశ్వరి

మొదటి పేజి తరువాయి



కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. కేజీబీవీ నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

విజయానికి షార్ట్ కట్ లేదు

"పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్‌పై కూడా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు గారు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లేవారు. నాకు తల్లిదండ్రులే స్ఫూర్తి. మా నాన్నగారు ఎంతో కష్టపడి పైకి వచ్చారు.చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు. ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కస్తూర్బా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని" నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.

పిల్లలను విలువలతో పెంచాలి

"విలువల బడి వ్యవస్థాపకులు లెనిన్ గారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేశ్‌కు నా అభినందనలు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేశ్ ప్రజాసేవలో బిజీగా ఉండటంతో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేశ్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నాన"ని నారా భువనేశ్వరి తెలిపారు.

## తెలుగులో మాట్లాడండి

# : కలెక్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన

వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుండగా ఒక కలెక్టర్ ఆంగ్లంలో వివరాలు తెలియజేస్తుండగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడాలని సూచించారు. మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆంగ్లంలో వివరాలు వెల్లడించే ప్రయత్నం చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుగజేసుకుని తెలుగులో మాట్లాడాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్?లో స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా ఉన్నారని, వారందరికీ అర్థమయ్యేలా వీలైనంత వరకు తెలుగులో మాట్లాడాలని ఆయన సూచించారు. దీంతో కలెక్టర్ గరిమ తెలుగులో వివరాలు వెల్లడించారు.

## ముఖ్యమంత్రిగా 10వ సారి

# ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్...

మొదటి పేజి తరువాయి

చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది. నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళు ్లగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు.

## ఆరేళ్ల తర్వాత కోర్టు మెట్లెక్కిన జగన్..

# విచారణకు వ్యక్తిగతంగా హాజరు

మొదటి పేజి తరువాయి

ఆయన వ్యక్తిగతంగా హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు పొందిన జగన్, ఎన్నికల అనంతరం కూడా అదే మినహాయింపును కొనసాగించాలని కోర్టును కోరారు. అయితే, ఆయన అభ్యర్థనను కోర్టు తిరస్కరించి, విచారణకు తప్పనిసరిగా వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే, జగన్ ఈరోజు న్యాయమూర్తి రఘురామ్ ముందు విచారణకు హాజరయ్యారు. జగన్ రాక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కోర్టు ప్రాంగణంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అక్రమాస్తుల కేసుకు సంబంధించి సీబీఐ మొత్తం 11 ఛార్జ్‌షీట్లు దాఖలు చేసింది. ఈ కేసుల్లో తమను తొలగించాలని కోరుతూ దాఖలైన సుమారు 130 డిశ్చార్జ్ పిటిషన్లు ఇంకా కోర్టులో పెండింగ్‌లోనే ఉన్నాయి. గతంలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు అధికారిక కార్యక్రమాల కారణంగా జగన్ కోర్టుకు హాజరుకాలేకపోయారు. అయితే, ఇప్పుడు ఆయన సాధారణ పౌరుడిగా, సాధారణ ఎమ్మెల్యేగా విచారణను ఎదుర్కోవాల్సి వస్తోంది. కోర్టు ఆదేశాల మేరకు ఆయన క్రమం తప్పకుండా విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది.

# ఏపీకి మరో తుపాను ముప్పు ?

మొదటి పేజి తరువాయి

డబ్బులు జమ చేస్తూనే, మరోవైపు వేగంగా ఈ కొనుగోళ్లు పూర్తి చేసేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో మరో తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఇవాళ అధికారుల్ని మంత్రి నాదెండ్ల ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల కోసం 3 వేల కేంద్రాలు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లను లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ధాన్యంలో 17 శాతం మించి తేమ ఉండకూడదని కేంద్రం నిబంధన పెట్టడంతో ఆ మేరకు ఉంటేనే కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ధాన్యం అమ్మిన 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. 73373-59375 నెంబర్ ను ఇందుకు కేటాయించామన్నారు. ధాన్యం అమ్మాలనుకునే రైతులు ఈ నెంబర్ కు అని సందేశం పంపగానే ఏఐ ద్వారా ప్రత్యేక వాయిస్ తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని తెలిపారు. రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తర్వాత పేరు ధృవీకరించాల్సి ఉంటుంది. తర్వాత ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాలి. అనంతరం ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబంధించి మూడు ఆప్షన్లు ఇస్తారు. దానిలో ఏదో ఒక తేదీని, సమయాన్ని నిర్ణయించుకోవాలి. ఆ పైన ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. అనంతరం వచ్చే మెసేజ్ లో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారన్నది నమోదు చేయాల్సి ఉంటుంది. అనంతరం ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేసిన కూపన్ కోడ్ వస్తుంది. దీంతో రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి బాదరబందీ లేకుండా అమ్ముకోవచ్చు.

# రేవంత్ రెడ్డి ఇప్పుడేం చేస్తారో చూడాలి

మొదటి పేజి తరువాయి



ఏమి చెబుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లా డుతూ, ఇప్పుడు ముఖ్యమంత్రి ఏమి చేస్తారో చూడాలని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని నిత్యం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారని ఆయన గుర్తు చేశారు. ఇన్నాళ్లూ గవర్నర్ అనుమతి ఇవ్వవద్దనే ముఖ్య మంత్రి కోరుకున్నారని వ్యాఖ్యానించారు. అవినీతిపరుల ఆస్తులను జప్తు చేస్తామని రేవంత్ రెడ్డి గతం లో అన్నారని, ఇప్పుడు గవర్నర్ అనుమతి ఇచ్చినందున ఆ దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటారా అని ఆయ న ప్రశ్నించారు. మావోయిస్టుల అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. అర్బన్ నక్సలైట్లు చిన్న పిల్ల లను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ కోట్ల రూ పా యలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని అమాయక యువత అర్థం చేసుకోవాలని సూచించారు.

## ఒకేసారి 130 మందికి ప్రమోషన్లు..

# రేవంత్ సర్కార్ కీలక ఉత్తర్వులు

మొదటి పేజి తరువాయి

2018 కంటే ముందు ప్రమోషన్ పొందిన వారికి 10 శాతం కోటా కింద ఇప్పుడు సూపరింటెండెంట్లుగా అవకాశం ఇచ్చారు. రాష్ట్రంలోని రెండు మల్టీ జోన్ల పరిధిలో అర్హులైన 9 మందికి పదోన్నతి కల్పిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (పీఆర్, ఆర్డీ) శాఖ డైరెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న 130 మందికి పైగా సీనియర్ అసిస్టెంట్లకు ఒకేసారి సూపరింటెండెంట్లుగా ప్రమోషన్ కల్పించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సంబంధిత మంత్రులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు పీఆర్, ఆర్డీ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ నేతలు తెలిపారు.

## హైదరాబాద్‌లో ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్ట్..

# సీఎం రేవంత్ రెడ్డితో అనలాగ్ ఏఐ సీఈవో భేటీ

మొదటి పేజి తరువాయి

పలు కీలక అంశాలను చర్చించారు. ట్రాఫిక్, అర్బన్ ఫ్లడింగ్, సరస్సుల రక్షణ, వాతావరణ అంచనా, పరిశ్రమల కాలుష్య నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కార మార్గాలపై సమావేశంలో చర్చ జరిగింది. 'ఫిజికల్ ఇంటెలిజెన్స్' ఆధారంగా రియల్‌టైమ్ సెన్సార్ నెట్వర్క్, స్మార్ట్ సిటీ నిర్వహణ పద్ధతులను అమలు చేయవచ్చని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా హైదరాబాద్ సిటీలో ఫిజికల్ ఇంటెలిజెన్స్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ఈ ప్రోగ్రాం ఎనిమిది వారాల పాటు అమలుకానుంది. ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులో భాగంగా సీసీటీవీ వ్యవస్థను రియల్‌టైమ్ సిటీ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌గా మార్చడం జరుగుతుంది. ట్రాఫిక్, ప్రజా భద్రత, అత్యవసర సేవలను ఏఐ ఆధారిత అంచనాలతో ఒకేచోట సమన్వయం చేస్తారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి లైవ్‌గా మానిటరింగ్ నిర్వహిస్తారు. పైలట్ ప్రోగ్రాం పూర్తయ్యే సమయానికి హైదరాబాద్ దేశంలోనే తొలి ఫిజికల్ ఇంటెలిజెన్స్ సిటీగా మారుతుందనే అంచనాలున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీని పరిశోధన, సుస్థిర పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని, తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను ముఖ్యమంత్రి వివరించారు. ఆర్థిక వృద్ధికి ఫిజికల్ ఇంటెలిజెన్స్ అత్యుత్తమ పరిష్కారాలను అందిస్తుందని అలెక్స్ కిప్‌మన్ పేర్కొన్నారు. డిసెంబర్ 8-9 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ముఖ్యమంత్రి అలెక్స్ కిప్‌మన్‌ని ఆహ్వానించారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి మేం ఇక్కడ అరెస్టులు చేయడం లేదు: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తెలంగాణలో ఇక కేసీఆర్ అనేది గతం అన్న కోమటిరెడ్డి

తెలంగాణలో భవిష్యత్తు కాంగ్రెస్‌దే అన్న కోమటిరెడ్డి

స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలుచుకుంటామని ధీమా

తాము కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టీకరణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి తాము ఇక్కడ అరెస్టులు చేయడం లేదని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో ఇకపై కేసీఆర్ అనేది గతమని ఆయన అన్నారు. ఆయన శకం ముగిసిందని, భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని, ఈ విషయం ప్రజలకు అర్థమైంది కాబట్టే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ఆమోదం తెలిపిన విషయంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, తాము ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టం చేశారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ప్రతిపక్షమంతా ఎప్పుడో జైలులో ఉండేదని ఆయన వ్యాఖ్యానించారు. ఫార్ములా ఈ-కారు రేసు కేసులో రాజకీయ జోక్యం లేదని అన్నారు. చట్ట ప్రకారమే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రతిపక్షల నేతల విచారణలో తమ ప్రమేయం ఉండదని తేల్చి చెప్పారు.

## ట్రంప్ కు మోడీ ఊహించని ఝలక్..!

# సుంకాల చర్చలపై కీలక నిర్ణయం..!



రష్యా నుంచి డిస్కౌంట్ పై చమురు కొనుగోళ్లు చేస్తూ ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తున్నామన్న కారణం చూపుతూ భారత్ పై 50 శాతం సుంకాలు విధించిన డొనాల్డ్ ట్రంప్ కు ఆ తర్వాత వరుస ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. భారత్ ను టార్గెట్ చేసేందుకు ఉన్న అవకాశాల్ని వాడుకుంటున్న ట్రంప్ వలసదారులు, విద్యార్థులు, వీసాలు ఇలా ప్రతీ అంశంలోనూ ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నించారు. అయితే భారత్ మాత్రం ట్రంప్ కు లొంగేది లేదని తేల్చేస్తోంది. ఇదే క్రమంలో తాజాగా మరో ఝలక్ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ను తానే ఆపానంటూ గొప్పలు చెప్పుకుంటున్న ట్రంప్.. కాల్పుల విరమణకు అంగీకరించకపోతే భారీగా సుంకాలు విధిస్తానని బెదిరించినట్లు కూడా చెప్పుకున్నారు. అయితే భారత్ మాత్రం పాకిస్తాన్ నేరుగా మాట్లాడటం వల్లే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు క్లారిటీ ఇచ్చేసింది. అయినా ట్రంప్ మాత్రం ఇంకా తన పాత రికార్డునే పదే పదే వల్లెవేస్తున్నారు. దీంతో పాటు రష్యా చమురు పేరు చెప్పి భారత్ పై 50 శాతం సుంకాల మోత మోగించిన ట్రంప్ తో తొలుత చర్చలు జరిపిన భారత్ ఆ తర్వాత క్రమంగా వెనక్కి తగ్గుతోంది. భారత్ పై విధించిన 50 శాతం సుంకాలు తగ్గించాలంటే రష్యా చమురు కొనుగోళ్లు ఆపాలంటూ ట్రంప్ గతంలో పలుమార్లు సూచించారు. అయితే రష్యా చమురు కొనుగోళ్లు కాస్త తగ్గించుకున్న భారత్.. ఆ మేరకు సుంకాలు తగ్గించాలన్న డిమాండ్ తో జరుపుతున్న చర్చల విషయంలో మాత్రం పట్టుదలనే ప్రదర్శిస్తోంది. ఇందులో భాగంగా భారత్-అమెరికా ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గరాదని తాజాగా నిర్ణయించింది. దీని వెనుక పలు కీలక కారణాలు కనిపిస్తున్నాయి. ఇందులో భారత ఆర్థిక వ్యవస్థ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల్ని తట్టుకుని నిలబడింది. అదే సమయంలో ఎగుమతులపై పడిన ప్రభావాన్ని తట్టుకునేందుకు స్వదేశీ ఉత్పత్తుల తయారీని భారీగా పెంచారు. దీంతో పాటు ఇతర దేశాల మార్కెట్లపై ఫోకస్ పెట్టారు. ఇవన్నీ కలిసొచ్చి ఇప్పుడు ట్రంప్ సుంకాల ప్రభావాన్ని గణనీయంగా తగ్గిస్తున్నట్లు కేంద్రం చెబుతోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ తో జరిగే వాణిజ్య చర్చల్లో పైచేయి సాధించింది. అలాగే ఈ చర్చల్లో వెంటనే ఫలితం తేలాలని కూడా కోరుకోవడం లేదట. కాస్త వేచి చూసే ధోరణితో ఉంటేనే ట్రంప్ దారికి వస్తాడనే ఆలోచన కేంద్రంలో కనిపిస్తోంది. దీంతో సుంకాల పేరు చెప్పి సాధ్యమైనంత త్వరగా భారత్ ను దారికి తెచ్చుకోవాలన్న ట్రంప్ కల నెరవేరేలా కనిపించడం లేదు.

## రాందాస్ సోని దాతృత్వం వికారాబాద్ లో నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ




వికారాబాద్ జిల్లా(**నేటి శుభోదయ**): వికారాబాద్ పట్టణంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో పెరిగిన చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, సామాజిక సేవ కార్యకర్త రాందాస్ సోనీ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అత్యవసర సహాయ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు చలికి వణుకుతున్న నిరాశ్రయులు, వీధిలో భిక్షాటన చేస్తూ నివసించే వృద్ధులు పేద కూలీలకు ఉపశమనం అందించే లక్ష్యంతో, సోనీ వారికి నూతన దుప్పట్లు, వెచ్చని గ్లౌజులు (చేతి తొడుగులు) సాక్సులు పంపిణీ చేశారు. పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాలు, ప్రధాన కూడళ్ల వద్ద ఉన్న పేదలకు ఈ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సోనీ మాట్లాడుతూ, గత సంవత్సరం పట్టణం లో చలికి వణుకుతూ ఓ వ్యక్తి చనిపోయిన వార్తను చూసి తను చలించిపోయానని అన్నారు అప్పటి నుండి ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించానని తెలిపారు "ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఇతరులకు సహాయం అందిస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని ఈ చిన్న ప్రయత్నం చలికాలంలో వారికి ఒక రక్షణగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు

## భూషయ్యకు పలు పార్టీల నాయకులు నివాళులు



ఏన్కూర్, నవంబర్ 20,(నేటి శు భోదయం):: ఏన్కూరు గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మేడా భూషయ్యకు పలు పార్టీల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. భూషయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఆయన పార్థివదేహాన్ని కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... సిపిఐ పార్టీలో సీనియర్ నాయకులుగా ఉండి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డారని తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్





లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, ఎర్రబాబు ఏన్కూరు మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, అమరనేనివీరభద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్ణకంటి మైసరావు, చింతనబోయిన సీతారాములు, స్వర్ణ ప్రహ్లాద రావు, ఇటికాల రాజు తదితరులు నివాళులర్పించారు.

## రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమే ఫార్ములా ఈ రేస్ కేసు

### - మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ : ఉన్నట్టుండి ఫార్ములా ఈ రేస్ కేసును తెరపైకి తేవడం ద్వారా కెటిఆర్ గారిని ఇబ్బంది పెట్టి రాక్షసానందం పొందడానికి సిద్ధమైన రేవంత్ సర్కార్. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయంగా లబ్ధి పొందాలని ఇలాంటి డ్రామాలకు తెరలేపిన రేవంత్ రెడ్డి. ఇది కేవలం ఒక రాజకీయ కక్ష సాధింపు చర్య. ఎప్పటికప్పుడు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నందుకు కెటిఆర్ గారి గొంతు నొక్కే ప్రయత్నం. ప్రశ్నించిన ప్రతి వారిపై అప్రజాస్వామికంగా పోలీస్ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడమే రేవంత్ లక్ష్యం. పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్ కేసు ఇన్నాళ్లు నిద్రావస్థలో ఎందుకు ఉండిపోయింది..? హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్ గారిపై అక్రమ కేసులు పెట్టి ఎలాగైనా బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తల ధైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్న రేవంత్ సర్కార్. మీరు ఆడే డ్రామాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారు, ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. త్వరలోనే ప్రజలు మీకు తగిన గుణపాఠం చెబుతారు తస్మాత్ జాగ్రత్త.

## సిపిఐ(ఎం) పోరాటంతో కదిలిన వైద్యశాఖ

### వైరా ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌కు 16 లక్షలు విడుదల



వైరా, నేటి శుభోదయం ::: సిపిఐ(ఎం) పోరాటానికి కొంత ఫలితం దక్కింది. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగిన పోరాటం వైద్యశాఖలో కదలిక తెచ్చింది. వైరా ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌కు రూ" 16 లక్షల మెడికల్ బడ్జెట్ విడుదల చేశారు. వైరా నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే డిమాండ్‌తో సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరంతరం నిర్వహించిన ప్రజా పోరాటాల ఫలితంగా వైరా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తెలంగాణ వైద్య విధాన పరిషత్ ద్వారా రూ.16 లక్షల మెడికల్ బడ్జెట్ విడుదలైంది. హాస్పిటల్‌లో మందులు, అత్యవసర వైద్య పరికరాలు, రోగులకు అవసరమైన ఆరోగ్య సేవల మెరుగుదలకు ఈ నిధులు ఉపయోగపడనున్నాయని, ఇక నుంచి రెగ్యులర్ గా బడ్జెట్లో నిధులు కేటాయింపులు జరుగుతాయని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు సంయుక్తంగా వెల్లడించారు. వైరా ప్రజల ప్రాథమిక హక్కైన వైద్యసేవలు బలోపేతం అయ్యే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని వారు పేర్కొన్నారు. అధికారులు, ప్రభుత్వం మరిన్ని విభాగాలు కూడా స్పందించి, వైరా ఆస్పత్రి ద్వారా పుర్తి స్థాయి వైద్య సేవలు అందించాలని వారు డిమాండ్ చేశారు.




# ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు

**రోగ నిరోధక శక్తిని పెంచుతాయి**

**జుట్టు ఆరోగ్యానికి మెరుగు పరుస్తాయి**

**పిల్లల కంటి చూపును మెరుగు పరుస్తాయి**

**బరువు తగ్గడంలో సహాయపడతాయి**



వైరా, నేటి శుభోదయ ::: ఆకుకూరల్లో ఉన్న ఉపయోగాలు వీటిలో ఉన్న పోషకాలు, విటమిన్లు శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. ఆకుకూరల ఉపయోగాలు, రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఆకుకూరలలో ఉన్న విటమిన్ సి , ఇ ఇతర పోషకాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆకుకూరలలో ఉన్నయాంటి-ఆక్సిడెంట్లు క్యాన్సర్కణాలను నిరోధిస్తాయి. హృదయఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆకుకూరలలో ఉన్న ఫోలేట్ మరియు విటమిన్ బి6 హృదయ ఆరోగ్యాన్నిమెరుగుపరుస్తాయి. చర్మం మరియు జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. ఆకుకూరలలో ఉన్న విటమిన్ ఎ మరియు ఇ చర్మం మరియు జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. బరువు తగ్గడంలో సహాయపడతాయి. ఆకుకూరలు తక్కువ కేలరీలు కలిగి ఉండటం వల్ల బరువు తగ్గడంలోసహాయపడతాయి. తెలంగాణలో సాధారణంగా ఉపయోగించే ఆకుకూరలు, గోంగూర, తోటకూర, పాలకూర, మెంతికూర, కూరబిణతతీగ, బచ్చలికూర,ఆకుకూరలలో ఉన్న పోషకాలు విటమిన్ విటమిన్ సి విటమిన్ కిఫోలేట్ పొటాషియం. మాగ్నీషియం కాల్షియం ఫైబర్ ఆకుకూరల ఆరోగ్య ప్రయోజనాలు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆకుకూరలలో ఉన్నఫోలేట్ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తాయి. ఆకుకూరలలో ఉన్న విటమిన్ ఎ కంటి చూపును మెరుగుపరుస్తుంది. రక్తపోటును నియంత్రిస్తాయి. ఆకుకూరలలో ఉన్న పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది.జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఆకుకూరలలో



ఉన్న ఫైబర్జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. బోలు ఎముకలను నివారిస్తాయి. ఆకుకూరలలో ఉన్న కాల్షియం బోలుఎముకలను



నివారిస్తుంది. ఆకుకూరలను ఎలా ఉపయోగించాలి సలాడ్‌లలో ఉపయోగించండి. కూరలుగా వండుకొని తినండి. సూప్‌లలోఉపయోగించండి.జ్యూస్‌గా తాగడం, ఆకుకూరల గురించి ఇంకా చాలా ఉపయోగకరమైన సమాచారం ఉంది. ఆకుకూరలను ఎలా ఎంచుకోవాలి తాజాగా ఉన్న ఆకుకూరలను ఎంచుకోండి. వాడిపోయిన లేదా పచ్చగా లేని ఆకుకూరలను ఎంచుకోవద్దు. కీటకాలు లేని ఆకుకూరలను ఎంచుకోండి. కీటకాలు ఉన్న ఆకుకూరలను ఎంచుకోవద్దు. ఆకుకూరలను ఎలా నిల్వ చేయాలి.



ఫ్రిజ్‌లో నిల్వ చేయండి ఆకుకూరలను ఫ్రిజ్‌లో 3-5 రోజుల పాటు నిల్వ చేయవచ్చు. క్లాత్ బ్యాగ్‌లో నిల్వ చేయండి. ఆకుకూరలను జ్యూట్ బ్యాగ్‌లో నిల్వ చేస్తే తాజాగా ఉంటాయి. నీటిలో నిల్వ చేయండి. కొన్ని ఆకుకూరలను నీటిలో నిల్వ చేయవచ్చు,ఉదా:పాలకూర, ఆకుకూరలతో చేసే వంటకాలు పాలకూర, చిక్కుడు, గోంగూర పప్పు, చారు,తోటకూరకూ మెంతికూర సాంబారు. కూరబిణతసగ్గుబియ్యం ఆకుకూరల ప్రయోజనాలు పిల్లలకు పిల్లల రోగనిరోధకశక్తిని పెంచుతాయి. పిల్లలమానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పిల్లల కంటిచూపును మెరుగుపరుస్తాయి. ఆకుకూరల ప్రయోజనాలు గర్భిణీ లకు గర్భిణీ ల రక్తపోటును నియంత్రిస్తాయి. గర్భిణీ ల శరీరంలో ఇనుము స్థాయిని పెంచుతాయి. గర్భిణీ ల బిడ్డ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. గర్భిణీ లజీర్ణక్రియను మెరుగుపరుస్తాయ. ఆకుకూరల ప్రయోజనాలు పెద్దవారికి, పెద్దవారిహృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పెద్దవారి క్యాన్సర్ ప్రమాదాన్నితగ్గిస్తాయి.పెద్దవారి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పెద్దవారి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఆకుకూరలను ఎలా పండించాలి. ఆకుకూరలను విత్తనాల నుండి పండించవచ్చు. ఆకుకూరలను నాట్లువేయడం ద్వారా పండించవచ్చు. ఆకుకూరలను గ్రీన్‌హౌస్‌లో పండించవచ్చు. మీరు కూడా ఆకుకూరలను ఇంట్లో పండించవచ్చు. ఆకుకూరలు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరం వీటిని తినడం వల్ల మన శరీరానికి అనేక ప్రయోజనాలుకలుగుతాయి.

## ధాన్యం వేగంగా కొనాలి, డబ్బులు వెంటనే చెల్లించాలి

నాణ్యమైన గన్నీ సంచులు సరఫరా చేయాలి

కాటా వేసిన బస్తాలను వెంటనే తరలించాలి

ప్యాడీ డ్రైయర్ మిషన్ ఖర్చును ప్రభుత్వం భరించాలి

సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



వైరా, నేటి శుభోదయం ::: రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా ధాన్యం కొనుగోలు జరపాలని, కొనుగోలు



చేసిన ధాన్యం డబ్బులు వెంటనే రైతులకు చెల్లించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వైరా వ్యవసాయ మార్కెట్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఎం బృందం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలోని సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన గన్నీ సంచులు సరఫరా చేయాలని, కాటా వేసిన ధాన్యం బస్తాలను వెంటనే తరలించాలని అన్నారు. ప్యాడీ డ్రైయర్ మిషన్ వల్ల రైతులకు ఖర్చు పెరుగుతుందని తెలిపారు. ప్యాడీ డ్రైయర్ మిషన్ లో గంటకు ఐదు లీటర్ల డీజిల్ కాలుతుందని, గంటకు కేవలం 8 శాతం తేమ మాత్రమే తగ్గుతుందని, 20 బస్తాల ధాన్యానికి సుమారు 5000 రూపాయల ఖర్చు అవుతుందని, ఇది రైతులకు భారం అని అన్నారు. ప్యాడీ డ్రైయర్ మిషన్ ఖర్చును ప్రభుత్వం భరించాలి డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు రైతులకు అండగా నిలబడాలని, రైతులకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల మోహనరావు, కొంగర సుధాకర్, కామినేని రవి, బెజవాడ వీరభద్రం, గొల్లపుడి ప్రకాశరావు, అమరనేని కృష్ణ, చిత్తోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి







ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం నందు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కళాశాల గ్రంథాలయంలో ముగింపు వారోత్సవాలను గ్రంథాలయ అధికారి డి.ఆశాజై గ్రంథాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సునీత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సునీత, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ పుస్తకాల వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, పుస్తక పఠనం జీవిత గతిని మారుస్తుందని, మనల్ని ఉన్నత స్థితికి తీసుకెళ్తుందని తెలియజెప్పారు.




## మరుగుదొడ్లు నిర్మించారు, ఆ వెంటనే మరిచారు



ఏన్కూర్, నవంబర్ 20, (శు భోదయం):::ఏన్కూరు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో మరుగుదొడ్లను నిర్మించి వదిలేశారు. దాతలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించి వాటి ఉపయోగం మాత్రం లేకుండా పోయింది. దాతల సహకారంతో మరుగుదొడ్లను కట్టించి పూర్తిగా మర్చిపోయార ని విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. మరుగుదొడ్లు పేరుకు మాత్రమే ఉన్నాయని ఎలాంటి ప్రయోజనం, ఉపయోగం లేకుండా పోయిందని పలువురు విమర్శిస్తున్నారు. ఇతర గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు బహిర్భూమికి వెళ్లాలంటే నాన్న అవస్థలు పడుతున్నారు. ఇతర గ్రామాలు నుంచి వచ్చే ప్రయాణికులు అవస్థలు అన్నీ కావు. ప్రస్తుతానికి వీటిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిని చేపట్టిన నిర్వాహకులు ఎవరు ? దీని బాధ్యులు ఎవరు ? సరిపడా సౌకర్యాలు లేక నిత్యం తాళం వేసి ఉంటుంది. గతంలో ఒక వ్యక్తిని నియమించి ఆ తర్వాత కాలంలో పూర్తిగా వదిలేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. మరుగుదొడ్లు సౌకర్యం ఉన్న ఉపయోగము లేకపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో మండల ప్రజలు, ప్రయాణికులు దీనిని ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

## నూతన విత్తన చట్టం - 2025 పై అవగాహన మరియు అభిప్రాయ సేకరణ కార్యక్రమం




ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: వైరా కృషి విజ్ఞాన కేంద్రం నందు నూతన విత్తన చట్టం 2015 పై అవగాహన, అభిప్రాయ సేకరణపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. నూతన విత్తన చట్టం లోని అంశాలను గురించి మధిర వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.కె.రుక్మిణి దేవి, కూలంకుషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా కె..వి.కె. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.సుచరిత దేవి, వ్యవసాయి అధికారులు, రైతులను ఉద్దేశించి, నూతన విత్తన చట్టం 2015 అభిప్రాయ సేకరణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ డి.పుల్లయ్య, విత్తన చట్టంలో చేపట్ట వలసిన సవరణలు, వ్యవసాయ శాఖ వారి యొక్క పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కెవీకే శాస్త్ర వేత్తలు డా. చైతన్య, డా.పావని, ఫి. ఎన్.ఎమ్.ఫణిశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారులు, రైతులు, సీడ్ డిలర్లు, ఎఫ్ పిఓ సభ్యులు పాల్గున్నారు



## ఎంపీ నిధులతో నంద్యాల పోలీస్ శాఖకు బొలెరో నియో వాహనం

### శాంతిభద్రతల నిర్వహణ, పోలీసుశాఖ బలోపేతం కోసం అప్పగింత

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, నేటి శుభోదయ ::: శాంతిభద్రతల నిర్వహణ, నేర నియంత్రణ కోసం, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ కు ఒక బొలెరో నియో వాహనాన్ని తన ఎంపీ నిధులతో అందజేయడం జరిగిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా కార్యాలయంలో అనంతరం పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి లాంచనప్రాయంగా జెండా ఊపి బొలెరో నియో వాహనంను ప్రారంభించారు. తదనంతరం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా ఎస్ పి సునీల్ షోహణ్ లు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో, పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు సహాయం అందించడానికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజా భద్రతను మెరుగు





పరచడానికి, పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ఈ వాహనాన్ని అప్పగించామన్నారు. ఈ వాహనం ప్రత్యేకంగా పెట్రోలింగ్, చిన్న పిల్లలు, మహిళల భద్రత, అత్యవసర కాల్‌ల కోసం ఏర్పాటు చేయబడిందనీ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలు, పిల్లల భద్రత కోసం ప్రత్యేకంగా శక్తి యాప్ సేవలను రూపొందించిందనీ, అంటే పాఠశాలలు, కళాశాలలలో పెట్రోలింగ్, ఈవ్-టీచింగ్, లైంగిక వేధింపులు, బలవంతపు బాల్య వివాహం, గృహ హింస బెదిరింపులు తదితరవాటిని, ఈ వాహనాన్ని పోలీసు అధికారులు సంఘటన స్థలానికి వెంటనే చేరుకుని బాధితులకు సహాయం చేయడానికి ఉపయోగిస్తారన్నారు.

## జన్మనిచ్చిన తల్లి తండ్రులను మరవకూడదు



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 20(నేటి శుభోదయ): జన్మనిచ్చిన తల్లితండ్రులను మరవకూడదని మాచర్ల అర్బన్ ఎస్ఐ అనంతకృష్ణ అన్నారు. మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ మాజీ సర్పంచ్ అల్లం రామి రెడ్డి జ్ఞాపకార్థం ఆయన తనయుడు అల్లం కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి ఎస్సై అనంతకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఎస్సై అనంతకృష్ణమాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను, పుట్టిన ఊరును, జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరవకూడదన్నారు. ప్రతి ఒక్కరూ పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఏఆర్ ఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలు చేస్తున్న కోటిరెడ్డిని అభినందించారు. ఏఆర్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ అల్లం కోటిరెడ్డి మాట్లాడుతూ తన తండ్రి రామిరెడ్డి పేరున ఏఆర్ఆర్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం ఆయన జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, పేద విద్యార్థులకు ఫీజులు, చలి కాలంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ఓరుగంటిచెన్నకేశవరావు, లైన్స్ క్లబ్ ఫాస్ట్ అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర రెడ్డి, చుండూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో “గ్రంధాలయ వారోత్సవాలు”



కాకినాడ జిల్లా, జగ్గంపేట నవంబర్ 20 (నేటి శుభోదయ): జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా. డి. చెన్నారావు ఆద్వర్యం లో గ్రంథాలయ వారోత్సవాలు 14-11-2025 నుండి 20-11-2025 వరకు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.డి. చెన్నారావు మాట్లాడుతూ గ్రంథాలయం అనేది ఒక విజ్ఞాన గని అని, పుస్తక పఠనం మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తుందని, ఎంతోమంది పుస్తకాధ్యాయనం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని విద్యార్థిని విద్యార్థులు పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. ఈ వారోత్సవాలలో భాగంగా విధ్యార్థులకు అవగాహన ర్యాలీ, వ్యాసరచన, వక్తృత్వ మరియు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి. శ్రీనివాస రావు విచ్చేశారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిధి మాట్లాడుతూ గ్రంథాలయాల యొక్క ప్రాముఖ్యత గురించి విధ్యార్థులకు తెలియజేశారు. తదుపరి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ.సి. హెచ్. బాలరాజు, గ్రంథాలయ విభాగం కన్వీనర్ డా. డి.సత్యలత ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డా.పి.వి.వి. సత్యా నారాయణ, కెమిస్ట్రీ అధ్యాపకులు వి. మల్లికార్జున శర్మ హిస్టరీ ఆద్యాపకులు ఆర్. శ్రీను గణిత ఆధ్యాపకులు సి. హెచ్.ఝాన్సీరాణి ఫిజిక్స్ అధ్యాపకులు వి.గోపాల కృష్ణ కామర్స్ ఆధ్యాపకులు డా.జి. సురేష్, పి.పద్మ శేఖర్ కె.వెంకట రావు, కంప్యూటర్ ఆధ్యాపకులు వి.దేవి ప్రసన్న జువాలజీ ఆద్యాపకులు పి.శ్రీనివాస రావు బొటాని అధ్యాపకులు వై.నవీన ఇతర అద్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ




వైరా, నేటి శుభోదయ ::: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం గుట్టబడి స్కూల్ నందు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వై బుచ్చి రామారావు చేతుల మీదుగా లయన్స్ క్లబ్ సభ్యులు తిరుపతి శ్రీనివాసరావు మనవడు దీక్షిత్ పుట్టినరోజు సందర్భంగా వేముల దేవికి కుట్టు మిషన్ ను అందించారు. ఈ సందర్భంగా రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా జీవనాధారం కోసం నిరుపేద మహిళలకు రాయితీ ద్వారా కుట్టు మిషన్ అందిస్తున్నామని తద్వారా వారి కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు శిక్షణ పొందిన స్త్రీలను గుర్తించి వారి కుటుంబ పోషణను దృష్టిలో ఉంచుకొని వైరా లయన్స్ క్లబ్ వారిని ఆదుకుంటూ వస్తుందని అన్నారు. నిరుపేదలకు సహాయం అందించడంలో క్లబ్బు అన్నివేళలా సహాయపడుతుందని ఈ సందర్భంగా ఉపేందర్ రావ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు ట్రెజరర్ గద్దె నీరజ తిరుపతి శ్రీనివాసరావు వేముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగే పనుల్లో నాణ్యత లోపించిన, పర్యవేక్షణ లేకపోయినా కఠిన చర్యలు

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




నంద్యాల, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపించిన, పర్యవేక్షణ కరువైన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని, నాణ్యత లోపంగా పనులు చేసే కాంట్రాక్టును కూడా బ్లాక్ లిస్టులో ఉంచుతామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, నంద్యాల జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు. గురువారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి




శబరి అధ్యక్షతన, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షణలో నంద్యాల దిశా కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర అభివృద్ధికి నిధులు రాబట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంత శ్రామిస్తున్నారో ఎంపీలుగా మాకు తెలుస్తోంది. అన్ని శాఖల అధికారులు వీటిని గమనించి మన నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు దుర్వినియోగం కాకుండా, నిరంతర పనుల పర్యవేక్షణ, నాణ్యతప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో పనులు కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. మనకు కేంద్రం ఇచ్చిన నిధులు సకాలంలో ఖర్చు చేస్తే ఇంకా ఎక్కువ నిధులు వచ్చేందుకు అవకాశం ఉందని ఇది అధికారులు గుర్తించి పనులు చేయాలని ఆమె కోరారు. అన్ని శాఖల అధికారుల మధ్య సమన్వయం ఎంతో అవసరం అన్నారు. దిశా సమావేశంకు జాతీయ రహదారుల అధికారులు రాకపోవడం పట్ల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎక్కువ ఫిర్యాదులు ఆ రెండు శాఖల నుంచే వస్తున్నాయని జిల్లా కలెక్టర్ ద్వారా త్వరలో ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులతో ఈ నెలాఖర్ లోనే సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. 82 కేంద్ర ప్రభుత్వ



పథకాలపై దిశా సమావేశంలో సమీక్షా నిర్వహించినట్లు ఆమె వివరించారు. నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి అన్ని శాఖల, అధికారుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి , డిప్యూటీ సి ఈ ఓ సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, రాష్ట్రస్థాయి దిశా కమిటీ మెంబర్ లు నూకల సుస్మిత, పవన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, యల్లాల బాబు, నంద్యాల జిల్లాస్థాయి దిశా కమిటీ మెంబర్ లు డాక్టర్ పి. బాబన్, డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయింపు

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సజావుగా జరగడం





లేదని తెలిపారు. జిల్లాలో ఉన్న 71 రైస్ మిల్లుల్లో ఇప్పటి వరకు 63 రైస్ మిల్లర్లు మాత్రమే బ్యాంకు గ్యారంటీ లు సమర్పించారని, మిగిలిన 8 మిల్లులకు ఎట్టి పరిస్థితులలో ధాన్యం కేటాయింపులు జరగవని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. 8 మిల్లులు గతంలో పెండింగ్ ఉన్న రైస్ డెలివరీ పూర్తి చేసి, బ్యాంక్ గ్యారంటీలు సమర్పిస్తే ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు పై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 10 శాతం బ్యాంకు గ్యారంటీ, పెండింగ్ యాసంగి రైస్ డెలివరీ పూర్తి చేయని పక్షంలో రైస్ మిల్లులకు గోడౌన్ ట్యాగ్ చేయడం జరగదని అన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం తీసుకున్న ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా యాసంగి కేటాయింపు తీసుకోవాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సీజన్ లో 2 నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లర్లకు కేటాయించాల్సి ఉంటుందని, దీనికి అనుగుణంగా మిల్లర్లు కొల్లేటరల్ బ్యాంకు గ్యారంటీ సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైస్ డెలివరీకి సంబంధించి గోదాముల సమస్య పరిష్కారం కోసం నూతన గోదాముల నిర్మాణం చేపట్టామని అన్నారు. రైస్ మిల్లులకు ఉన్న వివిధ సమస్యల సంబంధించి దరఖాస్తులు అందిస్తే ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు







బొమ్మ రాజేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి సీజన్ 1,70,000 మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుందని, ఇక్కడ గోదాముల ప్లేస్ సరిపోయేంత లేదని అన్నారు. గోడౌన్ సమస్య వల్ల దూర ప్రాంతాలకు బియ్యం డెలివరి సమయంలో రవాణా ఖర్చులు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, మిల్లర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న చింతూరులో... అమరులత్యాగాలుమారువలేం...

### అమరుల సంస్మరణ బహిరంగ సభ భారీగా తరలివచ్చి విజయవంతం చేయండి...

### సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సున్నం రాజులు..

### సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్..

వి.ఆర్.పురం,నవంబర్20(నేటి శుభోదయ ప్రతినిధి): సి.పి.ఎం,పార్టీ కోసం ప్రజా సమస్యల పోరాటంలో అసువులు బాసిన అమర వీరులను సంస్మరణ సభ ఈ నెల 24,న చింతూరులో ఏర్పాటు చేశామని,ప్రజలందరూ, పార్టీ సభ్యులు సహకరించి,అమరవీరుల స్ఫూర్తితో,ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని, సి.పి.ఎం,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం రాజులు,సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,పిలుపునిచ్చారు.గురువారం,రేఖపల్లి సెంటర్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా! వారు మాట్లాడుతూ,ఎన్నోపోరాటాలు ఎన్నోకేసులు, ఎన్నోబంధనలు, ఎన్నో సమస్యలు,కాలిన కడుపుతో ఉద్యమాలుచేసి ఉద్యమానికే





ఊపిరిపోసిన నాయకులను స్మరించుకోవడం ఈభహిరంగ ఉద్దేశంగా భావించాలని, సి.పి.ఎం,పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. విలీన నాలుగు మండలాల్లోని,ప్రతీ గ్రామంలో అమరవీరులస్థూపాల దగ్గర జెండాఆవిష్కరణలు,చేస్తూ కార్యకర్తలను చింతూరులో జరిగే సభకు సన్నద్ధం చేస్తున్నామన్నారు.ప్రతీ కామ్రేడ్ గుండెల్లో కమ్యూనిజం,అనే తరగని సంపదఉందని,పది మందికి పంచుతూపోతే తరగని కార్యకర్తలు తయారౌతారని,దేశాభివృద్ధిలో పాలుపంచుకొనే అవకాశాలు వస్తాయని చెప్పారు.ఈభహిరంగసభలో పార్టీ కోసం, ప్రజలకోసం త్యాగాలు చేసిన ప్రతీ ఒక్కరిని స్మరించుకుంటామని,వారి త్యాగాలే సి.పి.ఎం,పార్టీకి తరగని సంపదని,వారు స్పష్టంచేశారు. కామ్రేడ్ భీష్మ రావు,కామ్రేడ్ బండారు చందర్ రావు,అమరులై 40 ఏళ్ళు అయిందని,40 వర్ధంతిని ప్రజల మధ్యన జ ం ఁ ు ఎ ఁ ు క ో వ ఁ ం జరుగుతుందన్నారు.సి.పి.ఎం,పార్టీ ముద్దు బిడ్డలు శాసన సభ్యులు,కామ్రేడ్ కుంజా బొజ్జి,కామ్రేడ్ సున్నం రాజయ్య,కామ్రేడ్ ముర్ల ఎర్రయ్య రెడ్డి,మరియు మొదటితరం నాయకులు, టి.వి.ఆర్.చంద్రం,బొప్పెన భీమయ్య,మార్త్ శ్రీరామూర్తి, గర్నేటి సుబ్బారావు,కురసం తమ్మయ్య,సవలం సీతారామయ్య, తోడం బొర్రయ్య,మడకం పెంటయ్య,కొమరం లక్ష్మీ నారాయణ,పాయం సీతమ్మ,ఎడమ రామయ్య,బండారు సూర్యనారాయణ, పూనెం సత్యనారాయణ, కారం సిరమయ్య,ఇంకా అనేకమంది అభ్యుదయ వాదులు ఎందరో మహానుభావులు ఉన్నారని వారు గుర్తు చేసుకున్నారు. ఈమన్యం ప్రాంతంలో,ఈ పుడమితల్లి పుణ్య భూమిలో,మన్యంలో మట్టిలో, గింజల్లో,మొక్కలో,అన్నం ముద్దలో,త్రాగే నీళ్లలో,చెట్టులో,అమరవీరులత్యాగంఉందని వారు గుర్తుచేసుకున్నారు.



కొందరి స్వలాభంకోసం కిరాతకంగా 1986లో కామ్రేడ్ ముడివిమూకయ్య, 1987లోకామ్రేడ్ పులిరామయ్య, 1996లోకామ్రేడ్ శ్యామలవెంకటరెడ్డి, 2007లో కామ్రేడ్మడకంగంగరాజు, 2014లో పట్రా ముత్యం, 2015 లోకామ్రేడ్ కుంజా బ్రహ్మయ్య,కామ్రేడ్ కుంజా సీతారామయ్య, ప్రాణాలుకోల్పోయారని వాపోయారు.ఈ సంస్మరణ బహిరంగ సభకు జిల్లా,రాష్ట్ర,కేంద్ర నాయకులు, కేంద్ర కమిటీ సభ్యులు వస్తున్నారని వివరించారు. ఈజెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం సరోజిని,మాజీ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్న బాబు,సీనియర్ మండల కమిటీ సభ్యులు పంకు సత్తిబాబు, చీరపు తాత బాబు రెడ్డి, సీనియర్ నాయకులు పోడియం శ్రీరామూర్తి,సోడి మల్లయ్య,ఈర్ల నాగేశ్వరరావు,జంగం మాధవరావు, దారోగు బాబు రావు,సుబ్బారావు,తదితరులు హాజరయ్యారు.

## అడ్డుకొండ భూములో ఇండస్ట్రియల్ పార్క్ అంగీకరించబోము

**దశాబ్దాలుగా పోరాడిన పేదలకు ఉపాధి నిమిత్తం ఆ భూములను పంచాలి**

**ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల డిమాండ్**




కాకినాడ జిల్లా,జగ్గంపేట నవంబర్ 20 (నేటి శుభోదయ): జగ్గంపేట మండలం ,మల్లిసాల రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న 583 ఎకరాల అడ్డుకొండ భూమిని దశాబ్దాలు కాలంగా పోరాడుతున్న ప్రజలకు కాకుండా ఇండస్ట్రియల్ పార్క్ పెట్టాలన్న ఆలోచనలను విరమించుకోవాలని , మల్లిసాల గోపాలపురం గ్రామానికి చెందిన నిరుపేద ప్రజలకే పంచి పెట్టాలని డిమాండ్ చేస్తూ గండేపల్లి మండలం, గోపాలపురం గ్రామంలో గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతు కూలీలు సమావేశమయ్యారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ దశాబ్దాలు కాలంగా మల్లెశాల, గోపాలపురం గ్రామాలకు చెందిన దళిత, బీ.సీ , ఎస్టి,ఇతర పేదలు అక్రమ కేసులు, నిర్బంధాలు, భూస్వాములు దాడులను ఎదుర్కొని తమ రక్తాన్ని చిందించి పోరాడారన్నారు. తుప్పలు ,డొంకలు, రాళ్లు ,రప్పలు కొట్టి, ఆ భూములను సాగులోనికి తీసుకొచ్చారని, అన్నారు. ఆ భూమి తమకు ఉపాధి కలుగజేస్తుందని, ఆశపడి భూస్వాముల గుండాల దాడిని ఎత్తుకొని రక్తాన్ని చూపించే, అక్రమ కేసులు ఎదుర్కొని పోరాడుతున్నారన్నారు. . ఈ రెండు గ్రామాల ప్రజలు ప్రతి సంవత్సరం మామిడికాయలు కాపలా కాస్తున్నారు, కోస్తున్నారు కూడా. గతంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి ప్రభుత్వ అధికారుల చుట్టూ, రాజకీయ నాయకులు చుట్టూ తిరుగుతూనే ఉన్నారన్నారు. ధర్మీల భూస్వాములకు వ్యతిరేకంగా సీ.సీ.ఎల్ .ఏ కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కూటమీ ప్రభుత్వం ఆ భూమిలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తామనే ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.. పేద ప్రజలకు చెందవలసిన భూమిలో ఇండస్ట్రియల్ కంపెనీలు తీసుకురావడం సరైన పద్ధతి కాదన్నారు. తక్షణమే ప్రభుత్వం పునరా ఆలోచించి గత దశాబ్దాలు కాలంగా పోరాడుతున్న మల్లిసాల, గోపాలపురం గ్రామాల నిరుపేదలకు ఉపాధి నిమిత్తం పంచాలని డిమాండ్ చేశారు. మల్లిసాల అడ్డుకొండ భూముల్లో ఇండస్ట్రియల్ పార్కు అనే ఆలోచనను విరమించుకొని, పేద ప్రజలకు పంచి పెట్టాలని, లేనిపక్షంలో రెండు గ్రామాల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.లి ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి రమేష్,వల్లూరి రాజబాబు, సహాయ కార్యదర్శి కడితి సతీష్, ఏఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి కుంచె అంజిబాబు,మల్లిశాల గ్రామ నాయకులు బోడకుర్తి అబ్బులు, గోపాలపురం నాయకులు వెంకటేశు, కృష్ణ, పోచమ్మ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకరన్నకు ధన్యవాదాలు

**పరామర్శతో పాటు బాధిత కుటుంబానికి న్యాయం జరగెంత వరకు అండగా ఉండాలి**

**బిఆర్ఎస్, బిజెపి ఇతర రాజకీయ పక్షాలు కూడా పరామర్శించాలి**

**రాజశేఖర్ హత్యపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి హత్యపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసి దోషులను కఠినంగా శిక్షించాలి**

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ**



**(నేటి శుభోదయ):** ఎల్లంపల్లి గ్రామానికి చెందిన మాదిగ యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్యపై స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని, పరామర్శతో సరిపెట్టకుండా బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు అండగా ఉండాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ తెలిపారు. ఈ కుల ఉన్మాద హత్యలపై ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీలు అంటరానితనం ప్రదర్శిస్తున్నాయని, వారు తక్షణమే స్పందించి న్యాయమైన పోరాటానికి బాసటగా నిలవాలని మేము చేసిన ప్రకటనను గౌరవించి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జోగు నాగభూషణం మాదిగ, నాగర్కుంట్ల మహేందర్ మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, కల్లేపల్లి బాలరాజు మాదిగ, సురేష్ మాదిగలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ బాధిత కుటుంబానికి అండగా ఉండాలనీ చట్ట పరిధిలో వచ్చే అవకాశాలన్నిటిని పూర్తిస్థాయిలో అందేలా చూడాలని రాష్ట్రంలో జరుగుతున్న కుల హత్యలు ఆగేలా, కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆ దిశగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అన్నారు. రాజశేఖర్ హత్యపై ఇప్పటివరకు ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష రాజకీయ పార్టీ నాయకులు బిఆర్ఎస్, బిజెపి, ఇతర రాజకీయ పక్షాలు కూడా తక్షణమే స్పందించి పరామర్శించాలని భవిష్యత్తు పోరాటంలో భాగమై కుల హత్యకు వ్యతిరేకంగా మాదిగల తో కలిసి పోరాడాలని కోరారు. రాజశేఖర్ హత్యపై సత్వర న్యాయం అందాలంటే ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, హత్యపై ఉన్న అనుమానాలన్నింటిని నివృత్తి చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని అన్ని సంఘాలను కలుపుకొని కుల హత్యలకు వ్యతిరేకంగా ఈ దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఉద్యమాలను ఉదృతం చేస్తుందని హెచ్చరించారు..

## దేదీప్యమానంగా కోటి దీపోత్సవం



దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ: స్థానిక మండల పరిధిలో గల ముష్టిబండ -వడ్లగూడెం మధ్యలో గల స్వయంభు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి కోటి దీపోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా వెలుగుల హారాలతో మెరిసిపోతూ భక్తి పరవశాన్నిమరింత పెంచింది. కోటికంకణాల వెలుగులతో అలంకరించిన ఆలయం దర్శన మాత్రాన భక్తులను ఆకట్టుకుంది. శివనామ స్మరణతో మల్లేశ్వర స్వామి వారి ఆలయ నేల పులకించిపోయింది కోటిదీపాల కాంతులతో మెరిసిన ఆలయ ప్రాంగణం కనుల పండువగా మారి, ప్రాంతమంతా ఉత్సవ వాతావరణం నెలకొంది. ఆదిదేవుడు మహాశివునికి ప్రీతికరమైన కార్తీకమాసంలో దీపాలు వెలిగిస్తే సకల శుభాలు కలుగుతాయి భక్తుల నమ్మకం ఆలయం ప్రాంగణం లో మహిళలు యువతలు, పెద్దలు వందలాదిమంది కార్తీకదీపం వెలిగించి శివనామస్మరణతో భక్తి పారవశ్యం లో



మునిగితెలారు దీపోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివతాండవం నృత్యం భక్తులను ఆకట్టుకుంది కోటి దీపోత్సవం ఘనవిజయం సాధించడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రావు గంగాధర్ రావు, సంద సుబ్బారావు,చెన్న భక్తులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య స్కూల్, మమిల్లగూడెం, ఖమ్మం లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం




నేటి శుభోదయ ప్రతినిధి: ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ లో భాగంగా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సుజాత రెడ్డి (ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, శ్రీ గర్భ ఫెర్టిలిటీ సెంటర్), విద్యార్థులతో మాట్లాడుతూ శారీరక ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, మానసిక ఆరోగ్యం, రోజువారీ జీవితంలో పాటించాల్సిన స్మార్ట్ లివింగ్ అలవాట్లపై విలువైన సూచనలు అందించారు. ఆమె సందేశం విద్యార్థులను ఎంతో ప్రేరేపించింది. అలాగే, తాను కూడా శ్రీ చైతన్య విద్యార్థినని గర్వంగా గుర్తుచేసుకున్నారు, శ్రీ చైతన్య అందించిన క్రమశిక్షణ, విలువలు తన ప్రగతికి కీలకమని విద్యార్థులతో పంచుకున్నారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల తరపున విద్యార్థులకు ఎన్ఎఎస్ఏ కిట్స్ ను పంపిణీ చేశారు. ఈ కిట్స్ శాస్త్రీయ ఆలోచన, ప్రయోగాత్మక నేర్పు, అంతరిక్ష శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించేలా విద్యార్థుల్లో ఉత్తేజాన్ని కలిగించాయి.ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ,అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు , హైస్కూల్ డీన్ ఉమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధిచూడండి అండగా నిలవండి...

**ఆదర్శవంతమైన పాలన**
**అద్భుతమైన పథకాలు...**
**పోలవరం నిర్వాసితులకు**
**అన్నీ శుభ వార్తలే...**
**తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు**
**బొర్రా నరేష్ కుమార్...**





వి.ఆర్.పురం,నవంబర్20(నేటి శుభోదయ ప్రతినిధి): అభివృద్ధి చూడండి,అండగానిలవండి. మీరు"మాపట్ల,"మా "మీ"తెలుగుదేశం పార్టీ,పట్ల ఆదిమరచి ఉన్నా మేము మనస్సులో ఏమీ పెట్టుకోమని అందరినీ కలుపుకొని అభివృద్ధితో! ముందుకెళ్తామని, పగటివేశగాళ్ల మాటలు నమ్మి మోసపోకండని తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, చెప్పారు. గురువారం అన్నవరం తాత్కాలిక వారధిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ!అభివృద్ధికి కేరాఫ్ తెలుగుదేశం పార్టీనే కొత్తగా చెప్పాల్సిన పనిలేదు.చింతూరు నుండి రేఖపల్లి,వరకు అద్భుతంగా ఆర్-బి రోడ్డు నిర్మాణం జరిగింది. రాజుపేట గ్రామంలో ఇంటి నిర్మాణ టక్చర్ వ్యాల్యూ డబ్బులు వేసిన తెలుగుదేశంపార్టీనే నని ఆయన చెప్పారు.కూటమి ప్రభుత్వం నిర్వాసితులపట్ల పూర్తిగా సానుకూలంగా ఉందని,2027 నాటికి అన్నీపూర్తిచేస్తుందని, ఆయన వివరించారు.ప్రస్తుతం11 పంచాయతీల్లో ఈసారి ఎన్నికల్లో మెజారిటీ పంచాయతీలు గెలుసుకోని కూటమి ప్రభుత్వం సత్తాఏమిటో చూపిస్తుందని, చెప్పారు.మా అస్త్రాలు, మాఎత్తులు, మాప్లానింగ్ మాకున్నాయని,ప్రతీ ఇంటికీ వెళ్తామని, ప్రతీఒక్కరిని కలుస్తామని,తేడా చూడండి ఓటు వేయండి.అభివృద్ధి చూడండి అండగా నిలవండి. అంటూ ముందేళ్తామని సూచించారు.ఎవరిసత్తా ఏమిటో స్థానిక సంస్థల ఎన్నికల్లో చూపిస్తామని, ఎవరితో మాకు విమర్శలు,ప్రతివిమర్శలు అవసరం లేదని.చేసింది చెప్పుతాం, చెప్పిందిచేస్తాం.ఇదే మానినాదం మని వివరించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విజన్ చూడండి.కూటమి ప్రభుత్వం పనితీరు పరిశీలించండి.గతానికి భిన్నంగా ప్రభుత్వ పాలన సాగుతోందని చెప్పారు. ప్రతీ యొక్క సెక్టార్ రైతులు,విద్యార్థులు, నిరుద్యోగులు, హెల్త్,హెడ్కేషన్,ఓల్డేజ్ పెన్షన్, వికలాంగుల పెన్షన్,వి.డి.ఓ.పెన్షన్, ఉచిత బస్ సౌకర్యం,తల్లికి వందనం,ఇలా! చెప్పుకుంటూ పోతే ఎన్నెన్నో కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిందని గుర్తు చేశారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యావ్యవస్థలో సమూలమార్పులు తీసుకువచ్చి విద్యావ్యవస్థ పటిష్ట కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని వివరించారు.మేగా డీఎస్సీ తీసి విమర్శకులకు,విమర్శించే అవకాశం ఇవ్వకుండా చేసిందని ఆయన తెలిపారు.

## నాలుగుదశాబ్దాల చరిత్ర కలిగిన మధిర బస్టాండ్ కనుమరుగు

**అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా నాడు శంకుస్థాపన**
**జలగం వెంగళరావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం**
**అభివృద్ధి ఆధునికరణలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో కొత్త బస్టాండ్ కు శ్రీకారం**
**రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**
**పాత శకానికి ముగింపు పలుకుతూ నూతన బస్టాండ్ నిర్మాణానికి పనులు ప్రారంభం**

ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర పాత బస్టాండ్ నాలుగు దశాబ్దాలుగా ప్రజల రాకపోకలకు, రాజకీయ చరిత్రకు, ప్రజా అభివృద్ధికి నిశ్శబ్ద సాక్షిగా నిలిచిన ఈ బస్టాండ్ 1984 ఏప్రిల్‌లో ఆ నాటి ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అన్న నందమూరి తారక రామారావు చేతులమీదుగా శంకుస్థాపన పొందింది. అనంతరం 1990 అక్టోబర్ 26న జలగం వెంగళరావు, బోడెపూడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగడంతో మధిరలో రవాణా రంగం కొత్త దశలోకి ప్రవేశించింది. ఆ రోజులు, ఆ సందడి, అన్న అడుగుజాడలు మధిర ప్రజలు నేటికీ మరిచిపోలేన్నిప్రకాలు. సుమారు 40 సంవత్సరాల ప్రయాణంలో ఈ బస్టాండ్ ఎన్నో మార్పులను చూసిన కాలచక్రం మాత్రం తన గమనాన్ని ఆపలేదు. పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న వాహన రద్దీ, ఆధునిక సౌకర్యాలపై పెరుగుతున్న డిమాండ్. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో కోట్ల రూపాయల నిధులతో కొత్త బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన జరగడం మధిరకు మరో అభివృద్ధి శకానికి నాంది పలికింది. అయితే "అన్న ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన బస్టాండ్ గుర్తులు ఇలా అంతరించిపోతున్నాయా?" అనే భావన కొంతమందిలో కనిపించినా ప్రజా సౌకర్యాల కోసం కొత్త వరవడిని స్వాగతించే భావం ఎక్కువగానే ఉంది. పాత బస్టాండ్ తన చరిత్రను ముగిస్తున్నా, కొత్త బస్టాండ్ ఆరంభం మధిర పట్టణానికి మరొక కొత్త అధ్యాయం, కొత్త శకం తెరవనుంది.

# సమాజంలో ప్రేమ వివాహాలు నేరం కాదు



- ●మానవ మృగాలను వదిలిపెట్టె ప్రసక్తే లేదు
- ●ఎర్ర రాజశేఖర్ హత్యపై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తాం
- ●షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ●ఎల్లంపల్లి గ్రామంలో హత్యకు గురైన రాజశేఖర్ కుటుంబానికి పరామర్శ
- ●తక్షణ సాయం కింద రూ. 50వేల చెక్కు అందజేత
- ●అట్రాసిటీ బాధితులకు ప్రభుత్వ సహకారమందేలా చూడాలని ఆర్డిఓకు ఆదేశం
- ●బాధిత కుటుంబానికి రెండు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ●ఎర్ర రాజశేఖర్ హత్యను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 20 : సమాజంలో ప్రేమించి పెళ్లి చేసుకోవడం నేరం కానే కాదని, రాజ్యాంగం కల్పించిన హక్కును అదేవిధంగా పూర్తి స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని కుల ద్రహంకారంతో దళితుడు ఎర్ర రాజశేఖర్ ను హత్య చేయడం అత్యంత దారుణమని దీనిపై ప్రభుత్వం అత్యంత కఠిన చర్యలు తీసుకుని బాధితులకు అండగా నిలబడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎస్సీ విభాగం కాంగ్రెస్ నాయకులు బాదేపల్లి సిద్ధార్థ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్రోళ్ల సురేందర్, యువ నాయకుడు జాంగారి రవి, సీనియర్ నేత ఎర్రోళ్ల జగన్ సింగపాగ అనిల్ కుమార్ నాగి సాయిలు బొరిగి నరేందర్ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, కొమ్ము కృష్ణ తదితరుల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, యువ నేత కేకే కృష్ణ బీసీ సెల్ అధ్యక్షుడు జాకారం చంద్రశేఖర్ ఎల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భవాని మల్లేష్ తదితరులు ఎమ్మెల్యే వెంటా గ్రామాన్ని సందర్శించారు.

### రాజశేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటాం

హత్యకు గురైన దళితుడు ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే వేలపల్లి శంకర్ స్పష్టం చేశారు. రాజశేఖర్ తండ్రి మల్లేష్, భార్య వాణి తదితర కుటుంబ సభ్యులతో ఆయన గ్రామంలో సమావేశం అయ్యారు. ఆ కుటుంబానికి తన సొంతంగా 50వేల రూపాయలు ఖర్చుల నిమిత్తం అందజేశారు. అట్రాసిటీ బాధితులకు ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ను అందేలా చూడాలని ఆర్డిఓ సరితకు ఫోన్లో ఆదేశించారు. వెంటనే గ్రామాన్ని సందర్శించి వారికి ఉన్న సమస్యలు ప్రభుత్వపరంగా అన్ని తీర్చాలని వీరికి బ్యాంకు ఖాతా లేదని దానిని వెంటనే తెరిపించి వారికి బెనిఫిట్ సందేలా చూడాలని ఆర్డిఓకు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా ఆదేశించారు. సమాజంలో ఇలాంటి చర్యలను ఎవరు హర్షించరని ఒక దళితుడు ప్రేమించాడని అతన్ని ఘోరంగా చంపడం సభ్య సమాజం తలదించుకునే చర్య అని అన్నారు. సమాజంలో తనకు నచ్చిన విధంగా ప్రేమించడం తప్పు కాదని ఇద్దరు పరస్పరం ప్రేమించుకున్నప్పుడు ఆ తప్పు ఒకరిపై నెట్టి అతని చంపడం హేయమైన చర్యని ఖండించారు. రాజ్యాంగంలో అందరికీ పూర్తి స్వేచ్ఛ ఉందని ప్రేమించుకోవడం నేరం కానే కాదని ఆ మాటకొస్తే తన ఇంట్లో కూడా సభ్యులు ప్రేమ వివాహం చేసుకున్నారని సమాజంలో ఎంతోమంది ప్రేమ వివాహాలు చేసుకుని ఎంతో అన్యోన్యంగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఎర్ర రాజశేఖర్ ను హత్య చేసిన వారిని పోలీసులు వెంటనే పట్టుకొని ఎనిమిది మందిని రిమాండ్ కు తరలించడం జరిగిందని వారికి కోర్టులో శిక్ష పడేవిధంగా కూడా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అధికార యంత్రాంగం సహకరిస్తుందని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

### వాడికి ఊరే తెలియదు సారూ

చనిపోయిన తన కొడుకు ఎర్ర రాజశేఖర్ కు ఊరే సరిగా తెలియదని అతను షాద్ నగర్ లో ఏవో చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడని 30 ఏళ్ల క్రితమే ఊరు విడిచిపెట్టి వెళ్లిపోయామని ఈ మధ్యకాలంలో తాను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి రిటైర్ అయ్యాక ఇల్లు కట్టుకొని ఊర్లో ప్రశాంతంగా ఉందామని భావించామని ఇంతలోనే ఈ ఘోరం జరిగిందని రాజశేఖర్ తండ్రి మల్లేష్ ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబానికి ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆర్థికంగా భూముల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ప్రభుత్వం తగిన దృష్టితో తనకు న్యాయం చేయాలని హంతకులను కఠినంగా శిక్షించాలని తండ్రి ప్రాధేయపడ్డారు. తన కుమారుడి దినాల కార్యక్రమాల కోసం తన చిన్న కుమారుడు చంద్రశేఖర్ ఊరికి రప్పించాలని అతనికి ప్రభుత్వం అండగా నిలబడాలని కాంగ్రెస్ పార్టీ అధికారులు నాయకులు తన కుటుంబాన్ని రక్షించాలని మల్లేష్ ఎమ్మెల్యే ఎదుట ప్రాదేయపడ్డారు.

### చంద్రశేఖర్ కు రక్షణ కల్పిస్తాం

గ్రామానికి చెందిన ఇతర కులానికి చెందిన అమ్మాయి భవానీని వివాహం చేసుకున్న చంద్రశేఖర్ కు అతని కుటుంబానికి అందరికీ రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వాన్నిదని పోలీసులకు ఇదివరకే తాను ఆదేశించినట్లు తెలిపారు. దిన వారాల కోసం చంద్రశేఖర్ గ్రామానికి వస్తే వారికి పూర్తిస్థాయిలో అండగా నిలబడాలని కాంగ్రెస్ పార్టీ దళిత సంఘం నాయకులు బాదేపల్లి సిద్ధార్థ, జంగారీ రవికి సూచించారు. కష్టకాలంలో ఈ కుటుంబానికి అండగా ఆసరాగా నిలబడాలని వీరికి ప్రభుత్వం తరపున అందే ప్రతి సహాయంలో దగ్గర ఉండి మరి చూసుకోవాలని స్థానిక కాంగ్రెస్ నేత జంగారీ రవికి ఆదేశించారు. అనంతరం 50 వేల రూపాయల చెక్కును మృతుడి భార్య వాణి అదేవిధంగా తండ్రి మల్లేష్ చేతుల మీదుగా ఎమ్మెల్యే చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు కరొల్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ సీనియర్ నేత బాధేపల్లి సిద్దార్థ, కాంగ్రెస్ పార్టీ ఎస్సి తాలూక యువ నేత జాంగారి రవి, ఎస్సి సెల్ సీనియర్ నేత ఎరోళ్ళ జగన్, టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు సింగపాగ అనిల్ కుమార్ , ఫరూఖ్ నగర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు నాగి సాయిలు, కొందూర్గ్ ఎస్సి సెల్ అధ్యక్షుడు బోరిగే నరేందర్ , మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బాబర్ అలీ ఖాన్,రఘు నాయక్, కృష్ణ రెడ్డి, తిరుపతి రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, యువ నేత కేకే కృష్ణ, బిసి సెల్ అధ్యక్షుడు జాకరం చంద్ర శేఖర్, ఏల్లం పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భవాని మల్లేష్, నేతలు రవీందర్ రెడ్డి, కుర్వా బాలరాజు , మామిడి జగన్ రెడ్డి, మహేష్ , గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షుడు వేణు గోపాల్, కాంగ్రెస్ పార్టీ నేతలు కట్ట వెంకటేష్ గౌడ్ ,ఖదీర్, ముబరక్, అంబటి రాజు, వెంకటేష్ గుప్త, అబ్దుల్ సాజిద్, లింగారెడ్డి గూడ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఎస్ బి పల్లి లో దండు రామచంద్రయ్య మృతి.**

**కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయం**

**అందజేసిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ.**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 20 : మృతుని కుటుంబానికి మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని ఎస్ బి పల్లి గ్రామానికి చెందిన దండు రామచంద్రయ్య గతవారం మృతి చెందాడు. శుక్రవారం దశదినకర్మ నేపథ్యంలో గురువారం ఆమె మృతుని కుటుంబ సభ్యులకు పది వేల రూపాయల నగదు ను అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తమ కుటుంబం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె యాదయ్య, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, పిఎసిఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, జామకాయల కృష్ణయ్య, అంబటి కృష్ణయ్య, ఎమ్మె వెంకటయ్య, దండు తిరుపతి, దండు రాములు, దాసరి జంగయ్య, ఎమ్మె కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## 24న బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల వద్ద చేపట్టే శాంతియుత ధర్నాను జయప్రదం చేయండి..

**బి.సి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు శివ ముదిరాజ్..**




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: ఈ నెల 24 తేదీన ఉద్యమ నాయకులు రాజా రామ్ యాదవ్ ఆధ్వర్యంలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే శాంతియుత ధర్నాకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. బీసీ జనసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సెంట్రల్ యూనివర్సిటీ వద్ద శాంతియుత (గాంధీగిరి) ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.సి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు శివ ముదిరాజ్, బిఆర్ ఎస్వీ అధ్యక్షుడు బోవేని యుగేందర్, హెచ్ సీయూ జనరల్ సెక్రెటరీ పుత్తడి సందీప్, ఓయూ బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్, బిజెపిలదే అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అలా కాదని పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రం అగ్నిగుండమే మార్చుతామని అన్నారు. బిసిలను వెంటేసుకుని పల్లకి మోసే బోయలుగా చూస్తున్నారు తప్పా వారికి రాజ్యాంగ బద్ధంగా వారికి దక్కే హక్కులను హరిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్, బిసి ఫెడరేషన్ అధ్యక్షుడు ఆర్కే సాయన్న, బిసి కుల సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని అన్ని యూనివర్సిటీల విద్యార్థి సంఘాల నాయకులు తమ వంతు మద్దతు తెలిపాలని కోరారు. పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలన్నారు.

## రోడ్డుకు అడ్డంగా పెట్టిన రేకులు, కంటైనర్ల తొలగింపు..

**స్పందించిన అధికారులు, సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపిన కాలని వాసులు..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి: మియాపూర్ డివిజన్ లోని మక్త మహబూబ్ పేట్ గ్రామం నుండి దీప్తి శ్రీ నగర్ కు వెళ్ళేదారిని ప్రభుత్వ పాఠశాల వద్ద ఓ వ్యక్తి రోడ్డును కబ్జా చేసేసి దారిమూసివేశాడని, ఆ మూసి వేసిన



రోడ్డును తెరవాలనీ కోరుతూ మియాపూర్ డివిజన్ లోని పలు కాలని వాసులు గత కొన్ని రోజులుగా అన్ని శాఖల అధికారులను కోరుతూ వచ్చారు. రెండు మూడు సార్లు అధికారులు వచ్చి చూసి వెళ్ళారే తప్ప చర్యలు తీసుకోలేరు. సోమవారం రోజు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. జోనల్ కార్యాలయం ముందు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. అధికారులు సమస్యను పరిష్కరించకుంటే ఇంకా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎంత దూరమైన వెళ్తామని పేర్కొన్నారు. అన్ని విషయాలు పరిశీలించిన సర్కిల్ అధికారులు బుధవారం రోజు టౌన్ ప్లానింగ్ అధికారీ రోహన్ జేసీబీతో రోడ్డుకు అడ్డంగా పెట్టిన రేకులను తొలగించాడు.

### కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు....

ఇన్నాళ్ళకు అధికారులు స్పందించి రోడ్డు కు అడ్డుగా పెట్టిన రేకులను, కంటైనర్ లను తొలిగించడం పట్ల పలు కాలని వాసులు జి హెచ్ ఎం సి అధికారులకు, సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్లంపల్లిలో దళితులను ఆలయ ప్రవేశం చేయించండి

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశాలు**

**ఎల్లంపల్లిలో దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం పట్ల స్పందన**

**గ్రామ నడిబొడ్డులో సమావేశం, సహపంక్తి భోజనాలు పెట్టండి**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 20: ఎల్లంపల్లిలో దళిత ఎర్ర రాజశేఖర్ హత్య నేపథ్యంలో మరో సంచలన వ్యవహారం తెరపైకి వచ్చింది. గ్రామంలో దళితులు ఆలయ ప్రవేశం లేదని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వెంటనే అక్కడ జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ స్థానిక ఆర్డిఓ సరిత తదితరులతో మాట్లాడుతూ గ్రామంలో దళితుల ఆలయ ప్రవేశం కార్యక్రమాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎల్లంపల్లి గ్రామం నడి బొడ్డులో అన్ని వర్గాలతో సమావేశం ఏర్పాటు చేసి ఇంకా సర్పంచ్ భోజనాలను కూడా పెట్టాలని ఆదేశించారు. ఆరోజు ఆలయ ప్రవేశం జరగాలని అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి చైర్మన్ ఆదేశించారు. ఇప్పటివరకు రాజశేఖర్ హత్యోదంతం సంచలనం బ్రేక్ ఎత్తిస్తుండగా మరోసారి గ్రామంలో దళితులకు ఆలయ ప్రవేశం లేదన్న విషయం తెలుసుకొని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ అవాక్కయింది. గ్రామంలో చాలా ఎక్కువగా కులాల పట్టింపు ఉందన్న విషయాన్ని కమిషన్ గ్రహించింది. చైర్మన్ వెంకటయ్య వెంటనే నిర్ణయం తీసుకొని అధికారులను ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ నిర్ణయం పట్ల కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం యువ నాయకులు జంగారెడ్డి రవి హర్షం ప్రకటించారు..




# అక్రమ కేసులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడదు

**- ఎం పి వద్దిరాజు రవిచంద్ర**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: చోటా భాయ్ రేవంత్ రెడ్డి అడగ్గానే బడే భాయ్ ప్రధాని నరేంద్రమోడీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుపై ప్రాసిక్యూషనుకు అనుమతినిచ్చారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. ఫార్ములా ఈ- కార్ రేస్ తో ఏసీబీకి ఏ మాత్రం సంబంధం లేదన్నారు. ఈ కేసులో కేటీఆర్ గతంలో మూడు సార్లు ఏసీబీ ముందు కేటీఆర్ హాజరయ్యారని,లై డిటెక్టర్ పరీక్షకు కూడా సిద్ధమని ప్రకటించడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎంపీ రవిచంద్ర గురువారం సాయంత్రం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, మాజీ మంత్రి గంగుల కమలాకర్ తదితరులతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు. ఫార్ములా ఈ-కారు రేస్ కేసు లొట్టపీసు కేసు అని కేటీఆర్ చెప్పారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం లేక రేవంత్ రెడ్డి “డైవర్షన్ పాలిటిక్స్” చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ కు బీజేపీ నాయకుల సహకారం ఎట్లా అందుతున్నదో ప్రజలకు తేటతెల్లంగా తెలిసిపోయింద న్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని ఆధారాలతో సహా కేంద్ర ఎన్నికల సంఘానికి ఎన్ని ఫిర్యాదులు చేసినా కూడా పట్టించుకోని సందర్భాలను ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీకి బీజేపీ బీ టీమ్ గా మారిందని, బీఆర్ఎస్ ను,ప్రాంతీయ పార్టీలను చిదిమేసే ప్రయత్నం కాంగ్రెస్,బీజేపీ లు కలిసి చేస్తున్నాయని ఎంపీ వద్దిరాజు చెప్పారు. బీహార్ లో ఆర్జేడీని,ఢిల్లీలో ఆప్ ను అణగ దొక్కాయన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేస్ కు కేంద్ర మంత్రులు కూడా హాజరైన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ఆ రేస్ విజయవంతం కావడంతో హైదరాబాద్ నగర ప్రతిష్ఠ మరింత పెరిగి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా తరలి రావడం జరిగిందన్నారు.ఆ స్ఫూర్తితో ఇక వరుసగా ప్రతి ఏటా కూడా ఈ రేస్ నిర్వహించాలని సంబంధిత శాఖ మంత్రిగా కేటీఆర్ భావించారని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఫార్ములా ఈ రేస్ లో లావాదేవీలు,నగదు మార్పిడి జరుగలేదని, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటున్నారని,అది ఒక అలవాటుగా మారిందని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు. కాంగ్రెస్ సర్కార్ తప్పిదాలకు వ్యతిరేకంగా పోరాడే విషయంలో బీఆర్ఎస్ వెనక్కి తగ్గదని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. చోటా భాయ్ చెప్పగానే బడా భాయ్ ఈడీని ప్రయోగిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని కేసులు బనాయించినా బీఆర్ఎస్ శ్రేణులు భయపడబోరని, న్యాయవ్యవస్థపై అపార గౌరవం ఉన్న తాము న్యాయస్థానంలోనే తేల్చుకుంటామని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# షాద్ నగర్ లో కేటాయింపుకు ముందే డబుల్ బెడ్ రూముల కబ్జా..

**ఎమ్మెల్యే సహకారంతో అంటూ గోడలపై రాతలు..**

**లబ్ధిదారులను రెచ్చగొట్టి పంపుతున్న నాయకులు..**

**ఎవరు అర్హులో.. ఎవరు అనర్హులో అర్థంకాని పరిస్థితి..**

**ఇళ్ల తలుపులకు తాళాలు వేస్తున్న జనం**

**అసలైన లబ్ధిదారులకు అన్యాయం..**

**చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు..**

**షాద్ నగర్ లో డబల్ బెడ్ రూంల వద్ద గందరగోళం**

**ఇళ్ల కోసం పరుగులు తీస్తున్న జనం - తాళాలు వేసేందుకు “సిగపట్లు”**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 20: గత ప్రభుత్వం రెండు పడకల ఇండ్లను నిర్మించింది.. ప్రస్తుత ప్రభుత్వం అక్కడ సదుపాయాల కల్పన ద్వారా వాటిని అర్హులకు కేటాయించాలని చూస్తుంది.. అంతలోనే గందరగోళం మొదలైంది.. ఎవరికివారుగా ఇండ్లను కబ్జా చేసుకోవడం.. కొందరు తాళాలు వేసుకొని మరియు వెళ్లడం.. మరెవరు అడ్డుపడకుండా “ఎమ్మెల్యే సహకారంతో” అంటూ గోడలపై రాతలు రాయడం.. చర్చనీయాంశంగా మారింది.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో నెలకొన్న సమస్య ఇది. పాలకులు పట్టింపు లేకుండా వ్యవహరించడం.. అధికారులు చూసి చూడనట్లుగా ఊరుకోవడంతో ఎవరికివారుగా ఈ ఇండ్లను ఆక్రమించుకుంటున్నారు. అర్హులు ఎవరో.. అనర్హులు ఎవరో గుర్తించక ముందే తాళాలు వేస్తున్నారు.. ఎవరి బలం ఉంటే వాళ్లే అన్నట్టు ఎవరు పడితే వారు వచ్చి ఒకరి వేసిన తాళం విరగొడుతుండగా మరొక తాళాలు వేసుకుంటున్నారు. ఇదేమని సిగపట్లు పట్టుకుంటున్నారు. ఒకసారి వివరంగా చెప్పుకుంటే..

### జరిగిన కథ..

షాద్ నగర్ పరిధిలో గత తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలన్న సంకల్పంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హయాంలో నియోజకవర్గానికి 1720 ఇండ్లను మంజూరు చేశారు. షాద్ నగర్ శివారులో గుండ్లకుంట తో పాటు, సోలిపూర్, దూసకల్, నందిగామ మండలాలలో ఈ ఇళ్లను నిర్మించారు. అయితే గత ప్రభుత్వం ఈ ఇండ్లను కేటాయించేందుకు లబ్ధిదారుల ఎంపిక కూడా చేపట్టింది. కానీ సకాలంలో నిర్మించి వారికి ఇవ్వడంలో జాప్యం చేసింది. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ ప్రాంతానికి వచ్చిన అప్పటి మంత్రి కేటీఆర్ కొంతమంది లబ్ధిదారులను మాత్రం ఎంపిక చేసి వారికి ఇంటి పట్టాలు అందజేశారు. నిన్న మొన్నటి దాకా వాళ్లు మాత్రమే ఇక్కడ ఉంటూ వచ్చారు. కొత్త ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిధులు సేకరించి ఈ ఇండ్లను అప్పగించే విషయంలో ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవలే ఇక్కడ మిషన్ భగీరథ పనులను ప్రారంభించారు. పూర్తిస్థాయిలో ఇక్కడ సదుపాయాలు కల్పించి అనంతరం లబ్ధిదారులకు అందజేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఇదంతా ఇప్పటిదాకా జరిగిన కథ.. ఇక వర్తమానం లోకి వస్తే..

### జరుగుతున్న కథ..

గత ప్రభుత్వం ఈ ఇండ్లను కేటాయించేందుకు లబ్ధిదారుల ఎంపిక చేపట్టింది. అయితే ఈ ఎంపికలో లోపాలు ఉన్నాయని, కొంతమంది అనర్హులకు ఇండ్లు కేటాయించారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ పార్టీ నాయకులు ఆరోపించారు. పూర్తిస్థాయిలో జాబితాను పరిశీలించి అర్హులకు ఎలాంటి అన్యాయం చేయకుండా అనర్హులను తొలగించి ఇండ్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. అయితే ఇక్కడ మిషన్ భగీరథ పనులు ప్రారంభం కాగానే ఇళ్ల కేటాయింపు త్వరలోనే జరుగుతుందని ప్రకటించింది ఆలస్యం చాలామంది ఇక్కడికి వచ్చేసి ఇండ్లను ఆక్రమించుకుంటున్నారు. తమను ఎవరు అడ్డుకోకుండా ఎమ్మెల్యే సహకారంతో అంటూ అక్కడ బోర్డులు తగిలించేస్తున్నారు.




కొంతమంది ఇండ్లకు తాళాలు వేసుకుని వెళ్లిపోతున్నారు. వీరిలో ఎవరికి ఇండ్లు కేటాయించారు.. ఎవరికి కేటాయించ లేదో కూడా తెలియదు. పట్టాలు చేతికి ఇవ్వకముందే ఎవరికి వారుగా వచ్చి ఇండ్లను కబ్జా చేసుకుంటుండడం చర్చనీయాంశంగా మారింది. కొంతమంది కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీల నేతలే జనాలను రెచ్చగొట్టి ఇలా రెండు పడకల ఇండ్లను కబ్జా చేసుకునేలా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా ఇప్పటిదాకా స్పందించలేదు. ఇక వీటిని తమ ఆధీనంలో ఉంచుకొని లబ్ధిదారుల జాబితా విడుదల అయిన తర్వాత కేటాయించాల్సిన అధికారులు కూడా ఈ వ్యవహారంలో చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం విమర్శలకు దారితీస్తుంది. నిజంగా అర్హులు అయితే పట్టాలు ఇచ్చేదాకా ఆగితే నష్టం లేదు. జాబితాలో లేని అనర్హులు కూడా కొంతమంది ఇక్కడ మఖాం వేసినట్లు తెలుస్తోంది. దీనిని ఎమ్మెల్యేతో పాటు అధికారులు కూడా సీరియస్ గా తీసుకొని ఆక్రమణలను నిర్మూలించకుంటే భవిష్యత్తులో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. కాబట్టి ఇకనైనా దీనిపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది..

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**కమ్మర్పల్లి,ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయాలు తనిఖీ**

**ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 20(నేటి శుభోదయ): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్) సన్నాహక ప్రక్రియను పొరపాట్లకు తావులేకుండా పక్కాగా పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.కమ్మర్పల్లి, ఆర్మూర్ తహసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు.తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బందితో ఎస్.ఐ.ఆర్ సన్నాహక ప్రక్రియ అమలు,భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం కోసం చేపట్టిన చర్యలపై సమీక్ష జరిపారు.2002 ఓటరు జాబితాతో ప్రస్తుత 2025 ఓటరు జాబితాను సరిపోల్చుతూ,ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించారా అని పరిశీలించారు.నిర్దిష్ట గడువు లోపు ఎస్.ఐ.ఆర్ సన్నాహక ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.కాగా,భూభారతి,గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఇంకనూ ఏవైనా అర్జీలు పెండింగ్ లో ఉంటే,వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఆయా మాడ్యూల్స్ లో వచ్చిన దరఖాస్తులు ఎన్ని,సాదాబైనామా అర్జీలలో ఎన్ని ఆమోదం పొందాయి,ఎన్ని దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి,పీ.ఓ.టీ భూములకు సంబంధించిన దరఖాస్తులు ఎన్ని



తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.సాదాబైనామా దరఖాస్తులకు సంబంధించి అర్హులైన వారు ఉన్నట్లు గుర్తిస్తే,అలాంటి వారికి తగిన న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు.చిన్నచిన్న కారణాల వల్ల దరఖాస్తులను రిజెక్ట్ చేయకూడదని,క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన జరిపి అర్హులుగా నిర్ధారణ అయిన వారి దరఖాస్తులను ఆమోదించాలన్నారు.ఒకవేళ దరఖాస్తులను తిరస్కరిస్తే,అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని,అవి భూభారతి మార్గదర్శకాలకు లోబడి ఉండాలన్నారు.ఆమోదం పొందిన వాటితో పాటు తిరస్కరణకు గురైన సాదాబైనామా దరఖాస్తుల వివరాలను ఆన్లైన్ లో రెండు రోజులలోపు పూర్తి స్థాయిలో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా పలు దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి తహసిల్దార్లు ప్రస్తావించిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేస్తూ,వాటిని ఏ మాడ్యూల్ లో పరిష్కరించవచ్చు అనే అంశాలపై అవగాహన కల్పించారు.కలెక్టర్ వెంట కమ్మర్పల్లి తహసిల్దార్ ప్రసాద్,ఆర్మూర్ తహసిల్దార్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలను గమనించి,రైస్ మిల్లులకు వెంటదివెంట తరలించాలని అధికారులకు సూచించారు.కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని,తేమ శాతానికి లోబడిన ధాన్యాన్ని రైతులు కేంద్రానికి తెచ్చిన వెంటనే తూకం వేయించి లారీలలో లోడ్ చేసి మిల్లలకు పంపాలన్నారు.మిల్లుల వద్ద సకాలంలో ధాన్యం అన్ లోడ్ జరిగేలా పర్యవేక్షణ జరపాలని,ట్రక్ షీట్లను ఎప్పటికప్పుడు తెప్పించుకుని ఓ.పీ.ఎం.ఎస్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.బిల్లుల చెల్లింపుల విషయంలో జాప్యానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిపై రాజకీయకక్ష సాధింపు చర్యలు సరికాదు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 20 : ప్రజల అంశాలపై ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేయ డం రాజ్యాంగ విరుద్ధం. ఇది ప్రజాపాలన కాదు, ప్రతీకార పాలన ఫార్ములా ఈ కేసు ప్రభుత్వ కక్ష్యపూరిత ధోరణికి ఉదాహరణ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచిన కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్న ముఖ్యమంత్రి. అక్రమ కేసులతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.

## జిల్లా బాలల పరిరక్షణ విభాగం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం నిర్వాణ






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 20(నేటి శుభోదయ): గురువారం స్థానిక రామకృష్ణ మట్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా




విచ్చేసిన సిసిఎస్ ఏసిపి నాగేంద్ర చారి మాట్లాడుతూ జీవించే హక్కు,అభివృద్ధి చెందే హక్కు,రక్షణ పొందే హక్కు,పాల్గొనే హక్కులను అందరూ కూడా రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని,ఈ రోజులలో పిల్లలపై జరుగుతున్న అరాచకాలు చాలా జరుగుతున్నాయని పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్నారని,గురి అవుతుంది తెలిపారు.కావున వీటన్నింటినీ




నిరోధించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఎస్కే రసూల్ బి మాట్లాడుతూ పిల్లలు ఎలాంటి వివక్షతలు గురికాకుండా వారి సమగ్ర అభివృద్ధికి బాటలు వేయాలని పేర్కొనడం జరిగింది.పిల్లల హక్కులను రక్షించే బాధ్యత మనందరి పైన ఉందని ఈ సందర్భంగా కోరారు.డాక్టర్ రవి కిరణ్ మాట్లాడుతూ పిల్లలు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని ఎలాంటి సమస్యలు ఎదురైనా దీటుగా ఎదిరించి విజయం సాధించాలని కోరారు.అనంతరం వివిధ ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.సాంస్కృత కార్యక్రమాలు అలరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ అశ్విని,సి డబ్ల్యు సి సభ్యులు రాజేంద్రప్రసాద్,జేజే బి మెంబర్ శ్రీలత,డిసిపిఓ చైతన్యకుమార్,రిటైర్డ్ మాస్టర్ దారం గంగాధర్,జి సి డి ఓ భాగ్యలక్ష్మి,ఇందూరు యువత అసోసియేషన్ అధ్యక్షుడు సాయి బాబు,డి సి పి యు చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### అధికారులు ప్రతీ రోజు కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలి



ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుకు రసీదు ఇవ్వాలి..పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు...కొల్లాపూర్/ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 20 (నేటి శుభోదయ) ...ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తేమ శాతం పేరుతో రైతులను



ఇబ్బంది పెట్టవద్దని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. కుడికిల్ల, నార్లాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ప్రారంభించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను మంత్రి జూపల్లి ఆదేశించారు. నిబంధనల ప్రకారం తేమ శాతం ఉంటే నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వెంటనే కొనుగోళ్లు చేయాలని చెప్పారు. సంబంధిత అధికారులు ప్రతీ రోజు సెంటర్లను పరిశీలిస్తూ ఎక్కడ జాప్యం చేయకుండా కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతుల అకౌంట్లోకి డబ్బులు జమ అయ్యేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని విక్రయించిన వెంటనే రైతులకు రసీదు ఇవ్వాలని, ధాన్యం కొనుగోలు తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని ఎలాంటి సమస్యలున్నా నిర్వాహకులు, అధికారులు చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. రైతులందరూ తమ ధాన్యాన్ని దళారులకు కాకుండా, కొనుగోలు కేంద్రాల్లోనే క్రయవిక్రయాలు జరపాలన్నారు.

## జనం సమస్యలు తెలుసుకునేందుకే జాగృతి జనం బాట....




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 20 : జాగృతి జనం బాటలో భాగంగా ఈరోజు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లో పర్యటించారు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. షాద్ నగర్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని కవిత సందర్శించారు. ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.... షాద్నగర్ పట్టణంలో వంద పడకల హాస్పిటల్ నిర్మాణం పూర్తయినా కూడా ఇంకా పాత బిల్డింగ్ నుంచి కొత్త బిల్డింగ్ కి మార్చలేదన్నారు. ఇప్పుడున్న భవనం శిథిలావస్థకు చేరిందని అత్యంత త్వరలో కొత్త భవనానికి ఆసుపత్రి సేవలు మార్చాలని, వసతులతో పాటు సిబ్బందిని అవసరమైన మేరకు సమకూర్చాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సమస్యల పట్ల అవగాహన కోసమే జాగృతి జనం బాట చేపట్టామన్నారు. ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను తెలుసుకొని వాటిలో క్లిష్టమైన సమస్యలను ఎన్నుకొని వాటిపై జాగృతి ఉద్యమం చేస్తుందన్నారు.

# రాజశేఖర్ హంతకులకు జీవిత ఖైదు తప్పదు

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ తదితర అధికారుల బృందం
- రాజశేఖర్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ. 4.12 లక్షల చెక్కు అందజేత
- ఇలాంటి నరహంతకులను ఎట్టి పరిస్థితిలో వదిలిపెట్టం
- ఎల్లంపల్లి సంఘటనను ముఖ్యమంత్రిని స్థితికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం
- హైదరాబాద్ లో ఎర్ర రాజశేఖర్ కుటుంబానికి రూ.50 లక్షల విలువైన డబల్ బెడ్ రూమ్ ఇస్తాం
- బాధిత కుటుంబానికి ఐదు ఎకరాల భూమిని ఇస్తాం
- రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, ఆడియో సరిత, ఏసిపి లక్ష్మీనారాయణ తదితరులు
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో కదిలిన ప్రభుత్వ యంత్రాంగం
- సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు నియోజకవర్గ దళితుల తరఫున కృతజ్ఞతలు తెలిపిన "జాంగారి రవి"




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ నవంబర్ 20 : ఎల్లంపల్లి గ్రామ దళితుడు ఎర్ర రాజశేఖర్ ను అత్యంత ఘోరంగా హత్య చేసిన హంతకులకు భవిష్యత్తులో జీవిత ఖైదు ఎట్టి పరిస్థితుల్లో తప్పదని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామాన్ని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ అదేవిధంగా షాద్ నగర్ ఆర్డిఓ సరిత, ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్ తదితర బృందం సభ్యులు రాజశేఖర్ కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. గ్రామానికి వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాజశేఖర్ భార్య ఎర్రవాణి, తండ్రి మల్లేష్ చేతులకు రూ 4.12 లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇంత ఘోరమైన సంఘటన జరగడం సభ్య సమాజం తల దించుకోవాలని ఆయన అన్నారు. ప్రేమించిన పాపానికి అతని అన్నను పాషవితంగా హత్య చేయడం ఇది ప్రపంచంలో ఎవరు కనివిని ఎరుగలేదని ఇంతటి అవమానకరమైన ఘటన మరొకటి లేదని చైర్మన్ బక్కి వెంకటయ్య మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత ఘోరంగా హత్య చేసి దహనం చేయడం వల్ల ఈ సంఘటన తెలిసి ఎంతో హృదయ విదారకంగా తన గుండెలు బరువెక్కాయని అన్నారు. సమాజంలో మానవతావాదులు మేధావులు విజ్ఞులు ప్రజాసంఘాలు మీడియా ప్రతినిధులు ప్రతి ఒక్కరు ఈ ఘటనలను ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామానికి వచ్చి రాజశేఖర్ కుటుంబ పరిస్థితిని చూస్తే తనకు ఎంతో బాధ కలుగుతుందని ఇంత దౌర్భాగ్య పరిస్థితిలో ఈ కుటుంబం ఉండడం చూస్తే దళితులు ఎంత దిగజారిన బతుకులు బతుకుతున్నారు తనకు అర్థమవుతుందని అన్నారు. రాజశేఖర్ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా హైదరాబాద్ లో అవసరమైతే 50 లక్షల విలువైన డబుల్ బెడ్ రూమ్ ఇల్లును అందజేస్తామని, అదేవిధంగా ఐదు ఎకరాల భూమిని అందజేస్తామని, ఆర్థికంగా ఉద్యోగపరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పరువు హత్యలు అలాంటి సంఘటనలు కొన్ని జరుగుతున్నాయని ఇది బాధాకరమని స్వతంత్రం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్న ఇంకా ఇలాంటి జాడ్యం కనిపించడం బాధాకరమన్నారు.

### అధికారులరా భద్రత కల్పించండి

గ్రామంలో ఇంత పేదరికం అనుభవిస్తున్న రాజశేఖర్ కుటుంబానికి అధికారులు అండగా నిలబడాలని జిల్లా కలెక్టర్ అదేవిధంగా పోలీస్ శాఖలను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. హైదరాబాద్ రాజధానికి ఇంత చెరువులో ఉన్న ఈ గ్రామాల్లో పరిస్థితి చూస్తుంటే ఆవేదన కలుగుతుందని ఇలాంటివారికి ప్రభుత్వ సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందుతాయని చైర్మన్ హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ గ్రామంలో వారికి నిందితుల నుండి పూర్తి భద్రత కల్పించాలని సూచించారు. రాజశేఖర్ ను హత్య చేసిన నిందితులను ప్రభుత్వం వదిలిపెట్టబోదని ముఖ్య మంత్రితో మాట్లాడి వారికి యవజీవ కరాగర శిక్ష పడేవిధంగా పూర్తిస్థాయిలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వం తరఫున ప్రత్యేకంగా స్పందించినందుకు కమిషన్ చైర్మన్ వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే శంకర్ గురువారం గ్రామాన్ని సందర్శించి అధికార యంత్రంగానికి తగు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఎస్ఎస్సి కమిషన్ సభ్యులు గ్రామానికి రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం నాయకులు జాంగారి రవి ఎమ్మెల్యేకు నియోజకవర్గ దళితుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు




నాయక్, అడిషనల్ కలెక్టర్ చంద్ర రెడ్డి, అడిషనల్ డీసీపీ పూర్ణ చందర్, ఎస్సీ డిడి రామ రావు,ఏసీపీ లక్ష్మి నారాయణ,ఆర్డీవో సరిత, ఎంఆర్వో నాగయ్య, ఎస్సి డిడి రామరావు, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు రాంబల్ నాయక్, సీఐ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ సీనియర్ నేత బాధే పల్లి సిద్దార్థ, కాంగ్రెస్ పార్టీ ఎస్సి తాలూక యువ నేత జాంగారి రవి, ఎస్సి సెల్ సీనియర్ నేత ఎరోళ్ళ జగన్, టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు సింగపాగ అనిల్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, ఎల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భవాని మల్లేష్, గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షుడు వేణు గోపాల్, రవి,పాల్గొన్నారు..

# బాధితులకు సత్వరన్యాయం అందించాలి

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి బాధితులకు సత్వర న్యాయం అందించాలి.. పార్లమెంట్ సభ్యులు మల్లు రవి...




నాగర్ కర్నూల్/ ఉమ్మడి జిల్లా బ్యూరో నవంబర్ 20 ( నేటి శు భోదయం): ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితుల కేసులు సత్వరమే పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సూచించారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ,%ూజ= 1955 ఔూూ ాూచ్%, 1989 అమలుపై సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చైర్మన్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, శాసనమండలి సభ్యులు కుచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,సమక్షంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఎంక్వైరీ వేగంగా పూర్తి చేసి ఛార్జ్ షీట్ వేస్తే, బాధితులకు న్యాయంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం వెంటనే అందజేసి, పేద ప్రజలకు సరైన అవగాహన కల్పించి ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి కృషి చేయాలని పార్లమెంట్ సభ్యులు అధికారులకు సూచించారు. అన్ని సంక్షేమ పథకాలలో ఎస్సీ ఎస్టీ లకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎస్సీ ఎస్టీ యువతకు స్వయం ఉపాధి పథకాలను వినియోగించుకునేలా ప్రోత్సహించాలని, అందుకు ప్రత్యేక




కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, పరిహారంగా బాధితులకు రూ.25వేలు చెల్లించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆధికారులను ఆదేశించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు బాధితులకు ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు అయిన వెంటనే రూ.25వేల పరిహారం చెల్లించి, చార్జ్షీటు దాఖలు అయ్యాక 50 శాతం, కేసు పూర్తి అయ్యాక మిగతా మొత్తం చెల్లించేలా చూడాలన్నారు. శాసనమండలి సభ్యులు కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ డివిజన్ పరిధిలోని భూ సంబంధిత తగల విషయంపై కమిటీ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే సమస్యలను పరిష్కరించి ఎస్సీలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని పోలీసులు రెవిన్యూ శాఖ అధికారులకు ఆయన సూచించారు. ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆయ నియోజకవర్గాల పరిధిలోని ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన వివరాలు భూతగాదాలు బాధితుల నష్టపరిహారం సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సలహాలు సూచనలను ఎస్సీ ఎస్టీ కమిటీకి తెలిపారు.ఎస్సీ ఎస్టీలకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా తెలిపారు.

ఎస్సీ, ఎస్టీల కేసుల సత్వర పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి,

నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికి 234 ఎస్సీ, ఎస్టీ ఫిర్యాదులు అందగా అందులో 219 కేసులు అట్రాసిటీ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వివరించారు. వాటిలో 170 కేసులకు చార్జ్షీటు వేయడం దాఖలు అయ్యిందని, ఇప్పటివరకు 219 కేసులకు పరిహారం మంజూరు చేయడం జరిగిందని,19 కేసులు పెండింగ్లో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.మిగతా కేసులకు త్వరగా చార్జ్షీటు వేసే విధంగా చూడాలని పోలీసుశాఖను సూచించారు. పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేసి బాధితులకు న్యాయం జరిగే లా చూడాలన్నారు.ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన నష్టపరిహారం న్యాయపరమైన సమస్యలను వేగవంతంగా పరిష్కరించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.మిగతా కేసులకు త్వరగా చార్జ్షీటు వేసే విధంగా చూడాలని పోలీసుశాఖను సూచించారు. అదేవిధంగా రెవెన్యూ, పోలీసుశాఖ సిబ్బంది గ్రామాల్లో సివిల్ రైట్స్ దినం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ హక్కులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అందుకు సంబంధించి నివేదికను జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖకు అందచేయాలని సూచించారు. అంటరానితనం, షెడ్యూల్ కులాలు, జాతుల వారిపై దాడులు నివారించేందుకు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో కాంపోనెంట్ కింద విడుదలైన నిధులు, వివరాలను ఆయా శాఖల అధికారులు మానిటరింగ్ కమిటీకి వివరించారు. ప్రతి విభాగం తన పనితీరు నివేదికను సమర్పించగా, కమిటీ సభ్యులు వాటిపై ప్రశ్నలు అడిగి, అవసరమైన సూచనలు, అందించారు. ఎస్సీ, ఎస్టీ సభ్యులు, మాట్లాడుతూ పారదర్శకత, బాధ్యతాయుత సమర్పణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అన్ని శాఖలు మరింతగా సమన్వయం చేసుకోవాలని కమిటీ సూచించింది. సమావేశంలో పాల్గొన్న ప్రతి సభ్యుడు తమ సలహాలు, అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవ సహాయం అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి బుర్రి శ్రీనివాసులు, ఎస్సీ, ఎస్టీ కులాల నుండి ప్రాతినిధ్యం సభ్యులు, ఎల్లపోగు వెంకటస్వామి, చినగల్లా పరశురాం, గుమ్మకొండ రాములు, వెల్టూరి రెణయ్య, కె. చందర్, రెడ్యా, ఆర్డీవోలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి,మెంబర్ సెక్రెటరీ ఉమాపతి, అధికారిక కమిటీ సభ్యులు పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు , జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా హెల్త్ సర్వే....

## హాయ్ బాగున్నారా ఇంట్లో ఎంతమంది ఉన్నారు.. ఆశా కార్యకర్త జ్యోతి...



వి.ఆర్.పురం,నవంబర్20(నేటి శుభోదయ ప్రతినిధి): ఇంటింటా హెల్త్ సర్వే,హాయ్ బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఇంట్లో అందరూ బాగున్నారా,ఎంతమంది ఉన్నారు.ఒంటిపై ఏమైనా తెల్లని మచ్చలు ఉన్నాయా!వచ్చాయా. మీ ఆరోగ్యం మీచేతుల్లోనే ఉందని,ఆశా కార్యకర్త జ్యోతి, వివరించారు.గురువారం రేఖపల్లి పి.హెచ్.సి మెడికల్ అధికారిని పర్యవేక్షణలోఈసర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు.ఇంట్లో ఎవరికైనా బి.పి,షుగర్,ఉన్నాయా! అంటూ పలకరిస్తూ అన్నీ ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు.24 గంటలు రేఖపల్లి ప్రభుత్వం వైద్య సేలలో విధులు నిర్వహిస్తున్నామని ఏమైనా అవసరం ఉంటే సంప్రధించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఇంట్లో ఎంతమంది ఉన్నారని ఇంటి గోడపై నేటి వివరాలు రాశారు.మీకు ఏమైనా హెల్త్ పరమైన సమస్యలు ఉంటే రేఖపల్లి వైద్యశాలకు రావాలని సూచించారు.24 గంటలు వైద్య సిబ్బంది. డాక్టర్లు అందుబాటులో ఉంటారని చెప్పారు.

# టీఎస్ యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక




నేలకొండపల్లి, నేటి శుభోదయ : టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన మహాసభలో మండల ఆఫీస్ బేరర్స్ ను ఎన్నుకున్నారు. అధ్యక్షురాలు గా జె.జ్యోతి, ప్రధాన కార్యదర్శి టి.గురవయ్య, ఉపాధ్యాక్షులు గా విజయ్కుమార్, కె.వెంకటరమణ, కోశాధికారిగా టి.కోటేశ్వరరావు, కార్యదర్శులుగా వి.మురళీ, డి.అరుణ, బీ.ప్రతిమ, బీ.శ్రీనివాసరావు, షరీఫ్. ఎస్.నాగార్జున, మండల అడిటర్గా చిన్న మౌలాలి, కన్వీనర్ గా ఎస్.కె.నవాబ్సాహెబ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరంజరిగిన సమావేశంలో పలు తీర్మానాలను అమోదించారు. ఈ నెల 30 న కల్లూరు లో జరిగే జిల్లా విస్తుత స్థాయి సమావేశం ను విజయవంతం చేయాలని నూతన కార్యవర్గం పిలుపునిచ్చారు.

# మధ్యాహ్న భోజన తనిఖీ





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 20(నేటి శుభోదయ): గురువారం రోజున జిల్లా ఆహార భద్రత అధికారిణి లు టి.సునీత, జి.నవిత యెడపల్లి మండలం,జానకంపేట లోని ప్రధానమంత్రి శ్రీ జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్లలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీచేశారు.తనిఖీ సమయంలో వంట వారికి సరైన పరిశుభ్రత,వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని,ఆహార ముడి పదార్థాల కొనుగోలు బిల్లులను కలిగి ఉండాలనీ ఎం డి ఎం ఏజెన్సీ వారికి సూచనలు ఇవ్వడం జరిగింది.నాసి రకము ముడిపదార్థాలను ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని ఎండిఎం ఏజెన్సీ వారిని హెచ్చరించడం జరిగిందని జిల్లా ఆహార భద్రతా అధికారులు తెలిపారు.

## కర్కనాగరాజు దంపతులకు 15వ వివాహా శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి నవంబర్ 20, 2025.: కూకట్పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టి. యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు తన 15వ వివాహా మహోత్సవాన్ని పురస్కరించుకొని తన నివాసంలో సత్యనారాయణ వ్రతం, లక్ష్మి గణపతి హెూమం, మరియు శివాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండిరమేష్ గారు, జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మడి ప్రేమ్ కుమార్ గారు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్, కూకట్పల్లి మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కుల వెంగలరావు, మూసాపేట్ మాజీ కౌన్సిలర్ రామారం శ్రీశైలం గౌడ్, ముఖ్య అతిధులుగా విచ్చేసి దంపతుల ఇద్దరికీ శాలువాతో సత్కరించి పూలమాల పుష్ప గుచ్ఛం తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మూసాపేట్ మాజీ కార్పొరేటర్ బాబురావు, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, అప్పలరాజు, ప్రమోదు కుమార్,హెచ్.ఏ.ఎల్ కు చెందిన ట్రేడ్ యూనియన్ నాయకులు హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, హానరబుల్ ప్రెసిడెంట్ విజయ్ ప్రసాద్,గణేష్, రాంచందర్,కూతాడి కృష్ణా, నాగార్జున, వెంకటేష్,అంజీగౌడ్, కేబుల్ శ్రీనివాస్,జిల్లా గోపాల్, అంబటి శ్రీనివాస్, పంచ షీలా శ్రీనివాస్, వెంకటేష్, కోడిచర్ల అశోక్, వెంక్కన్న డాన్,దన్నారం వెంకటరమణ,శ్రీనివాస్ కాట్రాజ్, భరత్, క్రాంతి, జానకిరావు, వివిధ పార్టీలకు చెందన నాయకులు,ట్రేడ్ యూనియన్ నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్ని దంపతులకు వివాహా శుభాకాంక్షలు తెలిపారు





# ఇందిరమ్మ తో సొంతింటి కల నెరవేరుతుంది

## కాంగ్రెస్ సేవాదల్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ నాగరాజు



నేలకొండపల్లి, నేటి శుభోదయ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం తో సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు పేర్కొన్నారు. మండలం లోని మంగాపురంతండా గ్రామంలో ఇందిరమ్మ గృహా ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. గత పదేళ్ల లో ఒక్క ఇంటిని కూడ ఇవ్వకుండా గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. కానీ తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. పేదలు ప్రభుత్వం కు రుణపడి ఉంటారని అన్నారు. గృహా ప్రవేశం సందర్భంగా లబ్ధిదారుల ఆనందం కళ్లలో చూసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్నా నాయక్, సునీల్ నాయక్, హరి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పదంగా నూతన మద్యం దుకాణాల నిర్మాణం

## నిబంధనలకు విరుద్ధంగా తెర వెనుక ఆబ్కారీ శాఖ వ్యూహం బఫర్ జోన్ లో అనుమతి లేకుండానే నిర్మాణాలు ఎస్సారెస్పీ కాలువ కబ్జా,పట్టించుకోని ఇరిగేషన్ డిఈ



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలంలో మద్యం దుకాణాల వ్యవహారం వివాదాస్పదంగా మారుతుంది. నూతనంగా మద్యం దుకాణాలను దక్కించుకున్న వ్యాపారులు గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న మద్యం దుకాణాలలో కాదని ఇతరత్రా ప్రాంతాల్లో కొత్తగా మద్యం దుకాణాల నిర్మాణాలను చేపడుతున్నారని జరుగుతున్న ప్రచారం ఈ వివాదానికి బలం చేకూర్చుతుంది.మండల కేంద్రంలో ఎస్సార్ఎస్పీ కాలువకి ఆనుకుని చేపడుతున్న నూతన భవన సముదాయం నిర్మాణం దీనికి మరింత ఆధ్యం పోసింది.ఈ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని,ఇది అక్రమ నిర్మాణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



### వంత పాడుతున్న ఇరిగేషన్ డిఈ..?

భవిష్యత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన నీటి పారుదల శాఖ(ఇరిగేషన్) అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంతోనే బఫర్ జోన్ లో నిర్మాణాలు జరుగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇది అక్రమంగా చేపట్టిన నిర్మాణమని పలువురు నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరే కనీస స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా ఎస్సారెస్పీ కాలువకు 42 మీటర్ల లోపు నిర్మాణం జరుగుతున్నా ఉన్నతాధికారులకి సమాచారం ఇచ్చి చర్యలు తీసుకోవాల్సిన ఓ నీటిపారుదల శాఖ డిఈ పెద్ద ఎత్తున అమ్యామ్యాలు తీసుకుని అనుమతి లేని నిర్మాణాలకు వంత పాడుతున్నారని బాహాటంగానే గుసగుసలాడుతున్నారు.అధికార పార్టీ నేతలను మచ్చిక చేసుకోవడానికి వారి ఆదేశాలను తూచా పాటిస్తూ రూల్స్ కి విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లుగా వినికిడి.

### తెర వెనుక ఎక్సైజ్ అధికారుల వ్యూహం

మద్యం దుకాణాల ఏర్పాటుకి గతంలో భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది.రాష్ట్రీయ రహదారుల పై మద్యం దుకాణాలను ఏర్పాటు చేయాలంటే 200 మీటర్లు పైగా వ్యత్యాసం ఉండాలని ఆదేశాలను జారీ చేసింది.కానీ తిరుమలాయపాలెం మండలంలో నూతన మద్యం దుకాణాల నిర్మాణం అంటూ చేపడుతున్న భవన నిర్మాణాలకు రాష్ట్ర రహదారి నుండి కనీసం 150 మీటర్ల దూరం కూడా లేదని సమాచారం.రాజు తలచుకుంటే దెబ్బలకి కొదువ అన్నట్లుగా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు నిబంధనలకు తూట్లు పొడిచి తిరకాసు మెలికలు పెడుతూ వ్యత్యాస దూరం ఎక్కువగా వచ్చేలా తెర వెనుక వ్యూహ రచన చేస్తున్నట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం.ఏది ఏమైనాప్పటికి రాబోయే కొత్త సంవత్సరంలో ప్రారంభించనున్న మద్యం దుకాణాలను ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాత దుకాణాల్లోనే కొనసాగిస్తే తప్పా ఈ వివాదం ముగిసేలా లేదు.

# సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్..!

## సమస్యలపై నిర్లక్ష్యం తగదు ..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 20(నేటి శుభోదయ): ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, అధికారుల స్థాయిలోనే సమస్య పరిష్కారం కావాలని సూచించారు.

### ప్రజాదర్బార్ కు 35 అర్జీలు..!



ఎమ్మెల్యే జూలకంటి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా దర్బార్ లో వివిధ సమస్యలపై ప్రజలు 35 అర్జీలు అందించారు. వీటిల్లో దాదాపు ఎక్కువ శాతం వైసీపీ హయంలో జరిగిన భూకబ్జాలు, భూముల మాఫియా, స్థల వివాదాలు, కొత్త పింఛన్లు అందించాలని, ఇంటి ముందు బజారు ఆక్రమణ చేసుకొని బెదిరిస్తున్నారని వంటి పలు అంశాలపై కక్షిదారులు అర్జీల రూపంలో ఫిర్యాదులు అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచించారు. తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 20(నేటి శుభోదయ): 2025-26 టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా... గురువారం టీఎన్జీవో ఆర్మూర్,ఎస్సారెస్పీ,భీంగల్ యూనిట్ ఆధ్వర్యంలో,సదరు యూనిట్ అధ్యక్ష కార్యదర్శుల అధ్యక్షతన,పైన తెలిపిన యూనిట్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాశెట్టి సుమన్ కుమార్, నేతికుంట శేఖర్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం టీఎన్జీవో సభ్యత్వాన్ని ఉద్యోగులకు అందజేసి,జిల్లా అధ్యక్షులు సుమన్ కుమార్ మాట్లాడుతూ... టిఎన్జీవో సంఘ ఆవిర్భావము, ప్రాముఖ్యతను సవివరంగా తెలియజేసి,ప్రతి ప్రాథమిక సభ్యుడు శాలువాలు,పూల బొకేలతో కాకుండా,సమస్యల అర్జీలతో టీఎన్జీవో కార్యాలయానికి రావాలని తెలియజేస్తూ... సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా తేదీ:22.11.2025 (శనివారం)జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం.హుస్సేని(ముజీబ్) విచ్చేస్తున్నందున,అన్ని శాఖల ఉద్యోగులు,టీఎన్జీవో నాయకులు,అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, మహిళా ఉద్యోగ సోదరీమణులు,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ విచ్చేసి టీఎన్జీవో మెగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు టిఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు అతీక్ అహ్మద్,సంయుక్త కార్యదర్శి విశాల్ రెడ్డి,వెల్ఫేర్ శాఖ జిల్లా అధ్యక్షులు సురేష్,టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్,టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు శశికాంత్ రెడ్డి,విశాల్ ఎస్సారెస్పీ యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు ప్రవీణ్ రాజ్,సాయి కృష్ణ,భీంగల్ యూనిట్ అధ్యక్షులు సృజన్ కుమార్ వివిధ శాఖల ఉద్యోగులు హాజరై టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.




# ప్రకృతి వ్యవసాయంతో సాగు బాగు..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి





మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 20(నేటి శుభోదయ): ప్రకృతి వ్యవసాయంతో సాగు బాగుంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని కాకానివారిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కోదాటి వరప్రసాద్ రావు, డాక్టర్ సరళాదేవి లకు సంబంధించిన పండ్ల తోటలను గురువారం ఆయన పరిశీలించారు. ప్రకృతి సేద్యంలో వారు అవలంబిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ ప్రకృతి సేద్యం వైపు మరలిన నాడే అధిక దిగుబడులు సాధ్యపడతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కారంపూడి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆవులను రోడ్డుల మీదకు వదిలితే 5000 రూపాయల వరకు జరిమానా



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 20(నేటి శుభోదయ): మాచర్ల పురపాలక సంఘ పరధిలో గల వీధులలో ముఖ్య కూడలి ప్రాంతములలో మరియు మెయిన్ రోడ్ ల యందు ఆవులు మరియు వాటి పిల్లలు విచ్చలవిడిగా తిరుగుచూ పిల్లలను,పెద్దలను పోడుచుట, గాయపర చుచున్నవి. మరియు రోడ్ల పై వాహనములు వెళ్ళునప్పుడు ట్రాఫిక్ .కు అంతరాయము కలుగుచున్నది. సదరు విషయమై ఆవుల యజమానులకు వారి ఆవులను ఇంటి వద్దనే కట్టివేయ వలసినిదిగా తెలియజేయడమైనది. అట్లు చేయకుండా రోడ్ల పై ఎక్కడ పడితే అక్కడ వదిలి వేసిన యెడల వాటిని పురపాలక సంఘం వారు బందెల దొడ్డికి తరలించెదరనీ తెలియజేయడమైనది. కావున తేది:24-11-2025 నాటికి ఆవుల యజమానులు అందరూ వీధులలో వదిలిన ఆవులను తీసుకునివెళ్ళి ఇంటివద్ద కట్టి వేసుకొనవలెను. లేని యెడల భారీగా జరిమానా రు5000/- వరకు విధించబడునని తెలియజేయడమైనది జరిమానా చెల్లించని యెడల ఆవులను సుదూర ప్రాంతములలో ఉన్న గోశాలకు తరలించబడును.

# 20 కోట్ల సి ఆర్ ఆర్ 2025-26 నిధులు మంజురు చేయాలని మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేసిన

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### తూంపల్లి,పాకాల గ్రామాల మధ్య బ్రిడ్జి కొరకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 20(నేటి శుభోదయ): 20 కోట్ల సి ఆర్ ఆర్ 2025-26 నిధులు మంజురు చేయాలనీ మంత్రి సీతక్కకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి వినతిపత్రం అందజేశారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం170 గ్రామపంచాయతీలు,ఏడు మండలాలు ఉన్నాయని,నిజామాబాద్ జిల్లాలో అతిపెద్ద విస్తీర్ణం,రోడ్లను కలిగి ఉందని అన్నారు.గరిష్టంగా ఎస్సీ,ఎస్టీ నివాసాలు తండాలకు శాశ్వత బి టీ రోడ్డు లేవని,సరైన రోడ్డు లేకపోవడంతో రవాణాకు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఇటీవల భారీ వర్షాల కారణంగా గరిష్ట సంఖ్యలో మట్టి ఉపరితల రోడ్డులు దెబ్బతిన్నాయని అన్నారు.అందుకోసం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సి ఆర్ ఆర్ 2025-26 గ్రాంట్ కింద పరిపాలన అనుమతి కోసం15 పనుల కొరకు 20 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కూడిన పనులను చేయటానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కనీ కోరారు.మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి,త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.సిరికొండ మండలం పాకాల గ్రామానికి చెందిన మాలవత్ పూర్ణ తండ్రి ఇటీవల మరణించడం జరిగింది.ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ లు మాలవత్ పూర్ణను,వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంతకుముందు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రరేకులపల్లి భూపతిరెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క కు తూంపల్లి,పాకాల గ్రామానికి వెళ్లి రహదారికి బ్రిడ్జ్ కావాలని,బ్రిడ్జ్ కు కావలసిన విధులు మంజూరు చేయాలని కోరారు.వర్షాకాలంలో తూంపల్లి,పాకాల గ్రామాల మధ్య రాకపోకలు ఇబ్బందిగా ఉన్నాయని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## హిడ్మా, భార్య రాజే పూవర్తిలో అంత్యక్రియలు పూర్తి

### విషాద ఛాయలు నెలకొన్న పువర్తి గ్రామం

### అంత్యక్రియలకు అశేషంగా హాజరైన ప్రజలు

### 50 ఇళ్లకు పైగా తాళాలు

### రోదనల తో మారుమోగిన పువర్తి గ్రామం

### హిడ్మా మృతి పట్ల కుటుంబ సభ్యుల కన్నీరు మున్నేరు




ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్



మడివి. హిడ్మా, అతని భార్య రాజే తో పాటు మరో నలుగురు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం మారేడుమిల్లి అటవీ




ప్రాంతంలో మంగళవారం ఎదురుకాల్పుల్లో మృతి చెందిన సంగతి పాఠకులకు విదితమే. రంపచోడవరంలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం హిడ్మా స్వగ్రామమైన ఛత్తీస్గడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా పువర్తి గ్రామంలోని సిఆర్పిఎఫ్ క్యాంపుకు గురువారంమృతదేహాలను తరలించారు. హిడ్మా,అతనిభార్య రాజే మృతి చెందటం తో పూవర్తిలో విషాదఛాయల అలముకున్నాయి.




గ్రామంలో50 ఇళ్లకు పైగానే తాళాలు వేశారు. సిఆర్పిఎఫ్ క్యాంపులో ఉన్న మృతదేహాలను తమ ఇళ్లకు తీసుకువెళ్లారు.హిడ్మా లేవడానికి ఓపిక లేని హిడ్మా తల్లి కన్నీరు మున్నీరుగా విలపించింది. పూవర్తి బంధువుల రోదనలతో మిన్నంటి పోయాయి. 50 పైగా ఇళ్ళు ఉన్న పూవర్తి గ్రామంలో 80 మంది పైగా యువకులను మావోయిస్టులుగా హిడ్మా మార్చి వేశాడు. గురువారం సాయంత్రం కన్నీటి వీడ్కోలు తో హిడ్మా, రాజే ల అంత్యక్రియలు జరిగాయి. అంత్య క్రియలు జరగటంతో గురువారంతో హిడ్మా శకం పూర్తి అయిందని చెప్పవచ్చు.

## రెవిన్యూ సహాయకులు సమస్యలు పరిష్కరించాలని...

### రెవిన్యూ అధికారి సరస్వతీ కి వినతిపత్రం సమర్పించిన... - వి.ఆర్.ఏ.లు...



వి.ఆర్.పురం,నవంబర్20(నేటి శుభోదయ ప్రతినిధి): ఎంతోకాలంగా రెవిన్యూ డిపార్ట్మెంట్ లో సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న వి.ఆర్.ఏ,సమస్యలు పరిష్కరించాలని, స్థానిక తహశీల్దార్ సరస్వతీ కి వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేశారు.వారు మాట్లాడుతూ గ్రామ రెవిన్యూ సహాయకులకు,ఫే స్కెల్ అమలు చేయాలని కోరారు.డి. ఏ.ను జీతంతో కలిపి చెల్లించాలని సూచించారు. నామినీలుగా పని చేస్తున్నవారికి వి.ఆర్.ఏ,గా గుర్తించాలని కోరారు.అర్హులైన వారందరికీ పదోన్నతులు కాల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిస్కరిస్తా మని చెప్పారని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా వి.ఆర్.ఏ.ల సమస్యలు పరిస్కారానికి నోచుకోలేదని,వెంటనే కనికరించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో మాచర్ల ప్రసాద్,పెదపేట్ల సీతారాములు,బడుగుల పొట్టయ్య,బియ్యన శ్రీనివాసరావు, మేడిపల్లి పోషిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో సాగు బాగు ఎమ్మెల్యే జూలకంటి



నేటి శుభోదయ 20 నవంబర్ జిల్లా కారంపూడి : ప్రకృతి వ్యవసాయంతో సాగు బాగుంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభిప్రాయపడ్డారు. కారంపూడి మండల పరిధిలోని కాకానివారిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కోదాటి వరప్రసాద్ రావు, డాక్టర్ సరళాదేవి లకు సంబంధించిన పండ్ల తోటలను గురువారం ఆయన పరిశీలించారు. ప్రకృతి సేద్యంలో వారు అవలంబిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ ప్రకృతి సేద్యం వైపు మరలిన నాడే అధిక దిగుబడులు సాధ్యపడతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య,వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, బొల్లినేని శ్రీనివాసరావు, మునుగోటి సత్యం, కోదాటి ప్రభాకర్, సీతయ్య, కందిమల్ల లక్ష్మయ్య, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాను బాధ్యతగా వాడితే అందరికి మంచిది

### నిర్లక్ష్యంగా బాధ్యతరహిత్యంగా వాడితే చర్యలు తీసుకుంటాం -మంథని ఎస్ఐ రమేష్




మంథని, నవంబర్-20, నేటిశుభోదయ: మంథని పోలీస్ స్టేషన్ పరిధి పట్టణ ప్రజలు యువత సామాజిక మాధ్యమాల్లో బాధ్యతా రహిత ప్రవర్తనపై చట్టపరమైన చర్యలు తీసుకొంటాం అని ఎస్ఐ రమేష్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తేలా పోస్టులు, కామెంట్లు పెడుతున్నట్లు పోలీసులు దృష్టికి రావడం జరిగిందని, ఇటువంటి చర్యలు ప్రజల ప్రశాంత జీవనానికి, శాంతి, భద్రతలకు ప్రమాదకరమని శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం కలదు అని ఎస్ఐ తెలిపారు. ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసే సమాచారం నిజమా కాదా అని ధృవీకరించకుండా పంచుకోవడం, ఇతరులను ప్రేరేపించే వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు కారణమయ్యే వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అందరూ సోషల్ మీడియాను బాధ్యతగా ఉపయోగించాలని, ఏవైనా ప్రేరేపించే పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలో శాంతి, సహనం పాటిస్తూ ఒకరికొకరు గౌరవం ఇస్తూ ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్ ఐ రమేష్ స్పష్టం చేశారు.

## అలరాజు రాయబారం వికటించుటయే.. పల్నాటి యుద్ధానికి బీజం

### నాటి కళ్యాణపురం నేటి కారంపూడిలో

### పల్నాటి ఉత్సవాలలో నేడే రాయబారం



నేటి శుభోదయ 20 నవంబర్ పల్నాడు జిల్లా కారంపూడి : బ్రహ్మనాయుడు నేతృత్వంలో మాచర్లను పలిస్తున్న మలిదేవాదుల వనవాసం అనంతరం తన రాజ్యాం అప్పగించాలంటూ గురజాలను



పలిస్తున్న నలగామ రాజు వద్దకు అలరాజును రాయబారిగా పంపగా అది వికటించటంతోనే పల్నాటి యుద్ధానికి బీజం పడిందని చారిత్రిక కథనం. పల్నాటి విరాధనోత్సవలలో రెండవ రోజైన రాయబారం ఘట్టాన్ని గురువారం అత్యంత రసవత్తంగా నిర్వహిస్తారు. వీర్ల ఆలయంలో అలనాటి చారిత్రిక సన్నివేశాలు ఇతివృత్తంగా మాలిదేవాదులు కోడిపందెంలో ఓడిపోవుటతో ముందస్తుగా జరిగిన ఒప్పందం మేరకు బ్రహ్మనాయుడు, మలిదేవాదులు వారి అనుచరులు రాజ్యం వదిలి 7 సంవత్సరాలు వనవాసము పూర్తి చేసుకొని మేడిపి (నేడు ప్రకాశం జిల్లా )లో వుంటున్నారు. ఒప్పంద గడువు తిరి 6 నెలలు కావటంతో తమ రాజ్యాన్ని తిరిగి పొందెందుకుగాను ఆ సమయంలో నలగామరాజు అల్లుడు పేరిందేవి భర్త అలరాజు రాయబారం కోసం బ్రహ్మనాయుడు గురజాల పంపుతాడు. అలారాజును రాయబారం పంపే సమయంలో అతని తల్లి " చెల్లెమ్మ " బ్రహ్మనాయునితో ఇలా అంటుంది. వీరాగ్రేసులైన పెద బాలరాజును గాని నీ మానసపుత్రుడు పల్నాటి రాజ్య సర్వసైన్యధ్యక్షులు మాల కన్నమదాసు, నీ కుమారుడు బాలచంద్రున్ని కానీ పంపవచ్చుగా అని పేర్కొంటుంది. కోడి పందెములో గురజాల వారు చేసిన మోసమును దుర్మార్గును తెలిసి కూడా దర్మం, న్యాయం పేరిట మనలను ఓటమి అంగీకరించమన్నపుడు నిష్పక్షపాతంగా వ్యవహారించిన ధర్మమూర్తి అలరాజు అని బ్రహ్మనాయుడు కొనియాడతాడు. డతాడు. అలరాజుకు అంగరక్షకుడిగా పంపటమే కాకుండా మహిన్వితమైన తులసి మాలను ధరింపజేసీ పంపుతానని బ్రహ్మనాయుడు పేర్కొంటాడు. దీనితో అలరాజు రాయబారం వెళ్లేందుకు తల్లి అంగీకరిస్తుంది. ఈ క్రమములో వారు మార్గమధ్యలో కండ్లేరు దాటవలసివస్తుంది. ఆ మార్గంలో బాలచంద్రుడు అటుగా వస్తాడు. ఇరువురు ఏరు దాటు విషయంలో సరదాగా ఓ పందెం కాస్తారు. ఓడిన వారు నిలువు దోపిడీ గావించాలని షరతు. ఈ పందెంలో అలరాజు అలరాజు ఓడిపోవటంతో నిలువు దోపిడీగా అన్ని ఆభరణములతో పాటు బ్రహ్మనాయుడు దరింపజేసిన తులసి మాలను కూడా తీస్తాడు. అనంతరం అలంకరణ పూర్తి చేసుకున్న అలరాజు తులసిమాలను ధరించుట మర్చిపోయి గురజాలకు వెళ్తారు. గురజాల రాజ్య మంత్రిణి నాగమ్మ దౌత్యమునకు సహకరించపోగా సూదిమోపినంత నేల కూడా ఇవ్వమని పేర్కొనగా రాజు అయిన నలగామరాజు కోపోద్రేకమును అలరాజు పై వ్యక్తం చేస్తాడు. దీనితో సహనానికి విలువలేకుండా పోయింది పల్నాట రక్తము ఏరులై పరవలసిందే అంటూ అలరాజు యుద్ధ ప్రకటన చేస్తున్నాను. సిద్ధంకండి.. విజయమో.. వీరస్వర్గమో రణరంగంలో తేల్చుకుందాం అని తన సూర్య భేతాళామనే ఖడ్గమును తీసి విరావేశము ప్రదర్శిస్తారు. తిరుగు ప్రయాణ మార్గంమధ్యలో చర్లగుడిపాడు



సమీపాన మంత్రి నాయకురాలు నాగమ్మ కుతంత్రంతో తంబళ్లజీయర్ సహకారంతో అలరాజు పై విశాప్రయోగం చేయించి చంపిస్తుంది. దీనితో ఆగ్రహం వ్యక్తం చేసిన బ్రహ్మనాయుడు యుద్ధం ఆసన్నమైందని ప్రకటచేస్తారని చారిత్రక కథనం. అలనాటి కథా సన్నివేశాలను బ్రహ్మనాయుడు వేషధారణలో పిఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు, పీఠం నిర్వాహకులు బి. విజయ్ కుమార్ విరచారవంతులు తమ తమ కోణతలతో పాల్గొన్నారు.

## భార్యను హతమార్చిన భర్త

### అడ్డొచ్చిన కూతురికి గాయాలు

ఖమ్మం క్రైం, నేటి శుభోదయ ::: పచ్చని కాపురంలో కుటుంబ కలహాలు చిచ్చురేపాయి. భార్యపై అనుమానంతో ఆమెను హతమార్చాడు కట్టుకున్న భర్త. అడ్డొచ్చిన కూతుర్ని సైతం చంపేందుకు ప్రయత్నించగా పాప తప్పించుకోవడంతో చేతివేళ్లు తెగి ఆసుపత్రి పాలైంది. గురువారం తెల్లవారు జామున ఖమ్మం నగరం నడిబొడ్డున గట్టయ్య సెంటర్ లో చోటు చేసుకున్న ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. స్థానికులు, టూ టౌన్ సీఐ బాలకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన గోగుల భాస్కర్ కు అదే ప్రాంతానికి చెందిన సాయివాణి (30) తో వివాహం జరిగింది. వారికి హర్షవర్ధని కూతురు ఉంది. భాస్కర్ నేరడలో వ్యవసాయ కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సాయి వాణి ఖమ్మం గట్టయ్య సెంటర్ లో లైన్స్ క్లబ్ కార్యాలయ సమీపంలో ఒక గది అద్దెకు తీసుకొని స్థానికంగా ఒక ఫంక్షన్ హాల్ లో స్వీపర్ గా పనిచేస్తోంది. ఇదిలా ఉండగా భాస్కర్ మద్యానికి బానిసై తరచు ఖమ్మం వచ్చి భార్యతో వివాదాలు పాల్పడుతుండేవాడు. అంతేకాకుండా ఆమె పై అనుమానంతో వేధింపులకు గురి చేస్తుండేవాడు. ఈ క్రమంలో ఆమెను హతమార్చాలని భావించాడు. బుధవారం రాత్రి అతిగా మద్యం సేవించి ఇంటికి వచ్చిన భాస్కర్ ఆమెతో గొడవపడ్డాడు. మాట మాట పెరగడంతో పత పధకం ప్రకారం ముందుగా తన వెంట తెచ్చుకున్న కత్తితో భార్యను హతమార్చేందుకు యత్నించాడు. అక్కడే ఉన్న కూతురు హర్షవర్ధని గమనించి తండ్రిని అడ్డుకునేందుకు యత్నించింది. కూతురినే కనికరం లేకుండా పాపపై కత్తితో దాడి చేయడంతో ఆమె చేతి వేళ్ళు తెగి రక్తస్రావంతో కుప్పకూలింది. పక్కనే ఉన్న భార్యపైకి దూసుకు వెళ్లి ఆమెని గొంతు కోసి హతమార్చాడు. కేకలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. గమనించిన చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకొని చూడగా సాయి వాణి రక్తపు మడుగులో విగత జీవిగా కనిపించడంతో టూ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు భాస్కర్ ను అదుపులోకి తీసుకొని స్టేషన్ కి తరలించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించగా గాయాలపాలైన కూతురు హర్షవర్ధిని ని అదే ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. మృతురాలి సోదరి సుభద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బాలకృష్ణ తెలిపారు.







## బి ఎం బి మల్టీ లెవెల్ మార్కెటింగ్ చైన్ సిస్టం నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

### మోసపూరిత ప్రకటనలకు ప్రజలు ఆకర్షితులు కాకూడదు:పోలీస్ కమిషనర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 20(నేటి శుభోదయ): గురువారం తోకల బక్కన్న పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన దరఖాస్తు ఏమనగా అతను అక్టోబర్ 13న కోటగల్లీలోని కెనరా బ్యాంకు పక్కకు ఉన్నటువంటి బిఎంబి కంపెనీ చూసి అక్కడికి వెళ్ళగా నిందితుడైన చంద్రశేఖర ప్రసాద్ నన్ను పిలువగా ఫిర్యాది అతనిని కలిసి అతని ద్వారా మల్టీ లెవెల్ మార్కెటింగ్ చైన్ సిస్టం అయినటువంటి బి ఎం బి కంపెనీ గురించి తెలుసుకొని లి, అది ఇంగ్లాండు దేశంకు చెందినదని,దాంట్లో పెట్టుబడి పెట్టి కంపెనీ యాడ్స్ కి రేటింగ్ ఇవ్వడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చని,అలాగే వివిధ రకాలైన గృహ ఉపకరణాలు,సెల్ ఫోన్లు కూడా పొందవచ్చునని ఫిర్యాదిదరుణ్ని మోసపూరిత మాటల ద్వారా నమ్మించగా ఫిర్యాదుదారుడు నిందితుడైన చంద్రశేఖర ప్రసాద్ యొక్క మాటలు నమ్మి, నిందితుడు పంపిన లింకు ద్వారా తన ఫోన్లో బి ఎం బి కంపెనీకి సంబంధించిన ఆప్ ను ఇన్స్టాల్ చేసుకుని అందులో జాయిన్ అయి,సుమారు రూ:84,398 రూపాయలను వేరువేరు లెవెల్స్ లలో విడుతల వారీగా,నిందితుడు ఫోన్లో పంపినటువంటి లింకుల ద్వారా,కంపెనీ యాప్ నందు ఫోన్ పే ద్వారా నిందితుడు పంపినటువంటి లింకులలో పెట్టుబడి పెట్టి నిందితుడు చెప్పిన మాయ మాటలకు ఆకర్షితుడై తన రక్తసంబంధీకుల తరపున,తనకు తెలిసిన వారి తరపున కూడా కొంత మొత్తంలో నగదును కంపెనీ ఆప్ యందు పెట్టుబడి పెట్టి,అతని కంపెనీ వాలెట్ అకౌంట్ యందు జమ అయినటువంటి ఫేక్ ఎమౌంటును విత్ డ్రా చేయడానికి ప్రయత్నించగా,అమౌంట్ విత్ డ్రా




కాలేదని తాను మోసపోయానని తెలుసుకొని,పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.నిందితుడు ఈ విధంగా సుమారు 22 మందిని మోసం చేసినట్లు తెలిసింది.ఇట్టి బిఎంబి కంపెనీ పెట్టుబడులు పెట్టి సుమారు 750 మంది వరకు మోసపోయినట్లుగా తెలిసినది.బాధితులు ఇట్టి బిఎంబి కంపెనీ యందు పెట్టుబడి పెట్టినటువంటి డబ్బుల విలువ సుమారు కోటి నుండి కోటిన్నర వరకు కలదు.ప్రస్తుతం ఇట్టి బి ఎం బి కంపెనీకి చెందినటువంటి యాప్ పనిచేయటం లేదు.కంపెనీ పంపిన లింకులన్నీ కూడా చైనా బేస్డ్ లింకులని ఆ లింకుల ద్వారా పంపినటువంటి కోటి నుండి కోటినర రూపాయలు చైనా బేస్డ్ లింకులకు డైవర్ట్ అయినట్లు సమాచారం కలదు.కావున ఈ సందర్భంగా ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా ఎవ్వరు కూడా ఇలాంటి మోసపూరితమైనటువంటి మల్టీ లెవెలింగ్ మార్కెటింగ్ చైన్ సిస్టం యందు తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో లాభాలను పొందాలని ఉద్దేశంతో పెట్టుబడులు పెట్టకూడదు,మోసపోకూడదు ఇలాంటి ఎరవేసి మభ్యపెట్టి మోసపూరిత మాటలు చెప్పి ఆకర్షణ చేసేటువంటి వ్యక్తుల గురించి తమ ఏరియాలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ నందు సమాచారం,దరఖాస్తు ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## ద్విచక్ర వాహన రిపేర్, మెంటెనెన్స్ కోర్సులకు ఆహ్వానంబీస్వర్ణ భారతి ట్రస్ట్




రాజేంద్రనగర్,నవంబర్20(నేటి శుభోదయ): అటల్జీ వృత్తి నైపుణ్య శిక్షణా సంస్థ,స్వర్ణ భారత్ ట్రస్ట్,జే కె ఫెన్నేర్,హీరో మోటో కార్ప్ వారి సంయుక్త ఆధ్వర్యంతో ద్విచక్ర వాహనం ప్రేవెంటివే మెంటరిస్, రిపేర్ కోర్స్ ఉచితంగా శిక్షణ 24 /11/2025 న ప్రారంభించ బడుతుంది.శిక్షణా కాలం పూర్తి అయిన అభ్యర్థులకు హీరో మోటో కార్ప్ సర్వీస్ సెంటర్స్ నందు ఉద్యోగ అవకాశం కల్పించ బడుతుంది కావున ఆసక్తి గలవారు సంస్థ ముత్యంత గ్రామంలోని స్వర్ణభారతి ట్రస్ట్ కార్యాలయంలో లేదా క్రింద ఇవ్వబడిన ఫోన్ నెంబర్ల ద్వారా మీ పేరు నమోదు చేసుకోగలరు.విద్యా అర్హతలు..ఎస్ ఎస్ సి/ఇంటర్/ డిగ్రీ /ఐటిఐ/డిప్లొమా

వయోపరమితి:19సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలి.శిక్షణా కాలా పరిమితి..64 రోజులు.అభ్యర్థులు సమర్పించవలసిన ధృవ పత్రములు విద్యా అర్హత సర్టిఫికెట్స్,ఆధార్ కార్డ్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు-3,అన్ని రెండు జిరాక్స్ కాపిలు సమర్పించవలేను.ఉచిత శిక్షణతో పాటు శిక్షణ కాలంలో ఉచిత భోజన సౌకర్యం మరియు వసతి సౌకర్యం కల్పించబడుతుంది.శిక్షణ పూర్తి అయిన తరువాత సర్టిఫికేట్,టూల్ కిట్ ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు. వివరములకు.. 7893131973, 9963277544 (ఉ.10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు) పై ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించగలరు.సంస్థ చిరునామా..అటల్జీ వృత్తి నైపుణ్య శిక్షణా సంస్థ,స్వర్ణ భారత్ ట్రస్ట్,ముచింతల్ గ్రామం,రంగారెడ్డి జిల్లాలో సంప్రదించాలని సంస్థ ప్రతినిధులు కోరారు.

## హెల్మెట్ ధరించు.. స్వీట్ తిను కర్లపాలెం ఎస్సై రవీంద్ర





బాపట్ల ప్రతినిధి నవంబర్ 20(నేటి శుభోదయ): సహజంగా రోడ్డు మీద హెల్మెట్ పెట్టుకుని వెళ్లే వాహనదారులను ఆపి ఎవరు స్వీట్లు పెట్టరు. కానీ గురువారం కర్లపాలెం పోలీసులు సత్యవతి పేట వద్ద రహదారి నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని ఆపి వారికి మిఠాయిలు తినిపించి ఎంతో మందికి ఆదర్శంగా ఉంటున్నందుకు అభినందించారు. అదేవిధంగా హెల్మెట్ ధరించని వారిని ఆపి హెల్మెట్ ధరించకపోతే కలిగే నష్టాలను వివరిస్తూ వారికి ఫైన్ విధించారు. మొత్తం మీద పోలీసులు వాహనదారులకు స్వీట్ పెట్టడం పట్ల వాహనదారులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కర్లపాలెం ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ రహదారి నియమాలను పాటించేవారిని తాము ఎప్పుడు గౌరవిస్తామని, అలాంటి వారి నోరు తీపి చేస్తే మరో 10 మంది పాటిస్తారని ఉద్దేశం అన్నారు. మొత్తం మీద హెల్మెట్ పెట్టుకున్న వారికి నోట్లోకి స్వీట్ వచ్చింది. పెట్టుకొని వారికి ఫైన్ వచ్చింది.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు ఈ నెలాఖరు వరకే గడువు

### సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పిలుపు



బాపట్ల ప్రతినిధి నవంబర్ 20 (నేటి శుభోదయ): బాపట్ల:ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ల స్థలాలు లేదా గృహాలను పొందాలనుకునే అర్హులైన లబ్ధిదారులకు శుభవార్త. ఈ పథకానికి ఆన్‌లైన్‌లో లేదా సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెలాఖరు (నవంబర్ 30, 2025) వరకే తుది గడువు ఉందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఉద్దేశించిందని తెలిపారు. "గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలు తమ సొంత ఇంటిని నిర్మించుకోవడానికి లేదా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది. సబ్సిడీ రూపంలో లభించే ఈ సహాయం ఎంతో మందికి ఉపయోగపడుతుంది," అని ఆయన పేర్కొన్నారు. అర్హులైన వారు గడువులోగా దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ సాయాన్ని పొందాలని కోరారు. దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన పత్రాలు, అర్హత ప్రమాణాలకు సంబంధించిన పూర్తి వివరాలను స్థానిక మున్సిపల్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లేదా గ్రామ సచివాలయాల్లో సంప్రదించి తెలుసుకోవచ్చని సూచించారు. గడువు ముగిసిన తర్వాత దరఖాస్తులను స్వీకరించే అవకాశం లేదని, కాబట్టి అర్హులు ఎవరూ ఈ అవకాశాన్ని చేజార్చుకోవద్దని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మన ఊరు మన గుడి శ్రీ సువర్చల సమేత ప్రపత్త్య ఆంజనేయ స్వామి దేవస్థానం పునర్నిర్మాణం కొరకు



బాపట్ల ప్రతినిధి నవంబర్ 20 (నేటి శుభోదయ): మన ఊరు మన గుడి శ్రీ సువర్చల సమేత ప్రపత్త్య ఆంజనేయ స్వామి దేవస్థానం పునర్నిర్మాణం కొరకు పాపినేని రాధా కృష్ణ ఫ్రెండ్ సర్కిల్( బాదం మిల్క్ షాప్ ) 37500/- మానం సాంబశివరావు భువిత దంపతులు 25116/- దావులూరి దీప్తి వట్టికూటి సునీత గార్లు 25000/- చత్రగడ కృష్ణమూర్తి గారి జ్ఞాపకార్థం వారి భార్య గోవర్ధన్అమ్మ గారు 10102/- స్వామి వారి ఆలయ పురాణం నిర్మాణం కొరకు ఇచ్చినారు.

## యూత్ లీడర్ పుట్టినరోజు వేడుకలు



నేటి శుభోదయ ప్రతినిధి ఖమ్మం: నగరంలోనీ శుక్రవార పేట ప్రాంతానికి చెందిన యూత్ లీడర్ ఎండీ వాజిద్ (చంటి) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవార పేట సెంటర్ నందు యువకులు కేక్ కట్ చేసి చంటి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సుమారు వందమంది యువకులు చంటి పుట్టినరోజు సందర్భంగా





తలసేమియా పిల్లలకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మున్నా, అజీమ్ చోటు,అభిద్, ఇమ్రాన్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల పేరుతో ధనం వృధా చేయకుండా, తోటి వారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు మా యూత్ లీడర్ పుట్టినరోజు నా రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదములు తెపారు....

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి,సన్మానించిన ఐఎంఏ నూతన కార్యవర్గం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 20(నేటి శుభోదయ): బైపాస్ లోని రూరల్ క్యాంప్ కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని ఐఎంఏ నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి,సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదాని,రోగులను కాపాడే సందర్భంలో డాక్టర్లు ఎంతో కృషి చేస్తారని అన్నారు.దేవుడు తర్వాత డాక్టర్లను దేవుడుగా కొలుస్తారని,అంత పవిత్రమైన వైద్యవృత్తి అని ఎమ్మెల్యే అన్నారు.సన్మాన కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ విశాల్,డాక్టర్ రాజేంద్రప్రసాద్,డాక్టర్ రవీందర్ రెడ్డి,డాక్టర్ జీవన్ రావు,డాక్టర్ రమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# జగన్ బెయిల్ ను రద్దుచేసి జైలుకు పంపాలి,,

### హైదరాబాదులో జగన్ ప్లాన్ ప్రకారము కార్యకర్తలను తరలించారు... కోర్టులనుశాసించేలా జగన్ వ్యవహరించారు,,, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ డిమాండ్,,,,



నేటి శుభోదయప్రతినిధి అమరావతి నవంబర్ 20: జగన్ ప్లాన్ ప్రకారమే హైదరాబాదులో వైసీపీ శ్రేణులు అరాచకం సృష్టించారని ఎయిర్ పోర్టు వద్ద వైసీపీ శ్రేణుల హంగామా చేసి కోర్టుకు రాకుండా జగన్ ప్లాన్ చేశాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ కు కండీషన్ బెయిల్ రద్దుచేసి ఆయన జైలుకు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు హైదరాబాదులో జగన్ వ్యవహరించిన తీరు చూస్తే జగన్ కోర్టుకు హాజరయ్యేందుకు హైదరాబాదులో జగన్ నటించిన తీరు ప్రజలు అసహ్యించుకున్నారని ఆయన విమర్శించారు హైదరాబాద్ కు కార్యకర్తలు భారీగా రావాలని ముందే వైసీపీ సంకేతాల పంపారని ఏపీ నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తల్ని తరలించి హైదరాబాదులో హంగామా సృష్టించాడాన్ని ఆయన ఆరోపించారు కోర్టుకు హాజరయ్యేటప్పుడు ఈ బల ప్రదర్శన ఏంటి.? అని ఆయన మండిపడ్డారు తాను వస్తే భద్రతా సమస్యలు తప్పవంటూ. వ్యక్తిగత హాజరు నుంచి తప్పించుకునే ఎత్తుగడ జగన్ వేశాడని ఆయన విమర్శించారు న్యాయ వ్యవస్థను అవమానించటం అలవాటుగా జగన్ రెడ్డి మార్చుకున్నాడని అక్రమ ఆస్తుల కేసులో కోర్టులను శాసించేలా జగన్ వ్యవహరించారని ఆయన విమర్శించారు ఆరేళ్ల తర్వాత కోర్టుకు వెళ్ళనున్న సందర్భంలోనూ తన అహంకారాన్ని ప్రదర్శించేలా జగన్ తీరు ఉందని ఆయన మండిపడ్డారు 20వ తేదీన హైదరాబాదులో సిబిఐ కోర్టుకు వెళ్ళనున్న జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ నుండి జనాన్ని హైదరాబాద్కు తరలించి హంగామా చేయడం దుర్మార్గం అన్నారు రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 75 ఏళ్లలో కోర్టుకే షెడ్యూల్ ఇచ్చిన వారు లేరంటూ న్యాయ నిపుణులు విమర్శిస్తున్నారని ఆయన తెలిపారు న్యాయ వ్యవస్థ పట్ల జగన్కు ఎప్పుడు చిన్న చూపే ఉందంటూ తెలుగు రాష్ట్రాల్లోని చర్చ జరుగుతుందని ఆయన తెలిపారు తన హయాంలో న్యాయబస్త పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు న్యాయమూర్తుల పైన వ్యక్తిగత విమర్శలు చేయించిన జగన్ న్యాయస్థానాలను వైసీపీ నేతలు అవమానించడం దూషించడంపై నాడు ఏకంగా సిపిఐ దర్యాప్తు అరెస్టులు అయినా తీరు మార్చుకొని వైసీపీ నేతలు జగన్ రెడ్డి అని ఆయన విమర్శించారు అయినా జగన్ రెడ్డిలో తీరు మార్చుకొని వైసీపీ నేతలు జగన్ రెడ్డి హైదరాబాదులో హంగామ సృష్టించాలని హైడ్రామాకు తెరదీశారని ఆయన విమర్శించారు ప్రతిపక్ష నేత హోదాలో 2019 మార్చిలో కోర్టుకు వెళ్లిన జగన్ ఆ తర్వాత సీఎం హోదాలో 2020 జనవరిలో కోర్టు బోను ఎక్కిన జగన్ రెడ్డి, 12 ఏళ్లగా బెయిల్ పై బయటే తిరుగుతున్న జగన్ రెడ్డి ఆయనకు ఒక న్యాయం ఇతరులకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు కోర్టుకు హాజరు కాకుండా ఉండేందుకే జగన్ హైదరాబాదులో కార్యకర్తలను పిలిపించి హంగామా సృష్టించారని ప్లాన్ ప్రకారమే కార్యకర్తలు హైదరాబాద్ ఎయిర్పోర్ట్ కు తరలించి అలజడి సృష్టించాలని చూశారని ఆయన విమర్శించారు తాను వస్తే భద్రత సమస్య ఉంటుందని వ్యక్తిగత హాజరు నుండి జగన్ తప్పించుకునే ఎందుకు ప్లాన్ ప్రకారమే హైదరాబాద్కు పెద్ద సంఖ్యలో కార్యకర్తను తరలించారను పాతర్ల రమేష్ విమర్శించారు

# వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు

### భార్య, ఇద్దరు పిల్లల హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష, 10,000 రూపాయల జరిమానా




నేటి శుభోదయ ప్రతినిధి వికారాబాద్ : వికారాబాద్ జిల్లా కోర్టు ఈ రోజు ఒక చారిత్రక తీర్పును వెలువరించింది. 2019 సంవత్సరంలో తన భార్యతో పాటు ఇద్దరు పిల్లలను అత్యంత కిరాతకంగా హత్య చేసిన కేసులో నిందితుడైన గురు ప్రవీణ్ కుమార్‌కు మరణశిక్ష (ఉరిశిక్ష),10,000 రూపాయల జరిమానా (జరిమానా చెల్లించని పక్షంలో: అదనంగా 6 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించాలి) విధిస్తూ గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ -సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి గారు సంచలనాత్మక తీర్పు ఇవ్వడం జరిగింది. ఇట్టి వివరాలను జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి గారు వెల్లడించారు. కేసు వివరాల్లోకి వెళితే, శేరిలింగంపల్లికి చెందిన గురు ప్రవీణ్ కుమార్, చాందినిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే, చాందినికి అంతకుముందే వివాహం జరిగి ఆయాన్ బాబు అనే కుమారుడు ఉన్నాడు. అయినప్పటికీ, తమ బిడ్డేనని అంగీకరించి ఈ దంపతులు వికారాబాద్‌కు మకాం మార్చారు. వారికి ఏంజెల్ అనే పాప కూడా జన్మించింది. అయితే, భార్య చాందిని మొబైల్ ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడుతోందనే అనుమానం గురు ప్రవీణ్ కుమార్‌కు బలంగా ఉండేది.ఇట్టి విషయంలో చాలా సార్లు గొడవలు జరిగినాయి. అయినాను మారకపోవడం తో భార్య పైన అనుమానం పెంచుకొని ఈ అనుమానం ఎలాగైనా భార్యను చంపాలనే ఉద్దేశం తో 04.08.2019రోజు రాత్రి పిల్లలు నిద్రించిన తర్వాత కోపంతో తన భార్య చాందినిని ఇనుప రాడ్డుతో కొట్టి చంపాడు. అనంతరం, ఆయనే ఇద్దరు పిల్లలైన ఆయాన్ (బాబు) ను రాడ్డు తో కొట్టి, ఏంజెల్(పాప)ను గొంతు పిసికి దారుణంగా హత్య చేశాడు. ముగ్గురిని హత్య చేసిన తర్వాత నిందితుడు గురు ప్రవీణ్ కుమార్ తను రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని రైలు పట్టాలవైపు వెళుతున్నాడు. మార్గమధ్యలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ కనిపించగా, తాను చేసిన నేరాన్ని చెప్పి వెళ్దామని స్టేషన్‌కు వచ్చాడు. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకొని, నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించిన తర్వాత మొదటి ఐఓ అప్పటి టౌన్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస్ రావు గారు తక్షణమే క్రైమ్ నెంబర్ 247/2019, సెక్షన్ 302 ఐపీసీ క్రింద కేసు నమోదు చేశారు. అనంతరం 2వ ఐఓ అప్పటి వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ పి. సీతారాం గారు, 3వ ఐఓ అప్పటి వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ ఏ. సంజీవ రావు గారు కేసును పటిష్టంగా, లోపాలు లేకుండా దర్యాప్తు పూర్తి చేశారు. దర్యాప్తు పత్రాలు, సాక్ష్యాలను కోర్టులో సమర్పించగా, వాదోపవాదాలు విన్న గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి గారు నేరం యొక్క తీవ్రతను పరిగణనలోకి తీసుకొని నిందితుడు ప్రవీణ్ కుమార్‌కు ఉరిశిక్ష మరియు10,000 రూపాయల జరిమానా (జరిమానా చెల్లించని పక్షంలో: అదనంగా 6 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించాలి) విధిస్తూ ఈరోజు చారిత్రక తీర్పును ప్రకటించారు. ఈ కేసులో నిందితుడికి అత్యంత కఠినమైన శిక్ష పడేందుకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) పి. సుధాకర్ రెడ్డిని, ఐఓలు: అప్పటి ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస్ రావు, అప్పటి డీఎస్పీలు పి. సీతారాం, ఏ. సంజీవ రావు, ప్రస్తుత అధికారులు అయిన వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్,బ్రీఫింగ్ ఆఫీసర్ గిరన్న, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎల్. నరేందర్, లైసానింగ్ ఆఫీసర్ యస్. శ్రీనివాస్ (ఎస్ఐ), ) ఇ. చంద్ర శేఖర్ (ఏఎస్ఐ) జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించారు.

## రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకవర్గం జాగృతి జనంబాట కల్వకుంట్ల కవిత.



రాజేంద్ర నగర్,నవంబర్ 20 (నేటి శుభోదయ):జలాల్ బాబా నగర్,భూపాల్ నగర్ బస్తీ వాసులతో



సమావేశం అయిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇంటి స్థలాలకు పట్టాలు,సహా వారి సమస్యలు అడిగి తెలుసుకున్న జాగృతి అధ్యక్షురాలు కవిత కామెంట్స్..జనంబాటలో భాగంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం.ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన పరిష్కారం కాని సమస్యలు ఉన్న చోటికివెళ్తున్నాం.వాటిని ప్రభుత్వాల దృష్టికి తెచ్చి ఆ సమస్యల పరిష్కారానికి సర్కార్ పై ఒత్తిడి తెస్తాం.ఇవ్వాళ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్ డివిజన్,భూపాల్ నగర్ లో ఉన్నాం.ఇక్కడ 45 ఏళ్లుగా 25 ఎకరాల్లో 2 వేల కుటుంబాల వాళ్లు ఇళ్లు కట్టుకొని ఉంటున్నారు.అనేక పార్టీలు అధికారంలోకి వచ్చాక పట్టాలిస్తామని చెప్పాయి.కానీ ఆ పని మాత్రం జరగలేదు.బీజేపీ,బీఆర్ఎస్,కాంగ్రెస్ అన్ని పార్టీల వాళ్లు కూడా సమస్య పరిష్కారం కావాలని అంటున్నారు.ఆ పార్టీ,ఈ పార్టీ అని కాదు.ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ పని మాత్రం జరగలేదు.ఇప్పుడున్న ల్యాండ్ కు డబుల్ ల్యాండ్ ను ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ కు ప్రభుత్వం ఇవ్వాలి.అప్పుడు మాత్రమే ఇక్కడి వాసులకు పట్టాలు మంజూరయ్యే అవకాశం ఉంది.ఆ పని వెంటనే చేట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. ఇక్కడి ప్రజల సమస్య తీరాలంటే ఎవరో ఒకరు చొరవ తీసుకోవాలి.జాగృతి ఆ పని చేస్తోంది.ఇక్కడి ప్రజలందరికీ పట్టాలు వచ్చే వరకు మేము పోరాటం చేస్తామన్నరు.

## మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



ఉరవకొండ నవంబర్ 20 మండల రిపోర్టర్ సీతామహాలక్ష్మి ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ఉరవకొండ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సమన్వయకర్త రాష్ట్ర పీఏసీ మెంబర్ వై .విశ్వేశ్వర్ రెడ్డి , వై .ప్రణయ్ రెడ్డి సూచన మేరకు ఉరవకొండ లో మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమంలో భాగంగా గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రచ్చబండ ద్వారా సంతకాల సేకరణ సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వై విశ్వేశ్వర్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, లీడర్లు , అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, మాజీ వాలంటీర్లు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..



## సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాం

### పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్




అవనిగడ్డ, నవంబర్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్న మా దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే విధంగా చూస్తామని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ కోరారు. గురువారం పులిగడ్డ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. మన గ్రామాన్ని అభివృద్ధి పరిచి ముందంజలో ఉంచాలని దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. టెక్నికల్ అసిస్టెంట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం పనులను గుర్తించి వాటిని గ్రామసభలో చదివి వివరించారు. ఇంకా ఏమైనా పనులు ఉంటే చెప్పాలని కోరారు. మండలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాన్ని ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలని దానికి అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, వార్డ్ మెంబర్ మండలి విజయలక్ష్మి, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి ఆధ్వర్యంలో కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఎగువ, దిగువ ఆలయాలలో ఘనంగా కార్తీక అఖండ దీపారాధనలు, ప్రత్యేక పూజలు.. భక్తులకు ప్రసాద వితరణ..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): తెలుగు రాష్ట్రాలలోని నవ నరసింహ దేవాలయాల్లో ఒకటిగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన, తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాలలో గత నెల రోజుల నుంచి కార్తీక అఖండ దీపారాధన, మహా అన్న సమారాధన, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు విశేషంగా.. జోరుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. భారతీయ జనతా పార్టీ రాజానగరం నియోజకవర్గ సీనియర్



నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి ఆధ్వర్యంలో.. ఆయన ఆర్థిక సహకారంతో స్వామివారి ఎగువ, దిగువ ఆలయాలలో కార్తీక అఖండ దీపారాధన కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ దిగున గల స్వామి వారి పాదాల వద్ద ఆలయ ప్రధాన అర్చకులు పెదపాటి గిరిధర్ స్వామి దంపతులు, బిజెపి సీనియర్ నాయకులు తగరంపూడి గణపతి దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మెట్ల మీదుగా కార్తీక దీపారాధనలు జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు పురాణ ప్రవచనాలు చేస్తున్న ప్రధాన అర్చకులు నాగు ఆచార్యులుకు నిర్వాహకులు, భక్తులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలి : డిపిఆర్ఓ గౌస్

### గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డిపిఆర్ఓ



ఖమ్మం, నేటి శుభోదయ ::: పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలని డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ అన్నారు. డిపిఆర్ఓ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం జరిగిన గ్రంథాలయ



వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల మన వ్యక్తిత్వం



పెరుగుతుందని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో పుస్తక పఠనం అలవాటు పెంచాలని అన్నారు. పుస్తకాలు జ్ఞాన ధనాగారాలని, పుస్తకాలు లభించే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయంలో ఉద్యోగార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలు ఏర్పాటు చేశామని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పుస్తకాలు మనసుకు దివిటీలని, భవిష్యత్ తరాలు జ్ఞానం వైపు నడవాలంటే ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా నిలవాలని డిపిఆర్వో తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతుల ప్రధానం చేశారు.









కార్యక్రమంలో ఉపాధ్యాయులు కటుకోజ్వల రమేష్ రచించిన మరో గ్రంథాలయ ఉద్యమం కవితను డిపిఆర్వో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. కరుణ కుమారి, గ్రంథాలయ ఉద్యోగుల



సంఘం అధ్యక్షులు కెవిఎస్ఎల్ఎన్. రాజు, కార్యదర్శి ఎం.డి. ఇమామ్, ఉద్యోగులు జె. భాస్కర్, సిహెచ్. శ్రీనివాస్, వి. అఖిల్, ఎం. రోహిత్, ఎస్. లలిత కుమారి, కె. విజయకుమారి, బి. నాగలక్ష్మి, ఎం. సుమలత, కె. రవిబాబు, బి. బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై కార్పొరేషన్ కు బియ్యం ఇవ్వకుండా రూ. 12 కోట్ల మోసం చేసిన వరప్రసాద్ రావు అరెస్ట్

### మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు




**మంథని, నవంబర్– 20, నేటిశుభోదయ: సివిల్ సప్లై కార్పొరేషన్ కు బియ్యం ఇవ్వకుండా రూ. 12 కోట్ల మోసం చేసిన వరప్రసాద్ రావు అరెస్ట్ చేసినట్లు మంథని సీఐ రాజు తెలిపారు. గురువారం మంథని పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని గద్దలపల్లి గ్రామ సమీపంలో గల ఉన్న శ్రీ లక్ష్మీ ప్రసన్న ఇండస్ట్రీస్ యొక్క పార్ట్నర్స్ అయిన కరీంనగర్ లోని శ్రీపురం కాలనీకి చెందిన బైర్నేని వరప్రసాద్ రావు మంథని మండలంలోని పుట్టపాక చెందిన తాటిపల్లి శ్రీనివాస్,వద్ద సివిల్ సప్లై కార్పొరేషన్ వారితో చేసుకున్న ఒప్పందం ప్రకారం 2023–24 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ సీజన్ కు గాను కొనుగోలు చేసిన వడ్లను శ్రీ లక్ష్మీ ప్రసన్న రైస్ మిల్లుకు 38,489 క్వింటాళ్లు ఇస్తే, అందుకుగాను శ్రీలక్ష్మి ప్రసన్న ఇండస్ట్రీస్ వారు సివిల్ సప్లై కార్పొరేషన్ వారికి 25680.43 క్వింటాళ్ల బియ్యం ను అప్పగించాలని, కానీ నిందితులు అయిన ఏ–1 వరప్రసాద్ రావు ఏ–2 తాటిపల్లి శ్రీనివాసులు చేసుకున్న అగ్రిమెంట్ దుర్వినియోగం చేసి సివిల్ సప్లై కార్పొరేషన్ వారికి బియ్యం ఇవ్వకుండా రూ. 12 కోట్ల 37 లక్షల 8 వేల 59 రూపాయలు మోసం చేసినందుకు సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్, ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 139/2024 యు/ఎస్ 406, 409, 420 ఐపిసి సెక్షన్ల కింద మంథని పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామని, ఈ కేసులో ఏ–2 అయిన తాటిపెల్లి శ్రీనివాస్ ను గతంలో అరెస్టు చేయగా, బుధవారం బైర్నేని వరప్రసాద్ రావును అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చమని సీఐ తెలిపారు.**

## సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి




చేసి, సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.



రాణి కుముదిని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొనగా, కలెక్టరేట్ నుంచి పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలను కుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాలు ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళికలు అందించాలని అన్నారు. పంచాయతీ తుది ఓటర్ జాబితాకు సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించి, ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘనపై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి






యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, వార్డులకు సంబంధించి రిజర్వేషన్ ప్రక్రియ ఖరారు చేసి చెక్ చేసుకోవాలని, ప్రతి వర్గంలో మహిళలకు రిజర్వేషన్ 50 శాతం అమలు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతి అధికారి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారులు విజయలక్ష్మి, రాంబాబు, ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థికి ఇంటర్నేషనల్ డాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్ట్ -25 లో ఘనంగా సన్మానం




ఖమ్మం, నేటి శుభోదయ ::: నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ వారు సంయుక్తంగానిర్వహించన ఇంటర్నేషనల్ డాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్ట్ -25 లో ఖమ్మం త్రివేణి పాఠశాల 8వ తరగతికి చెందిన లక్ష్మీ తేజస్విని కి సంగీత కిరణం అవార్డు సాధించింది. కార్యక్రమం అనంతరం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో





లక్ష్మీ తేజస్విని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి లక్ష్మీ తేజస్విని ని అభినందించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొన్న బైకు తీవ్ర గాయాలతోబైకిస్టు మృతి



**(నేటి శుభోదయ):** పల్నాడు జిల్లా కారంపూడి పట్టణ శివారులోని లింగంగుంట్ల బాడవ (వాగు) ప్రాంతంలో కారంపూడి నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న బస్సుని కారంపూడి



వైపు వస్తున్న బైకిస్టు ఢీకొట్టాడు తీవ్రగాయాలు కాగా వెంటనే 108 వాహనంతో అతని ప్రథమ చికిత్స కొరకు హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు... మృతుడు. కారంపూడి మండలం లోని పేటసన్నిగండ్ల గ్రామానికి చెందిన సురుగుల శివయ్య గా తెలుస్తుంది. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లుగా తెలుస్తుంది బస్సు నడిపిన ఆర్టీసీ డ్రైవర్ దుర్గి మండలం అడిగోప్పల గ్రామానికి చెందిన నాలి పెరయ్య.గా తెలుస్తోంది. ఆర్టీసీ బస్సు ని బైక్ ఢీకొన్న ఘటనలో ఎవరి వైపు తప్ప ఉన్నది.అనేది.తెలియాల్సి ఉంది? మాచర్ల ఆర్సి ఇంచార్జ్ నంబర్ 19:(నేటి శుభోదయ) దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కారంపూడి ఎస్సై కే వాసు తెలిపారు

## రామాలయం మందిరం వద్ద మహా అన్న ప్రసాద వితరణలో ముఖ్యఅతిధులుగా పాల్గొన్న మేయర్ నీరజ వడ్డెబోయిన



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని ప్రభాత్ టాకీస్ దగ్గరలో గల రామాలయం మందిరం వద్ద అన్న ప్రసాద వితరణ భక్త బృందం వారి ఆధ్వర్యంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా నగర మేయర్ పునకొల్లు నీరజ, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు వడ్డెబోయిన నరసింహారావు విచ్చేసి జరిగిన మహా అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీరజ, వడ్డెబోయిన మాట్లాడుతూ భక్త బృందం నెల నెల అమావాస్య రోజున అమావాస్య అన్న ప్రసాదం జరుపుటకు నిర్ణయించి ఈ రోజున మహా అన్నప్రసాద కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా పిలవటం ఎంతో సంతోషంగా ఉందని భక్త బృందానికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాద వితరణ భక్త బృందం సభ్యులు నోముల శ్రీనివాసరావు, పంతంగి అశోక్, ఎం భాస్కర్, అశోక్,రేణుక 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి పూర్ణ, నగర కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీనివాసరావు, మైనార్టీ అధ్యక్షులు ఎస్కే ఖాజా, ఏరువా కృష్ణమూర్తి, గోజే వీరన్న, కూతురు రమేష్, రాకొండే కృష్ణ, గుజ్జరు శ్రీను, సాయి,భూమా రమణ ,చోకారపు నవీన్,గట్ల రాంబాబు, గౌతం బాబా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

### ప్రజా సమస్యలు తీర్చే గొప్ప నాయకుడని అంటున్న ప్రజలు



తాడిపత్రి నవంబర్ 20 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) : శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి తాడిపత్రి పట్టణంలోని నందలపాడు నందు పర్యటించి ప్రజల సమస్యలు అడిగితెలుసుకున్నారు.జెసి అష్మిత్ రెడ్డి దృష్టికి పలువురు ప్రజలు సమస్యలు తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే సమస్యను పరిష్కరించాలని



ఆదేశించారు. గత ప్రభుత్వంలో మాదిరి గా లేకుండా ఈ ప్రభుత్వంలో ప్రజల సమస్యలు తెలుసుకొని ఎమ్మెల్యే ప్రతినిత్యం ప్రజా సమస్యలపైనే పోరాడుతూ ప్రతి ఒక్క సమస్య నాది అనుకొని నియోజకవర్గ మొత్తం ఒక్కొక్కటి ఒక్కొక్క తీరుగా ఒక సమస్య ఒక్కోరకంగా ఉన్నప్పుడు ఆయనే దగ్గరుండి కొన్ని సమస్యలు పరిష్కారం చేయాలా చర్యలు చేపడుతున్నాడు. జెసి అష్మిత్ రెడ్డి ప్రజల సమస్యను నా సమస్య అనుకొని పరిష్కరించే విధంగా ముందుకు అడుగు వేస్తున్నందుకు నియోజకవర్గ ప్రజలు జేసీ అస్మిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, టిడిపి కౌన్సిలర్లు, ఎక్స్ అఫిషియో మెంబర్లు, జెసి , అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి

### అభ్యసన ఫలితాలు సాధించి ఉన్నత స్థాయిలో నిలవండి

### జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుబ్లేడ్ నందు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన (రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్) వర్షపు నీటిని నిలువ చేసుకొని ఇంకుడు గుంటలు మరియు ఔషధ మొక్కల గార్డెను, తడి చెత్త పొడి చెత్తను



వేరు చేసేటువంటి విధానముగల యూనిట్లను జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో యంగ్ ఎర్త్ లీడర్స్ తో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఆయా బాధ్యతను స్వీకరించే యంగ్ ఎర్త్




లీడర్లు బ్యాడ్జి అందించి అభినందించారు నో ప్లాస్టిక్– ప్లాస్టిక్ వద్దు అనేది మననుంచే మొదలు కావాలని ఈ పాఠశాల నుంచి విద్యార్థి ఎక్కడికి ఏ షాప్ కు బజారుకు వెళ్లిన చేతి సంచి తో మాత్రమే వెళ్లాలని ఎక్కడా ఒక ప్లాస్టిక్ కవర్ ని కూడా నేను తీసుకోను అనే విధంగా గ్రామంలో అందర్నీ చైతన్యవంతులను చేయాలని కోరారు అనంతరం పిల్లల ప్రతిజ్ఞకు ముచ్చటపడిన జిల్లా విద్యాశాఖ అధికారి ఈ పాఠశాలలో ఉన్న అందరు విద్యార్థులకు అంటే 120 మంది పిల్లలకు తమ సొంత ఖర్చులతో స్టీల్ వాటర్ బాటిల్స్ ని కొనిపెడతారని హామీ ఇచ్చారు అదేవిధంగా విద్యార్థులందరికీ క్లాత్ గుడ్డ సంచులను కొనివాల్సిందిగా ప్రధానోపాధ్యాయులు ని సూచించారు. అదేవిధంగా విద్యార్థులందరికీ క్లాత్ గుడ్డ సంచులను కొనివాల్సిందిగా ప్రధానోపాధ్యాయులు ని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమీక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి యంగ్ ఎర్త్ లీడర్స్ నిర్వాహకులు యానాల వెంకటరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు సానాజిక సంపద ని ప్రతి ఒక్కరూ వాటిని పరిరక్షించే బాధ్యత చేపట్టాలి



గుడివాడ, నవంబర్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గ్రంథాలయాలు సామాజిక సంపదని ప్రతి ఒక్కరు వాటిని పరిరక్షించే కృషిలో నిమగ్నం కావాలని మండల ఉద్యాశాఖధికారి బాలాజీ అన్నారు. గురు వారం స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.పట్టణంలోని పది ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు బాలాజీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా బహుమతులు సమకూర్చిన డివి సత్యనారాయణ, సయ్యద్ గఫార్ గ్రంథాలయ పాఠకుడు తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డిఆర్బి ప్రసాద్లను సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎం.వి.డి.టి నగేష్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
శుక్రవారం - 21 - నవంబర్ - 2025

# వికారాబాద్ జిల్లా కేంద్రంలో టెట్ ఎగ్జామ్ సెంటర్ ఏర్పాటు చేయండి..



నేటి శుభోదయ ప్రతినిధి: జనవరి 3, 2026 నుండి జనవరి 31, 2026 వరకు జరిగే తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ ఎగ్జామ్ -2026 అభ్యర్థుల సౌకర్యార్థం వికారాబాద్ జిల్లా కేంద్రంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి ప్రత్యేకంగా లెటర్ రాసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు.

# అయ్యప్ప స్వామి సేవలో కార్మికుల తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్,నవంబర్ 20(నేటిశుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి శబరిమలై శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి దర్శనం ప్రత్యేక పూజ స్వామివారి దివ్య ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గం,డివిజన్లోని ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు.

## సీనియర్ నాయకులు వినాయక ప్రీతమ్ రాజ్ మృతితో

# బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు



రాజేంద్రనగర్,నవంబర్20(నేటి శుభోదయ): బిఆర్ఎస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పార్టీలో కొనసాగుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తనవంతు ఉద్యమం చేసిన సీనియర్ నాయకులు వినాయక ప్రీతమ్ రాజ్ మృతితో బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటుని పార్టీ వర్గాలు తెలిపారు.గురువారం రాజేంద్రనగర్ కు చెందిన వినాయక ప్రీతమ్ రాజ్ కొంతకాలంగా అనారోగ్యం బాగాలేక మరణించారని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి సూచించారు.

# రాష్ట్ర స్థాయిలో కబడి పోటీలకు అర్హత సాధించిన మాచర్ల కస్తూరిభ పాఠశాల విద్యార్థినీ : డి. అనంత లక్ష్మి

(నేటి శుభోదయ): పల్నాడు జిల్లా మాచర్ల కస్తూరిభ పాఠశాల 10 తరగతి





విద్యార్థిని అనంత లక్ష్మి అల్లపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉల్లి పాలెం నందు అండర్ 17 బాలుర, బాలికల కబడి టోర్నమెంట్లో అత్యంత ప్రతిభను కనబరిచింది. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో పోటీలకు అర్హత సాధించిన సందర్భంగా పిఈటి నీల భాయ్,ప్రధానోపాధ్యాయురాలు జి.కవిత పాఠశాల సిబ్బంది అందరూ అనంత లక్ష్మి కి అభినందనలు తెలియజేశారు.

# శంషాబాద్‌లో గన్ ఫైర్

## కిరాయి విషయంలో ఆటో ప్రయాణికుల మధ్య గొడవ..

## ఓ వ్యక్తి ఎయిర్ గన్‌తో మరో ప్రయాణికుడిని కాల్పులు..



రాజేంద్ర నగర్,నవంబర్ 20(నేటిశుభోదయ):శంషాబాద్‌లో కాల్పులు కలకలం సృష్టించాయి.ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు కిరాయి విషయంలో గొడవ పడ్డారు.దీంతో ఓవ్యక్తి ఎయిర్ గన్‌తో మరో ప్రయాణికుడిని కాల్చాడు.శంషాబాద్ మండలం నర్కుడా వద్ద ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తుల మధ్య కిరాయి విషయంలో వాగ్వాదం చోటుచేసుకున్నది.అదికాస్తా పెద్దది కావడంతో సమీర్‌దాస్ అనే ప్రయాణికుడిని,మరో ప్రయాణికుడు ఎయిర్ గన్‌తో కాల్చాడు.దీంతో సమీర్‌దాస్ కడుపులో తీవ్ర గాయమైంది.స్థానికులు అతడిని హుటాహుటిన దవాఖానకు తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



ముత్తారం:నేటి శుభోదయం-20: ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామంలో గురువారం ఉదయం ముత్తారం మండల ఎస్సై ఎన్ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా,పన్నుల సురేష్ తన ట్రాక్టర్ తో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తు పట్టుబడ్డాడు.వెంటనే అతన్ని ట్రాక్టర్ తో సహా పోలీస్ స్టేషన్ కు తరలించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేస్ ఫైల్ చేయడం జరిగిందని ఎస్సై రవికుమార్ తెలిపారు.

# నాసిరకం పనులకు గణత వహించిన మణికొండ మునిసిపాలిటీ

## మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ.



రాజేంద్రనగర్,నవంబర్ 20 (నేటి శుభోదయ): భారత దేశ చరిత్రలోనే కాకుండా ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన పూర్వ హైదరాబాద్ జిల్లా రాజధాని గోల్కొండ నుండి మణికొండ మణిహారముగా విరాజిల్లుతున్న అలకాపూర్ టౌన్ షిప్ కు వెళ్ళే రహదారి మార్గ మధ్యలో గల కిజేరా కాలనీ మురుగు నీటి కాలువ నిమిత్తమై ఈ మధ్య మణికొండ మునిసిపాలిటీ స్థానిక మాజీ కోఆప్షన్ మెంబర్ ఆధ్వర్యంలో రోడ్డు త్రవ్వకాలు చేయడం జరిగినదని స్థానిక ప్రజలు తెలియ పరుస్తున్నారు.రోడ్డు త్రవ్వకాలు,మట్టికుప్పలు ఎక్కడవి అక్కడనే వదిలి వెళ్లి నందువలన తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు.రహదారి గుండా వెళ్ళే వాహన దారులు,స్థానిక ప్రజలు నానా యాతనలు పడుతున్నారని అటుగుండా వెళ్ళే సమయాన ప్రత్యక్షముగా గమనించడం జరిగినదని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ,పార్టీ ప్రధాన సలహాదారుడు బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి తెలిపారు.ఇటువంటి ప్రజా ధనం దుర్వినియోగం చేయడంలో ఎనలేని పేరు ప్రతిష్టలు గల మణికొండ మునిసిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి ఇకనుండైన చిత్త శుద్ధితో ప్రజా సౌకర్యార్థం ప్రజా ధనం వెచ్చించాలని సదరు అధికారులకు హితవు పలికినారు.




# పలు ఆరోగ్య కేంద్రాల సందర్శన

## డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ వి. వాణిశ్రీ

మంథని/ పెద్దపల్లి, నవంబర్-20 నేటి శుభోదయ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ సుల్తానాబాద్ మండలంలోని పలు ఆరోగ్య విభాగాలను సందర్శించారు. ఈ సందర్శనలో అమృత చిల్డ్రన్ హాస్పిటల్, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, జిల్లా వ్యాక్సిన్ స్టోర్, అలాగే గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలను పరిశీలించారు.

### అమృత చిల్డ్రన్ హాస్పిటల్ పరిశీలన

అసుపత్రి సంబంధిత వ్యవహారాలను పరిశీలించిన జిల్లా వైద్య అధికారి, హాస్పిటల్‌లో క్లినిక్ సేవలు మాత్రమే కొనసాగించాలని, అడ్మిషన్లు చేపట్టరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### సెంట్రల్ మెడిసిన్ స్టోర్, జిల్లా వ్యాక్సిన్ స్టోర్

మెడిసిన్ మరియు వ్యాక్సిన్ పంపిణీ విధానాలను సమీక్షించి, ఇండెంట్ మేరకు అన్ని ఆరోగ్య కేంద్రాలకు మందులను సరఫరా చేయాలని,ప్రతి నెలా అవసరమైన అన్ని రకాల వ్యాక్సిన్ల పూర్తి స్టాక్ పంపిణీ చేయాలని సూచించారు.ముఖ్యంగా ఎ.ఆర్.వి వ్యాక్సిన్ (యాంటీ రాబీస్ వ్యాక్సిన్) ప్రతి ఆరోగ్య కేంద్రంలో తప్పనిసరిగా స్టాక్‌లో ఉండాలని ఆదేశించారు.



### గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో సమావేశం :

సిబ్బందిని ఉద్దేశించి జిల్లా వైద్య అధికారి మాట్లాడుతూ రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జిరియాట్రిక్ వార్డు త్వరలో అందుబాటులోకి రాబోతుందని,వయస్సు పైబడిన వారు, బెడ్‌రిడెన్ పేషెంట్లకు ఈ సేవల గురించి విస్తృతంగా



తెలియజేయాలని సూచించారు. క్యాన్సర్ నిర్ధారణ అయి, చికిత్స పొందుతున్న పేషెంట్లకు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఫాలోఅప్ సేవలు,మందుల పంపిణీ జరుగుతుందని, ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ లక్ష్మి భవానీ, ఉప మాస్ మీడియా అధికారి ఎస్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వైద్యుల సూచనలతో పశుపోషణ లాభదాయకం

## గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

హనుమాన్ జంక్షన్, నవంబర్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): పశువుల పోషణ లాభసాటిగా ఉండాలంటే వైద్యుల సూచనలను, సలహాలను పాటించాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పశుపోషకులకు సూచించారు. మండల కేంద్రమైన బాపులపాడు లో పశుసంవర్ధక శాఖ, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మెగా పశువైద్య శిబిరాన్ని గురువారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా






గోవులకు గోపూజ చేసిన అనంతరం ఆయన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పశు పోషణ మన ప్రాంతంలో వారసత్వంగా వచ్చిందని, రైతులకు వ్యవసాయంతో పాటు పశుపోషణ ద్వారా అదనపు ఆదాయం వచ్చేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పశుపోషణ భారంగా మారిందని పేర్కొన్న ఆయన వైద్యుల సూచనలు పాటించి పశు పోషణను లాభసాటిగా మార్చుకోవచ్చన్నారు. వట్టి పోయిన పశు వులను కబేళాకు విక్రయించకుండా సరైన వైద్య చికిత్స చేయిస్తే మళ్లీ గర్భధారణ చేసే అవకాశం ఉందన్నారు. గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కూటమి నాయకులతోపాటు పశువైద్యులు సైతం తమవంతు కృషి చేయాలని కోరారు. మూగజీవాలకు వైద్యం చేయటం ఎంతో పుణ్య కార్యక్రమముగా యార్లగడ్డ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో పాలనాపరంగా ఇబ్బందికరంగా మారిందన్నరు. గన్నవరం నియోజకవర్గంలో సొంత నిధులతో సర్వే చేయించగా, మెజార్టీ ప్రజల అభిప్రాయం మేరకు గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు మైక్రో ఫిల్టర్ల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాపులపాడు పశు వైద్యశాలను మెరక చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన యార్లగడ్డ మండల పరిషత్ నిధులతో మెరక పనులు చేపట్టాలని ఆదేశించారు. నిర్వాహకులను ఈ సందర్భంగా యార్లగడ్డ అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, స్రవంతి ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్, ఉపసర్పంచ్ దుట్టా శ్రీమన్నారాయణ, టిడిపి నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ళ గోపాలకృష్ణ, కొమ్మారెడ్డి రాజేష్, మూల్పూరి సాయి కళ్యాణి, మొవ్వ వెంకటేశ్వరరావు, అట్లూరి శ్రీను, మొవ్వ వేణుగోపాల్, చిన్నాల చిన్నా, కడవకొల్లు రాజేష్, తాడిశెట్టి శ్రీను, షేక్ సత్తార్, మున్నంగి బాబురావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశుసంవర్తక శాఖ జెడి ఎన్ నరసింహులు నేతృత్వంలో డిడి చంద్రమోహన్, ఏడీలు ఎం. బాలకృష్ణారావు, ప్రమీలారాణి, పశు వైద్యులు మల్లిబాబు, అభిలాష్, రేవతి తదితరులు పశువులకు వైద్య చికత్సలు చేసి ఉచితం గా మందులు అందచేశారు. కార్యక్రమం అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తూమాటి ప్రసాదరావును ఎమ్మెల్యే యార్లడ్డ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పశు వైద్య శిబిరం ప్రారంభించడానికి బాపులపాడు వచ్చిన యార్లగడ్డకు గ్రామ ప్రధాన రహదారి పొడవునా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. జాతీయ రహదారిపై బాపులపాడు రోడ్డు నుండి వైద్య శిబిరం జరిగే పశు వైద్యశాల వరకు రహదారి పై మహిళలు హారతులతో స్వాగతం పలికారు.

## సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# సన్నద్ధంగా ఉండాలి....

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

### 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం

### గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్



మంథని/పెద్దపల్లి, నవంబర్-20 నేటి శుభోదయ : గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు తొందరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికల జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహించాలనుకుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాల్లో ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళిక అందించాలని అన్నారు. పాత పద్ధతిలో రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. సెప్టెంబర్ 2న విడుదల చేసిన పంచాయతీ తుది ఓటర్ జాబితా సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి నవంబర్ 22 లోపు పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి కావాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా అనుసరించలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘన పై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఏసిపి లు రమేష్, కృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# చాపకుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల ఆర్సి ఇన్చార్జి నవంబర్ 19: (నేటి శుభోదయ): వీరుల మహోత్సవం సందర్భంగా మూడో రోజు శుక్రవారం నిర్వహించే సహపంక్తి భోజనం చాపకూడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఓ ప్రకటనలో కోరారు. స్థానిక వీర్ల దేవాలయం ప్రాంగణంలో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో వీరాచారవంతులు, ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కార్తీక మాసం అమావాస్యను పురస్కరించుకొని

## శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో అన్నదాన వితరణ:చైర్మన్ కోరని శ్యామ్.





రాజేంద్రనగర్,నవంబర్ 20 (నేటి శుభోదయ): కార్తీక మాసం అమావాస్యను పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో సాయంత్రం 7:00 గంటలకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమనికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్నప్రసాదంలో పాల్గొని అమ్మవారి కృప కటాక్షం పొంది కార్యక్రమని జయప్రదం జరిగిందని కట్ట మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కోరని శ్యామ్ సూచించారు.

# రంగారెడ్డి రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లి లో ఆమ్ ఆద్మీ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు హేమ సుదర్శన్ పర్యటన



రంగారెడ్డి రాజేంద్రనగర్ నేటి శుభోదయ ప్రతినిధి: రంగారెడ్డి రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లి లో ఆమ్ ఆద్మీ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు హేమ సుదర్శన్ పర్యటన చేశారు ఈ పరిటాల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని రాబోయే రోజుల్లో తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు ప్రజలకు కావలసినది విద్య వైద్యం మాత్రమే విద్యకు వెళితే లక్షల్లో ఖర్చు అవుతుంది అదేవిధంగా వైద్యానికి వెళ్తే పేదలకు అందని వైద్యంగా మారిందని హేమఅన్నారు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విద్యా వైద్యం ఉచితంగా ఇచ్చేవరకు పోరాడుతామని హేమ ప్రజలకు తెలియజేశారు అదేవిధంగా ఈ ప్రభుత్వం చేపట్టిన కొన్ని సంక్షేమాలు ఆమ్ ఆద్మీ పార్టీ లోనివి ఫ్రీ బస్సు లాంటివి కూడా ఆమ్ ఆద్మీ పార్టీ తెచ్చినదే అని తెలియజేశారు దిన రోజు కూలీలకు ఇన్సూరెన్స్ చేయిస్తామని ప్రతి డివిజన్లో డ్రైనేజ్ ప్రాబ్లం వీధి దీపాలు రోడ్ల మరమ్మతు ఇంకా ప్రజలకు ఉన్న సమస్యలు పూర్తి చేస్తామని హేమ తెలియజేశారు



# మంత్రి తుమ్మల ను కలిసిన ఛాంబర్ నూతన పాలక వర్గం బాధ్యులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఛాంబర్ ఆఫ్ కామర్స్ ,ఖమ్మం కు నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి సోమ నర్సింహారావు (జివై నరేష్ ), ఉపాధ్యక్షుడు బత్తిన నర్సింహారావు (బిఎన్ ), కోశాధికారి తల్లాడ రమేష్ గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చాంబర్ కొత్త కార్యవర్గాన్ని అభినందిస్తూ, ఖమ్మం వ్యాపారాభివృద్ధికి ,వాణిజ్య రంగాల అభివృద్ధికి ఛాంబర్ కీలకపాత్ర పోషిస్తుందని, కొత్తగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులు మరింత సేవాభావంతో పని చేసి వ్యాపార వర్గాల సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని సూచించారు. నూతన పాలక వర్గ సభ్యులు తమను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వ్యాపార వేత్తల కోసం పారదర్శకతతో, నిబద్ధతతో పని చేస్తామని వారు హామీ ఇచ్చారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620